సమాజం
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
తాడేపల్లిగూడెం fb.com/vaartha
Published from Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam
18-11-2024 సోమవారం సంపుటి: 30 సంచిక: 290 పేజీలు: 10+4 వెల: 6.50

బిజెపి నేత నవనీత్ కౌర్‌పై పార్టీ ర్యాలీలోనే దాడులు 5లో

హైపర్ సోనిక్ క్షిపణి పరీక్ష సక్సెస్

# రాష్ట్రానికి పెట్టుబడుల వరద



## ● విశాఖలో రూ. 84 వేల కోట్ల ప్రాజెక్టును 29న ప్రారంభించనున్న ప్రధాని మోడీ ● 25 వేల ఉద్యోగాలకు అవకాశం ● రూ. 30 లక్షల కోట్లు లక్ష్యంగా చర్యలు ● కొత్త పారిశ్రామిక విధానాలకు భారీగా స్పందన: సిఎం చంద్రబాబు

**విజయవాడ,నవంబరు17,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వం పారిశ్రామిక రంగంలో తీసుకుని వచ్చిన విధానాలు, ప్రణాళికలకు మంచి స్పందన లభిస్తోందని సిఎం నారా చంద్రబాబునాయుడు స్పష్టం చేసారు. సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదికగా వేర్వేరు పోస్టుల్లో చంద్రబాబు పలు విషయాలు వెల్లడించారు. ఆయన నూతన పారిశ్రామి విధానాల అమలులోకి తీసుకుని వచ్చిన తరువాత జాతీయ అంతర్జాతీయ స్ధాయిలో పెట్టుబడులు అనుహ్యంగా భారీ వచ్చాయన్నారు.రూ 84 వేల కోట్ల పెట్టుబడితో 25 వేల ఉద్యోగాలు కల్పించే భారీ ప్రాజెక్టుకు నవంబర్ 29న విశాఖలో ప్రధాని నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో శంకుస్థాపన చేస్తున్నట్లు ప్రకటించారు.

ఎపి ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన పాలసీలపై సీఎం చంద్రబాబు సభా ముఖంగా ప్రకటన చేశారు. గడిచిన ఐదేళ్లలో 227 ఎంవోయూలు జరిగినా పైసా పెట్టుబడి రాష్ట్రానికి రాలేదని సిఎం చంద్రబాబు అన్నారు. పన్నులు, కరెంటు ఛార్జీలు పెంచటం వల్ల పరిశ్రమలు మనుగడ సాధించలేని పరిస్థితి ఏర్పడిందని చంద్రబాబు తెలిపారు. 2047 నాటికి ఎపి దేశంలోనే నెంబర్ వన్‌గా ఉండాలనే ఈ పాలసీలు తీసుకువచ్చామని, ప్రతి కుటుంబంలో ఒక పారిశ్రామికవేత్త అనే నినాదాన్ని సాధ్యం చేసి చూపుతామని స్పష్టం చేశారు.

రూ.30 లక్షల కోట్ల పెట్టుబడులు, 20 లక్షల మందికి ఉపాధి రావాలనే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని ఆయన అన్నారు. ప్రభుత్వ నూతన పాలసీలు అప్పుడే ఫలితాలను ఇస్తున్నాయని రెండు భారీ ప్రాజెక్టులు రాష్ట్రానికి వచ్చాయని చంద్రబాబు తెలిపారు. గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి కోసం ఎన్టీపీసీ సంస్థ ముందుకు వచ్చిందని ఈ నెల 29న విశాఖపట్నం జిల్లా పూడిమడకలో గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్టుకు ప్రధాని మోడీ శంకుస్థాపన చేస్తారని సిఎం చంద్రబాబు అసెంబ్లీలో ప్రకటించారు. మూడు దశల్లో మొత్తం రూ. 84 వేల 700 వేల కోట్ల రూపాయల పెట్టుబడితో ఈ ప్రాజెక్టు వస్తోందని, ఎన్టీపిసితో పాటు ఎపి జెన్కో కూడా సంయుక్తంగా ఈ ప్రాజెక్టులో భాగస్వాములుగా ఉంటారని తెలిపారు.

రిలయన్స్ సంస్థ కూడా 65 వేల కోట్లతో కంప్రెస్డ్ బయోగ్యాస్ ప్లాంట్స్ ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చిందని, రాష్ట్రంలో పరిశ్రమలు వస్తే వాటిని ప్రోత్సహించాల్సిన బాధ్యత స్థానిక ప్రజాప్రతినిధులకు ఉందని స్పష్టం చేశారు.ఉత్పత్తిలో ఏపీని గ్లోబల్ డెస్టినేషన్‌గా మార్చాలనేది ప్రభుత్వ విధాన మని, అదే సమయంలో రూ.83 వేల కోట్ల విదేశీ పెట్టుబడులు రాష్ట్రానికిరావాలని ఆశిస్తున్నామని చంద్రబాబుతెలిపారు. 175 నియో >>2

## ఒంగోలు వద్ద ఘోర ప్రమాదం

### ముగ్గురు బాలురు మృతి

**ఒంగోలు, నవంబరు 17, ప్రభాతవార్త:** దురదృష్టవశాత్తు జరిగిన రోడ్డు ప్రమాదం రెండు కుటుంబాల్లో తీవ్ర విషాదాన్ని, వేదనను మిగిల్చింది. తన లేని కుటుంబంలో తన ఇద్దరు బిడ్డలను చూసుకుని బ్రతుకుతున్న ఓ తల్లికి కుమారులు ఇద్దరి మృతి తీవ్ర మనోవేదనకు గురి చేసింది. మరో కుటుంబంలో ఇంటర్‌మీడియట్ చదువుతున్న విద్యార్థి చేతికి అందివస్తాడనుకున్న కుటుంబానికి ఆదివారం జరిగిన ప్రమాదంలో మృత్యువాతకు గురి కావడంతో వారి తల్లిదండ్రుల మనోవేదన అంతా ఇంతా కాదు. వివరాల్లోకి వెళ్తే.. ఒంగోలు నగర పరిధిలోని తొమ్మిదో డివిజన్ పరిధిలో కొప్పోలు గ్రామంలో ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు బాలురు మృతి చెందారు. ఈ విషాద సంఘటనకు సంబంధించిన వివరాల్లోకి వెళ్తే.. స్థానిక కొప్పోలు మాల పల్లెకు చెందిన పల్లెదార యశ్వంత్(17), అదే ప్రాంతానికి అన్నదమ్ములు అయిన వడ్డే అశ్విన్(13), వడ్డే వికాస్(11) ఒంగోలు పట్టణం నుంచి తిరిగి స్కూటీపై తమ ప్రాంతానికి తిరిగి వెళ్తున్నారు. ఈ క్రమంలో కొప్పోలు వచ్చిన ట్యాంక్ పక్క నుంచి వెళ్లే క్రమంలో ఆంజనేయ స్వామి దేవస్థానం దగ్గర ప్రమాదవశాత్తు ట్రాక్టర్ వెనుక చక్రాలకింద స్కూటీతోసహా పడిపోయారు. ఈ ప్రమాదంలో యశ్వంత్, అశ్వినిలు అక్కడికక్కడే మృతి చెందారు. తీవ్ర >>2

# త్వరలో మరో ఆరు ఎయిర్‌పోర్టులు



## సాధ్యాసాధ్యాల అధ్యయనానికి 2.27 కోట్లు: మంత్రి జనార్దన్ రెడ్డి

### ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆధ్వర్యంలో 9 అంశాలపై అధ్యయనం

**విజయవాడ,నవంబరు 17,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో అదనంగా మరో 6 గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టుల అభివృద్ధిలో భాగంగా.. ఆ ప్రాజెక్టుల సాధ్యాసాధ్యాల అధ్యయనం కోసం రూ.2.27 కోట్ల నిధులు విడుదల చేయనున్నట్లు రాష్ట్ర రోడ్లు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బిసి జనార్ధన్ రెడ్డి తెలిపారు. ముఖ్యంగా రాష్ట్రంలోని కుప్పం, శ్రీకాకుళం, నాగార్జునసాగర్, తుని, అన్నవరం, తాడేపల్లిగూడెం, ఒంగోలు ఎయిర్ పోర్టులను అభివృద్ధి చేయనున్నట్లు మంత్రి తెలిపారు. సిఎం చంద్రబాబు ఆదేశాలకు అనుగుణంగా ఈ ప్రతిపాదిత ఎయిర్ పోర్టులను అభివృద్ధి చేయడం ద్వారా రాష్ట్రంలో ఎయిర్ కనెక్టివిటీని, కార్గో సేవలను పెంచడం ద్వారా ప్రయాణీకులకు మరింత విస్తృతంగా సేవలు అందించాలన్న ఆలోచన సాకారం అవుతుందన్నారు. ఇందులో భాగంగా రాష్ట్రంలోని గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టుల అభివృద్ధి సాధ్యాసాధ్యాలపై ఎయిర్ పోర్టు అథారిటీ ఆఫ్ ఇండియాకు ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదనలు పంపించడం జరిగింద న్నారు. దీంతో ఎయిర్ పోర్టు అథారిటీ ఆఫ్ ఇండియా ప్రతిపాదిత ఎయిర్ పోర్టుల అభివృద్ధికి తగిన భూమి గుర్తించి, నివేదికలు అందించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరడం జరిగింది.

దీనికి సంబంధించి కుప్పంలో 1501 ఎకరాలు, నాగార్జున సాగర్ - 1670 ఎకరాలు, తాడేపల్లి గూడెం-1123 ఎకరాలు, శ్రీకాకుళం-1383 ఎకరాలు, తుని - అన్నవరం 787 ఎకరాలు, ఒంగోలు - 657 ఎకరాలు ఎయిర్ పోర్టు అభివృద్ధికి తగిన భూమి అందుబాటులో ఉన్నట్లు కలెక్టర్ల ఆధ్వర్యంలో ప్రభుత్వానికి నివేదికను అందించడం జరిగింది.

అనంతరం ప్రతిపాదిత 6 గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టుల అభివృద్ధికి గుర్తించిన భూమిలో సాధ్యాసాధ్యాలపై ముందస్తు అధ్యయనంకు ప్రాథమికంగా 9 అంశాలకు సంబంధించి, ఎయిర్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఒక సాంకేతిక కమిటీ, అక్కడ అధ్యయనం చేయనుందన్నారు.ఈ అధ్యయనంలో 9 అంశాలు (ప్రతిపాదిత భూమిలో 84 వ్యవస్థ, రెవెన్యూ మ్యాప్, ప్రతిపాదిత భూమి లైన్ డైయాగ్రమ్ స్కెచ్, ప్రతిపాదిత భూమి విండోర్స్ డయాగ్రమ్, కాంటూర్ మ్యాప్, ప్రతిపాదిత సైట్ లో ప్లాన్ చేయబడిన క్రిటికల్ ఎయిర్ క్రాఫ్ట్ టైప్, 1:50000 లో సర్వే ఆఫ్ ఇండియా మ్యాప్, గత 10 ఏళ్లలో మెటలార్జికల్ డిపార్ట్ మెంట్ డేటా, టైప్ ఆఫ్ ఆఫరేషన్స్ డిసైర్డ్ ప్రతిపాదిత ఎయిర్ పోర్టు ప్రాంత అభివృద్ధికి సంబంధించిన భూమిలో అధ్యయనం చేయనున్నారు. ఈ అధ్యయనం చేయడానికి ఒక్కో ఎయిర్ పోర్టుకు రూ. 37.87 లక్షలు ఖర్చు అవుతోందని.. మొత్తంగా ఈ 6 ఎయిర్ పోర్టులకు కలిపి దాదాపుగా రూ. 2.27 కోట్లు వ్యయం అవుతోందన్నారు. ముఖ్యమంత్రి సూచనల మేరకు మొత్తంగా రూ. 2.27 కోట్లతో ఈ 6 ఎయిర్ పోర్టుల అభివృద్ధికై సాధ్యాసాధ్యాల అధ్యయనం చేయడానికి నిధులు కేటాయించినట్లు మంత్రి తెలియజేయడం జరిగింది. ఈ నివేదికల ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం ఆయా ప్రాంతాల్లో గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టుల అభివృద్ధికి ఒక నిర్ణయానికి రానుంది. మరోవైపు ఇప్ప టికే నెల్లూరు ఎయిర్ పోర్టుకు సంబంధించి, ఎయిర్ పోర్టు అథారిటీ ఆఫ్ ఇండియా తగిన భూమికోసం అధ్యయనంచేయడం, కేంద్ర ప్రభుత్వానికి నివేదికలు ఇవ్వడం జరిగింది.



## ప్రధాని మోడీకి నైజీరియా అత్యున్నత పురస్కారం

### 'ఆర్డర్ ఆఫ్ ది నైజర్'ను ప్రదానం చేసిన అధ్యక్షుడు

**అబూజా, నవంబరు17:** ప్రధాని నరేంద్రమోడీకి పశ్చిమాఫ్రికా దేశంనైజీరియా తమ దేశ అత్యున్నత పురస్కారాన్ని ప్రకటించింది. 'ది ఆర్డర్ ఆఫ్‌ది నైజర్' పేరిట ఉన్న ఈ అత్యున్నత పురస్కారం ఆయనకు ప్రధానంచేసింది. 1969లో క్వీన్ ఎలిజబెత్‌కు నైజీరియా ప్రభుత్వం ఈ పురస్కారం ప్రధానంచేసింది. ఆ తర్వాత ఈ గౌరవం అందుకున్న విదేశీ ప్రముఖుడిగా భారత ప్రధాని నరేంద్రమోడీకి స్థానం దక్కింది. విదేశాల్లో మోడీకి ఉన్న అత్యున్నత అంతర్జాతీయ అవార్డుల్లో 17వ పురస్కారంగా భారత విదేశాంగ వెల్లడించింది అబూజా చేరుకున్న ప్రధానమంత్రి నరేంద్రమోడీకి ఫెడరల్ క్యాపటల్ టెరిటరీ మంత్రి నైసోమ్ ఎజెన్‌వో సాదర స్వాగతం పలికి జ్ఞాపికను అందచేసారు. భారత ప్రధానిపై వారికున్న నమ్మకం, >>2



## 'మిస్ యూనివర్స్'గా డెన్మార్క్ సుందరి

### మొదటి, రెండో రన్నరప్‌లుగా నైజీరియా, మెక్సికో యువతులు

**కొపెన్‌హ్యాగెన్, నవంబరు 17:** ప్రపంచవ్యాప్తంగా నిర్వహించిన అందాల సుందరి పోటీల్లో మిస్ యూనివర్స్‌కు ఎంతోప్రాధాన్యత ఉంది. తాజాగా జరిగిన ఈపోటీల్లో డెన్మార్క్‌కు చెందిన విక్టోరియా కెజార్ హెల్విగ్ గెలిచారు. మిస్ యూనివర్స్ 2024 కిరీటం అందుకున్నారు. మెక్సికో వేదికగా ఈపోటీలుజరిగాయి. 125 మంది పోటీపడగా 21 ఏళ్ల విక్టోరియా కెజార్ విజయం సాధించారు. నైజీరియాకు చెందిన చిడిమ్మ అడెట్షినా,మెక్సికోకు చెందిన మరియా ఫెర్నాండా బెల్ట్రాన్ మొదటిరెండో రన్నరప్‌లుగా నిలిచారు. గతవిజేత షెన్నిస్ ఫలాసియోష్ విజేతకు కిరీటం అందచేసారు. కొత్తశకం ఆరంభం అయింది. 73వ విశ్వసుందరిగా గెలుపొందినందుకు అభినందనలు, ప్రపంచ వ్యాప్తంగా మహిళల్లో స్ఫూర్తి నింపేలా మీ ప్రయాణం సాగాలని కోరుకుంటున్నామని మిస్‌యూనివర్స్ టీమ్ వెల్లడించింది. ఆమెకు ఫ్యాషన్ ప్రియులు అభినందనలు తెలిపారు. మరోవైపు ఈ పోటీల్లో భారత్ తరపున రియా సింఘా పాల్గొన్నారు. టాప్ 5లోనూ ఆమె నిలవ >>2



ఆదివారం రామ్మూర్తినాయుడి పాడెను మోస్తున్న సిఎం చంద్రబాబు

## రామ్మూర్తి నాయుడుకు కన్నీటి వీడ్కోలు

### తమ్ముడి పాడె మోసిన చంద్రబాబు

### తండ్రి అంత్యక్రియలు జరిపిన రోహిత్

### నివాళులర్పించిన పలువురు ప్రముఖులు

**చంద్రగిరి, నవంబరు17 ప్రభాతవార్త:** మాజీ ఎంఎల్ఎ నారా రామ్మూర్తి నాయుడు పార్ధీవదేహానికి అశ్రునయనాల నడుమ అంతిమ వీడ్కోలు పలికారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు స్వయాన తమ్ముడు, మాజీ ఎంఎల్ఎ నారా రామ్మూర్తి నాయుడు హైదరాబాద్ ఎఐజి ఆసుపత్రిలో గుండె సంబంధిత వైద్య చికిత్సలు పొందుతూ శనివారం తుదిశ్వాస విడిచారు. ఈ నేపథ్యంలో ఆయన భౌతికకాయాన్ని నారా కుటుంబ సభ్యులు మంత్రి లోకేష్, బ్రాహ్మిణి సహా ఆదివారం ప్రత్యేక విమానంలో రేణిగుంట తీసుకు రాగా, ఎయిర్‌పోర్టు నుండి చంద్రగిరి ఎంఎల్ఎ పులివర్తి నాని అంబులెన్స్‌లో నారావారిపల్లికి తీసుకువచ్చారు. పార్ధివదేహాన్ని ప్రజల సందర్శనార్ధం ఇంటి ఆవరణలో పెట్టారు. చంద్రబాబు, భువనేశ్వరీ, నారా లోకేష్, నారా బ్రాహ్మిణి, కుటుంబ సభ్యులు రామ్మూర్తి నాయుడు పార్ధివ దేహంపై పుష్పగుచ్ఛం వుంచి నివాళులర్పించారు. నారా రామ్మూర్తి నాయుడు తనయులు నారా గిరీష్, నారా రోహిత్ తండ్రి పార్ధివదేహం వద్ద కన్నీటిపర్యంతమవుతుండగా పెదనాన్న చంద్రబాబు ఓదార్చి ధైర్యం చెప్పారు. మధ్యాహ్నం చేపట్టిన అంతిమ యాత్రలో చంద్రబాబు, లోకేష్, పులివర్తి నాని పాడెను మోసుకుని తల్లి దండ్రులు అమ్మణమ్మ, ఖర్జూరనాయుడు సమాధుల చెంతకు >>2

## 'హాయ్' చెప్పండి.. ధాన్యం కొనేస్తాం



### వాట్సప్ సందేశం కూడా ఇవ్వచ్చు: మంత్రి నాదెండ్ల మనోహర్

**విజయవాడ, నవంబరు 17, ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ధాన్యం కొనుగోలు ప్రక్రియను మరింత సులభతరం చేసిందని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడించారు.ఎక్స్‌వేదికగా ఆయన ఈ విషయం తెలిపారు. రైతుల సమయం వృథా కాకుండా వాట్సాప్ ద్వారా సేవలు అందిస్తున్నామని, 7337359375 నెంబర్‌ను ఇందుకు కేటాయించామన్నారు. ధాన్యం అమ్మదలచిన రైతులు నెంబర్‌కు హై అని సందేశం పంపగానే ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ ద్వారా ప్రత్యేక వాయిస్‌తో సేవల వినియోగంపై మార్గదర్శకం చేస్తుందని తెలిపారు. ఇందుకు సంబంధించిన వివరాలను మంత్రి నాదెండ్ల మనోహర్ తెలియచేశారు. "రైతు మొదట తన ఆధార్ నెంబర్ నమోదు చేసిన తరువాత... రైతుపేరును ధృవీకరించాల్సి ఉంటుంది. అనంతరం ధాన్యం అమ్మదలచిన కొనుగోలు కేంద్రం పేరును ఎంచుకోవాల్సి ఉంటుంది. తరువాత ధాన్యం అమ్మదలిచిన తారీఖుకు సంబంధించి మూడు ఆప్షన్లు ఇస్తారు. దానిలో ఏదో ఒక తేదీని నిర్ణయించుకోవాల్సి ఉంటుంది. అనంతరం సమయాన్ని కూడా నిర్ణయించుకోవాలి. ఆ పైన ఎలాంటి రకం ధాన్యం అమ్మదలిచారో ప్రత్యేక ఆప్షన్ ఉంటుంది. అనంతరం వచ్చే సందేశంలో ఎంత మేర ధాన్యం బస్తాల రూపంలో అమ్మదలిచారు అన్నది అక్కడ నమోదు చేయాల్సి ఉంటుంది.

అనంతరం ఓ ప్రత్యేక సందేశం ద్వారా రైతులకు తన ధాన్యం అమ్మకం స్లాట్ బుక్ అయినట్లు షెడ్యూల్ చేయబడిన కూపన్ కోడ్ వస్తుంది. దీంతో రైతు సులభంగా తన ధాన్యం అమ్మకం తేదీ, సమయాన్ని బట్టి తాను ఎంచుకున్న కొనుగోలు కేంద్రం వద్దకు వెళ్లి సులభంగా ధాన్యాన్ని ఎలాంటి బాదరబందీ లేకుండా అమ్ముకోవచ్చు. ప్రతి ఆప్షన్ కేవలం ఒక క్లిక్‌తో రైతు సులభంగా స్లాట్ చేసుకునే విధంగా వాట్సప్ ఆప్షన్లు అందరికీ అర్థమయ్యే >>2

## కొండపై రాజకీయ వ్యాఖ్యలకు చెక్!



### దేవుని దర్శనానికి వచ్చి నోరుపారేసుకుంటే కేసులే

### నేడు టిటిడి నూతన బోర్డు తొలిసమావేశం

**ప్రభాతవార్తప్రతినిధి -తిరుమల:** వేంకటేశ్వరస్వామి దర్శనానికి తిరుమలకు వచ్చి తమ కోర్కెలు చెప్పుకుని,కష్టాలు తీర్చమని సామాన్య భక్తుల నుండి వివిఐపిలు వేడుకోవడం పరిపాటి. కోట్లాది మంది హిందూ భక్తుల పుణ్యక్షేత్రం తిరుమల పవిత్రతను కాపాడాలనే ఉద్దేశ్యంతో రాజకీయ వ్యాఖ్యలు చేయరాదని దశాబ్ధకాలం క్రిందటే అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం హయాంలోని తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మకర్తలమండలి ప్రతిపాదనలు చేసింది. అయితే ఇది కార్యరూపం దాల్చలేదు. గత దశాబ్ధంగా తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనానికి వస్తున్న ప్రజాప్రతినిధులు, రాజకీయనేతలు, ప్రముఖులు ఆలయం వెలుపల రకరకాల రాజకీయ వ్యాఖ్యలు చేయడం, ఆరోపణలతో ఆలయ పవిత్రతను మంటగలుపుతున్నారు. దీన్ని గత ఐదేళ్ల వైసిపి ప్రభుత్వం పెద్దలు కూడా పట్టించుకోలేదు. పైగా అప్పటి వైసిపి ప్రజాప్రతినిధులు, రాజకీయ నేతలు కొండకు వచ్చి మరీ తమ నోరుపారేసుకున్న సందర్భాలు లెక్కలేకుండా పోయాయి. దీంతో సామాన్యభక్తులేగాక టిటిడి ఉద్యోగులు కూడా తీవ్రస్థాయిలో అసహనం వెలిబుచ్చారు.

ఈ నేపథ్యంలో రాష్ట్రంలో ఎన్‌డిఎ కూటమిలోని తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉండటం, ఇప్పటికే వెంకన్నకు ప్రియ భక్తుడైన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రమాణస్వీకారం చేసిన తరువాత తిరుమలకు వచ్చి స్వామివారి ఆశీస్సులందుకున్న సందర్భంలో తిరుమల >>2



## ఢిల్లీలో మరింతగా వాయు కాలుష్యం

### దట్టమైన మంచుతో విమానాలు ఆలస్యం

**న్యూఢిల్లీ, నవంబరు 17:** దేశ రాజధాని ఢిల్లీ మహానగరంలో వాయునాణ్యత రోజురోజుకూ క్షీణిస్తోంది. ఐదోరోజు కూడా వాయునాణ్యత సూచీ 428గా నమోదయింది. అత్యంత తీవ్రస్థాయి అధ్వాన్నస్థితికి చేరినట్లు అధికారులు వెల్లడించారు. ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో దట్టమైన పొగమంచు కమ్ముకోవడంతో 800 మీటర్ల మేర దృశ్యాలు కనిపించని పరిస్థితి అలుముకుంది. దీనితో 107 విమానసర్వీసులు ఆలశ్యం అయ్యాయని, మూడు రద్దుచేసినట్లు ఫ్లైట్‌రాడార్‌సంస్థ వెల్లడించింది. ఈ పరిస్థితులపై ఢిల్లీ ఎయిర్‌పోర్టు విమానాయాన సంస్థలు ప్రయాణీకులను అప్రమత్తంచేసాయి. వాతావరణశాఖ ప్రకారం జాతీయ రాజధాని ప్రాంతాల్లోని అనేక మానిటరింగ్ స్టేషన్లలో వాయునాణ్యతాసూచీ 400పైనే నమోదయింది. బవానాలో అత్యధికంగా 471, అశోక్‌విహార్, జహంగీర్‌పురిలో 466, ముండ్కా వజీర్‌పూర్‌లో 463గా వాయునాణ్యత సూచీ నమోదయింది. దీనితో ఈప్రాంతాలన్నీ కూడా సివియర్‌ప్లస్ వాయు నాణ్యతా కేటగిరీలోకి పడిపోయాయని అధికారులు వెల్లడించారు. ఢిల్లీలో కాలుష్యస్థాయిలు విపరీతంగా పెరుగుతుండటంతో ప్రజలు శ్వాసకోస కంటి సమస్యల బారినపడే అవకాశం >>2

అంబులెన్స్‌కు దారి ఇవ్వలేదని యజమానికి 2.5 లక్షలు జరిమానా 5లో



ఆదివారం నారావారిపల్లెలో రామ్మూర్తి నాయుడు భౌతికకాయంవద్ద నివాళర్పిస్తున్న సిఎం చంద్రబాబు దంపతులు

## రామ్మూర్తి నాయుడుకు కన్నీటి వీడ్కోలు

>> తీసుకువచ్చారు. మహారాష్ట్ర గవర్నర్ రాధాకృష్ణన్, ఎంపి దగ్గుమళ్ళ ప్రసాదరావు, ఎంఎల్ఏలు డాక్టర్ కలికిరి మురళీమోహన్, గురజాల జగన్మోహన్, అమర్నాథ్ రెడ్డి, భాను ప్రకాష్, శాప్ చైర్మన్ రవినాయుడు, ఎంఆర్పీఎస్ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ, ఎంఎల్సి పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధారెడ్డి, తనయుడు పులివర్తి వినీల్, టిడిపి మహిళావిభాగం రాష్ట్ర కార్యదర్శి సింగు సుధ, టిడిపి మండల అధ్యక్షుడు పల్లినేని సుబ్రమణ్యం నాయుడు తదితరులు నివాళులర్పించారు. హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. ఒక మంచి మనస్సున్న నాయకుడిని కోల్పోవడం బాధాకరమని, ఆయనతో తనకు గల అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ప్రభుత్వ అధికార లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించగా, నారా రోహిత్ తండ్రి చితికిచిహన సంస్కారాలు నిర్వహించారు.

## బీరేన్‌సింగ్ సర్కారుకు ఎన్‌పీపీ మద్దతు ఉపసంహరణ

**ఇంఫాల్, నవంబరు 17:** మణిపూర్‌లో శాంతి భద్రతలను అదుపుచేయడంలో బీరేన్‌సింగ్ ప్రభుత్వం ఘోరంగా విఫలం అయిందని, అందువల్ల తాము మద్దతును ఉపసంహరించు కుంటున్నట్లు మేఘాలయ సీఎం కోన్రాడ్ సంగ్మా ఆధ్వర్యంలోని ఎన్‌పీపీ ప్రకటించింది. ఆదివారం బీజేపీ ఆధ్వర్యంలోని ప్రభుత్వానికి ఈమేరకు సమాచారం అందించింది. అలాగే బీజెపి అధ్యక్షుడు జెపినడ్డాకురాసిన లేఖలో ఎన్పీపీ చీఫ్,మేఘాలయ సీఎం సంగ్మా తనవాదనలు వినిపించారు. మణిపూర్ సంక్షోభాన్ని పరిష్క రించి సాధారణ స్థాయికి తీసుకురావడంలో బీరేన్‌సింగ్‌ప్రభుత్వం ఘోరంగా విఫలం అయిందని ప్రస్తుత పరిస్థితిని గమనించి నేషనల్‌పీపుల్స్ పార్టీమణిపూర్‌లోని ప్రభుత్వానికి తన మద్దతును ఉపసంహరించుకోవాలనినిర్ణయించిందని, ఈనిర్ణయం తక్షణమే అమలులోకి వస్తుందనిసంగ్మా స్పష్టంచేసారు. 60 మంది సభ్యులున్న మణిపూర్ అసెంబ్లీలో ఎన్పీపీకి ఏడుగురు ఎమ్మెల్యేలున్నారు. బిజెపిఆధ్వర్యంలోని ఎన్డీయే కూటమికి సభలో 46 మంది సభ్యులున్నారు. బిజెపికి చెందిన డజనుకు పైగా ఎమ్మెల్యేల ఇళ్ళు,ఆస్తులు ధ్వంసంచేసినున్న నిరసనకారులు దాడులు చేసిన మరుసటిరోజు ఎన్పీపీ మద్దతు ఉపసంహరించుకుంది. అందువల్లనే మహారాష్ట్ర పర్యటనలో ఉన్న కేంద్ర హోంమంత్రి హడా విడిగా తన పర్యటనమొత్తం రద్దుచేసుకుని ఢిల్లీ చేరుకుని మణిపూర్‌పై అత్యవసర సమీక్ష నిర్వహించారు. పోలీస్ బలగాలను అదనంగా నియమించాలనిచెప్పిన హోంమంత్రి ప్రస్తుత పరిస్థితిపై మణిపూర్ సీఎంతో సమీక్షచేసారు.

## ధాన్యం కొనేస్తాం

>> రీతిలో ఇవ్వడం విశేషం. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద గంటలకు గంటలు రైతులు వేచి ఉండటం... ధాన్యాన్ని ఎప్పుడు కొంటారా అని కొనుగోలు కేంద్రాల వద్ద బతిమిలాడుకోవడం వంటి విషయాలకు చెక్ పెడుతూ కూటమి ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ఈజ్ ఆఫ్ డూయింగ్ ఫార్మర్ సర్వీస్ సాంకేతిక పరిజ్ఞానం వినియోగించుకుంటూ ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అనే విధానం తరహాలో ఈజ్ ఆఫ్ డూయింగ్ ఫార్మర్ చేస్తోంది మా కూటమి ప్రభుత్వం. ఇది రైతులకు మేలు చేసే ప్రభుత్వం. వారి ఇబ్బందులను గ్రహించి సాంకేతికత వినియోగించి ధాన్యం కొనుగోలు సరళతరం చేశాము. ఈజ్ ఆఫ్ డూయింగ్ ఫార్మర్ సర్వీస్ కింద ఈ సేవలు రైతులకు ఎంతో మేలు చేస్తాయ"ని పేర్కొన్నారు.

# పెట్టుబడుల వరద

>> జకవర్గాల్లో ప్రతీ చోటా పారిశ్రామిక పార్కు ఏర్పాటుకు ప్రణాళిక చేశామని తెలిపారు. గతంలో ప్రతీ రెవెన్యూ డివిజన్ లోనూ ఓ ఇంజినీరింగ్ కళాశాలను పెట్టి ఇంజనీర్లను తయారు చేశామని అన్నారు. పోర్టు ఆధారిత పరిశ్రమలు తీసుకువచ్చి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నిలుపుతామని తెలిపారు. ఎంతవేగంగా అనుమతులు ఇస్తామన్నది ప్రాతిపదికన పాలసీలు రూపొందాయని తెలిపారు. అమరావతితో భూ సమీకరణ అనేది ఒక భూ సేకరణ మోడల్ అని, భూములు ఇచ్చిన రైతులు కూడా లాభపడాలని తెలిపారు. రాజధాని అమరావతి నిర్మాణానికి 15 వేల కోట్లు మంజూరైందని మౌలిక సదుపాయాలు, అభివృద్ధి ప్రాజెక్టులు చేపడతామని తెలిపారు. ప్రతీ నియోజకవర్గంలోనూ ఓ పార్శామిక ఎకో సిస్టం రావాల్సిన అవసరం ఉందని స్పష్టం చేసారు. వ్యవసాయంతో సమానంగా ఏపిలో పరిశ్రమలు కూడా రావాలన్నారు. గ్రీన్ ఎనర్జీ పాలసీలో భాగంగా 10 లక్షల కోట్ల పెట్టుబడులు రావాలన్నదే తమ ప్రభుత్వ విధానమని వివరించారు. గ్రీన్ హైడ్రోజన్ లాంటి కొత్త ఇంధనాల ఉత్పత్తి చేసేలా కొత్త విధానం ఉపకరిస్తుందని వ్యాఖ్యానించారు. వ్యవసాయం చేసుకునే రైతులు కూడా సోలార్ విద్యుత్ ఫలకాలు పెట్టుకుని విద్యుత్ ఉత్పత్తి చేసి విక్రయించొచ్చన్నారు. గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి కోసం ఎన్టీపీసీ సంస్థ ముందుకు వచ్చిందన్న సీఎం, ఈ నెల 29 తేదీన గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్టుకు ప్రధాని మోదీ శంకుస్థాపన చేస్తారన్నారు. 1995 కంటే ముందు లైసెన్స్ రాజ్ కారణంగా పెట్టుబడులు రాలేదన్న సీఎం, ఆ తర్వాత ఆర్థిక సంస్కరణల కారణంగా ఎపిలోనూ ఐటీని ప్రోత్సహించగలిగామని గుర్తు చేశారు. ప్రతీ నలుగురు ఐటీ నిపుణుల్లో ఒకరు తెలుగువారే ఉన్నారంటే అప్పటి విధానాలవల్లనే నిర్ణయమే కారణమన్నారు.2047 నాటికి దేశంలోనే ఏపి నెంబర్ వన్ రాష్ట్రంగా ఉండాలన్న ఉద్దేశంతో పారిశ్రామికవేత్తల కోసం ఉత్తమ పాలసీలు తీసుకొచ్చినట్లు తెలిపారు. యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పించాలన్నదే తమ ప్రాధాన్యత అని స్పష్టం చేశారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ నుంచి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌గా విధానం మార్పుచేస్తున్నామని, ఉత్పత్తి వ్యయం తగ్గించటం, బ్రాండ్ ఇలా అన్ని అంశాల్లోనూ ప్రత్యేక దృష్టి పెట్టినట్లు సీఎం వివరించారు. ప్రతీ కుటుంబంలోనూ ఒక పారిశ్రామికవేత్త అనే నినాదాన్ని సాధ్యం చేసి చూపుతామని పేర్కొన్నారు. పెట్టుబడి ప్రాజెక్టులు అనుకున్న సమయానికే మొదలయ్యేలా ఓ ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు చేస్తున్నామన్నారు. రియల్ టైమ్ లోనే అనుమతులు జారీ, సెల్ఫ్ సర్టిఫికేషన్ అంశాన్ని కూడా తీసుకురావాలని భావిస్తున్నామని తెలిపారు. 50 వేల కోట్ల రూపాయల మేర పెట్టుబడులు సూక్ష్మ చిన్న, మధ్య తరహా పరిశ్రమల ద్వారా వచ్చేలా లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. ఉత్పత్తిలో ఏపీని గ్లోబల్ డెస్టినేషన్‌గా మార్చాలన్నదే తమ ప్రభుత్వ విధానమని స్పష్టం చేశారు. ఇండస్ట్రియల్ డెవలప్ మెంట్ పాలసీ అన్ని రాష్ట్రాల విధానాల్ని అధ్యయనం చేసి రూపొందించామని తెలిపారు. ఏ విధానమైనా 202429 వరకూ అమల్లో ఉండేలా చర్యలు తీసుకుంటామన్నారు. మొత్తంగా 30 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు రావాలన్నది తమ లక్ష్యం అని వెల్లడించారు. 20 లక్షల మంది ఉపాధి పొందేలా ఈ విధానాలు రూపొందించామన్నారు. 83 వేల కోట్ల మేర విదేశీ పెట్టుబడులు రావాలన్నది తమ ప్రభుత్వ ఉద్దేశమని వివరించారు.

175 నియోజకవర్గాల్లో ప్రతీ చోటా పారిశ్రామిక పార్కు ఏర్పాటుకు ప్రణాళిక చేశామని తెలిపారు. గతంలో ప్రతీ రెవెన్యూ డివిజన్ లోనూ ఓ ఇంజినీరింగ్ కళాశాలను పెట్టి ఇంజనీర్లను తయారు చేశామని అన్నారు. పోర్టు ఆధారిత పరిశ్రమలు తీసుకువచ్చి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నిలుపుతామని తెలిపారు. ఎంతవేగంగా అనుమతులు ఇస్తామన్నది ప్రాతిపదికన పాలసీలు రూపొందాయని తెలిపారు. అమరావతితో భూ సమీకరణ అనేది ఒక భూ సేకరణ మోడల్ అని, భూములు ఇచ్చిన రైతులు కూడా లాభపడాలని తెలిపారు. రాజధాని అమరావతి నిర్మాణానికి 15వేలకోట్లు మంజూరైందని మౌలిక సదుపాయాలు, అభివృద్ధి ప్రాజెక్టులు చేపడతామని తెలిపారు. ప్రతీ నియోజకవర్గంలోనూ ఓ పారిశ్రామిక ఎకో సిస్టం రావాల్సిన అవసరం ఉందని స్పష్టం చేసారు. వ్యవసాయంతో సమానంగా ఏపిలో పరిశ్రమలు కూడా రావాలన్నారు. గ్రీన్ ఎనర్జీ పాలసీలో భాగంగా 10 లక్షల కోట్ల పెట్టుబడులు రావాలన్నదే తమ ప్రభుత్వ విధానమని వివరించారు.

**29న గ్రీన్ హైడ్రోజెన్ ప్రాజెక్టుకు శంకుస్థాపన:**
గ్రీన్ హైడ్రోజెన్ ఉత్పత్తి కోసం ఎన్టీపీసీ సంస్థ ముందుకు వచ్చిందన్న సీఎం, ఈ నెల 29 తేదీన గ్రీన్ హైడ్రోజెన్ ప్రాజెక్టుకు ప్రధాని మోదీ శంకుస్థాపన చేస్తారన్నారు. మొత్తం 84 వేల 700 వేల కోట్ల రూపాయల మేర పెట్టుబడితో ప్రాజెక్టు వస్తుందని, ఎన్టీపీసితో పాటు ఏపి జెన్కో కూడా సంయుక్తంగా ఈ ప్రాజెక్టులో భాగస్వాములుగా ఉంటారని తెలిపారు. రిలయన్స్ సంస్థ కూడా 65 వేల కోట్లతో కంప్రెస్డ్ బయోగ్యాస్ ప్లాంట్స్ ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చిందన్నారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో పరిశ్రమలు వస్తే వాటిని ప్రోత్సహించాల్సిన బాధ్యత స్థానిక ప్రజాప్రతినిధులకు ఉందని స్పష్టం చేశారు. ఉద్యోగాలు, ఉపాధి ఆధారిత ప్రోత్సాహకాలు ఇచ్చేలా కొత్త విధానాలను రూపొందించామని ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు. మొదటిగా వచ్చిన 200 పరిశ్రమలకు కూడా ప్రోత్సాహకాలు ఇచ్చేలా విధానాలు ఉన్నాయన్నారు. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహిస్తామని పేర్కొన్నారు. అమరావతి, విశాఖ, రాజమహేంద్రవరం, విజయవాడ, తిరుపతి, అనంతపురంలో టాటా ఇన్నోవేషన్ హబ్‌లు ఏర్పాటు చేస్తామన్నారుపారిశ్రామిక పార్కులు ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంలో ఉంటాయని, పోర్టు ఆధారిత పరిశ్రమల ద్వారా ఏపీని అభివృద్ధి పథంలో నిలుపుతామని సిఎం చంద్రబాబు చెప్పారు.



ఆదివారం నాగ్‌పూర్ బిజెపి ఎన్నికల ర్యాలీలో పాల్గొన్న కంగనా రనౌత్

# తిరుమలలో అన్యమత పాటల రీల్స్

## షికారీలుగా గుర్తించిన విజిలెన్స్, భక్తుల్లో దుమారం

**తిరుమల,నవంబరు 17ప్రభాతవార్తప్రతినిధి:** ఆదివారం మధ్యాహ్నం ప్రసిద్ధ హిందూ పుణ్యక్షేత్రం తిరుమల పాపవినాశనంలో ముగ్గురు షికారీ మహిళలు అన్యమతానికి సంబంధించిన పాటల రీల్స్ చేశారు. ఈ రీల్స్ ను వీడియోచేసి సోషల్‌మీడియాలో పోస్టు చేయడంతో పెద్ద దుమారం రేపింది. ఆదివారం సాయంత్రం ఈ ఘటనపై కొందరు భక్తులు తిరుమలలో విజిలెన్స్‌కు ఫిర్యాదు చేయడంతో వెలుగులోకి వచ్చింది. పాపవినా శనం అటవీ ప్రాంతంలో కొన్ని షికారీకుటుం బాలు నివాసముంటున్నాయి. ఇక్కడ చిన్నచిన్న వ్యాపారాలు చేసుకుం టున్నారు. ఆదివారం మధ్యాహ్నం ప్రాంతంలో ముగ్గురు షికారీ మహిళలు అన్యమతానికి సంబంధించి పాటల రీల్స్ చేశారు. దీన్ని అక్కడ ఉన్న కొందరు దుకాణాల వ్యాపారులు, భక్తులు గమనించి సెల్ ఫోన్‌లో వీడియో తీశారు. దీన్ని కొందరు సామాజిక మాధ్యమాల్లో పెట్టడంతో సాయంత్రానికి సంచలనం కలిగించి దుమారం రేపింది.

ఇప్పటికే తిరుమలలో అన్యమత ప్రచారం జరగకుండా కఠినచర్యలు తీసుకుంటామని, అన్యమతస్తులను కొండపై నుండి తరిమేస్తామని తాజా టిటిడి ఛైర్మన్ బిఆర్ నాయుడు ప్రకటించిన వారంరోజులకు ఈ దుమారం రేగడంతో నేడు జరిగే బోర్డు సమావేశంలో ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటారనేది సంచలనమే. ఆదివారం మధ్యాహ్నం జరిగిన ఈ అన్యమత ప్రచారం పాటల రీల్స్ సంచలనం కలిగించడంతో టిటిడి విజిలెన్స్ అధికారులు రంగంలోకి దిగి ఆరా తీశారు. అన్యమతప్రచార రీల్స్ చేసిన వారిని అదుపులోకి తీసుకున్నారు.

## అత్యున్నత పురస్కారం

>> గౌరవానికి ప్రతీక అని విదేశాంగశాఖ వెల్లడించింది. దేశ అధ్యక్షుడు బొలా అహ్మద్ టినుబు ఆహ్వానంమేరకు మూడుదేశాల పర్యటనలోభాగంగా ప్రధాని మోడీ ఆదివారం నైజీరియా చేరారు. ఇరుదేశాలమధ్య ద్వైపాక్షిక బంధంపై చర్చలుజరిపారు. ఆ తర్వాత జి20 శిఖరాగ్ర సదస్సులో పాల్గొనేందుకు బ్రెజిల్ వెళతారు. అక్కడ వివిధ సభ్యదేశాధినేతలతో భేటీ అవుతారు. 18,19 తేదీల్లో రియో డీజెనీరోలో జరిగే శిఖరాగ్ర సమావేశానికి మోడీ చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్, అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ తదితరులు హాజరు కానున్నారు. 19న మోడీ గయానాకు చేరతారు. ఆదేశ అధ్యక్షుడి ఆహ్వానంమేరకు వెళుతున్న ఆయన 21వ తేదీ వరకూ అక్కడ ఉంటారు.

## డెన్మార్క్ సుందరి

>> లేకపోయారు. విశ్వసుందరి కిరీటాన్ని అందుకున్న తొలి డెన్మార్క్‌భామగా విక్టోరియా రికార్డు నమోదుచేసింది. 2004లో సోబోర్గ్‌లో జన్మించిన ఆమె బిజినెస్ అండ్ మార్కెటింగ్‌లో డిగ్రీ పొందారు. వ్యాపారవేత్తగా మారారు. డ్యాన్స్ లోనూ శిక్షణ తీసుకున్నారు.మానసిక ఆరోగ్యం మూగ జీవాల సంరక్షణ వంటి విషయాలపై పోరాటం చేస్తున్నారు. అందాలపోటీల్లోకి అడుగు పెట్టాలనే ఉద్దేశ్యంతో మోడలింగ్‌లోకి వచ్చింది. మిస్ డెన్మార్క్‌గా తొలిసారి విజయం సాధించింది. 2022లో జరిగిన మిస్‌గ్రాండ్ ఇంటర్నేషనల్ పోటీల్లో టాప్ 20 స్థానంలో నిలిచి అందరి దృష్టిని ఆకర్షించింది.

THE GOVERNMENT OF BODOLAND
Results of 17/11/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:20
1st Prize Rs.100000/- 248744
2nd Prize Rs.7000/- 71594
3rd Prize Rs.3500/-
06497 08395 21539 32468 53883
64798 66461 81453 97867 99310
4th Prize Rs.200/-
0032 0937 1385 1815 6681
6969 7169 8560 8726 9764
5th Prize Rs.100/-
0110 1793 2918 3232 4752
5865 6544 8064 8206 8276
6th Prize Rs.50/-
0135 2193 4050 5733 6987 9130
0363 2239 4235 5755 7020 9157
0422 2353 4494 5782 7040 9173
0660 2393 4571 5848 7141 9182
0686 2569 4578 5913 7355 9187
0721 2825 4635 5927 7387 9219
0769 2880 4682 5970 7710 9228
0878 2923 4810 6035 7865 9343
1336 3236 4914 6285 7866 9431
1602 3240 4935 6290 7874 9463
1668 3357 4973 6401 7900 9568
1677 3508 5022 6429 7976 9614
1820 3684 5161 6550 8094 9776
1879 3729 5243 6593 8131 9869
2045 3939 5566 6801 8207 9903
2087 4022 5635 6864 8439
2119 4026 5683 6880 8734

SINGAM SERIES Dr No:20
1st Prize Rs.100000/- 277046
2nd Prize Rs.7000/- 32238
3rd Prize Rs.3500/-
18172 35835 44147 49200 53982
54837 62683 73227 90792 94397
4th Prize Rs.200/-
0795 2828 3362 3539 5819
5820 8710 9028 9303 9841
5th Prize Rs.100/-
2133 3042 3205 3784 6106
7484 7979 9197 9611 9771
6th Prize Rs.50/-
0161 1443 3750 5100 6804 8570
0312 1460 3779 5113 6869 8611
0315 1591 3812 5183 7092 8756
0332 1768 3903 5278 7169 9036
0477 2001 4143 5362 7199 9127
0486 2062 4157 5435 7256 9134
0610 2086 4201 5694 7376 9295
0611 2110 4203 5825 7433 9449
0628 2265 4246 5907 7452 9561
0753 2526 4385 5954 7552 9592
0904 2674 4432 6242 7639 9807
0937 2726 4467 6264 7720 9857
0943 3293 4505 6367 7870 9874
1258 3314 4957 6476 8015 9897
1346 3322 4996 6593 8027 9954
1367 3347 5028 6603 8057
1415 3562 5037 6734 8437

KUIL SERIES Dr No:20
1st Prize Rs.100000/- 826923
2nd Prize Rs.7000/- 64620
3rd Prize Rs.3500/-
27087 29851 35239 42421 46818
50213 58629 70728 93457 94391
4th Prize Rs.200/-
0115 1113 1616 1735 3996
5324 5368 7528 7842 9226
5th Prize Rs.100/-
0883 1444 3383 4976 5524
6489 8060 8180 8701 9710
6th Prize Rs.50/-
0058 1003 3595 5331 6756 8407
0085 1107 3641 5496 6998 8416
0135 1150 3657 5594 7125 8465
0145 1247 3663 5689 7166 8578
0198 1606 3723 5707 7247 8640
0312 1721 3798 5788 7336 8719
0376 1730 3991 6068 7471 8785
0403 1795 4040 6105 7502 9056
0470 1856 4042 6113 7605 9225
0505 1954 4180 6118 7611 9466
0562 1975 4274 6142 7617 9505
0587 2291 4286 6285 7962 9530
0678 2668 4651 6339 8053 9835
0825 2726 4766 6387 8056 9848
0840 2842 4784 6421 8236 9896
0985 2986 4929 6544 8359
0992 3072 4994 6567 8405

ROSA SERIES Dr No:20
1st Prize Rs.100000/- 719594
2nd Prize Rs.7000/- 00563
3rd Prize Rs.3500/-
08132 33691 35841 38738 43193
45747 62640 72009 87202 96961
4th Prize Rs.200/-
0584 1046 2948 3139 4877
5355 6275 6640 8090 8138
5th Prize Rs.100/-
1027 1645 2694 3490 4058
4943 5042 7552 9321 9832
6th Prize Rs.50/-
0064 1697 3288 4632 6309 8185
0068 1709 3402 4638 6478 8451
0423 1960 3428 4702 6502 8466
0454 1989 3446 5061 6691 8540
0574 2040 3510 5164 6742 8562
0748 2150 3573 5181 7076 8688
0753 2235 3597 5346 7098 8747
0840 2269 3677 5387 7106 8820
0976 2359 3801 5397 7199 8828
1011 2448 3844 5420 7233 9389
1091 2535 3880 5524 7262 9548
1162 2551 4088 5657 7333 9622
1200 2604 4131 5962 7346 9692
1219 2667 4283 5984 7743 9720
1230 3053 4308 6058 7830 9945
1582 3141 4580 6174 7957
1624 3202 4630 6220 8033

DEAR SERIES Dr No:20
1st Prize Rs.100000/- 539381
2nd Prize Rs.7000/- 37476
3rd Prize Rs.3500/-
05363 42405 53306 63766 64477
68790 71653 83848 97720 97739
4th Prize Rs.200/-
0742 3158 3710 3863 4660
4728 5092 6451 7623 9687
5th Prize Rs.100/-
0605 1635 3400 5437 6030
6174 6673 8544 8769 9894
6th Prize Rs.50/-
0051 1597 3167 4949 6578 8099
0168 1627 3309 5201 6601 8111
0212 1688 3368 5319 6721 8366
0256 1898 3394 5362 6896 8613
0316 1920 3454 5486 7013 8735
0442 1934 3533 5624 7021 8749
0511 2078 3545 5756 7230 9041
0644 2153 3564 5800 7239 9117
0666 2223 3597 5816 7249 9302
0687 2237 3692 5835 7261 9363
0762 2328 3809 5926 7468 9572
0795 2387 3918 6050 7547 9707
0898 2454 4105 6111 7551 9758
0920 2484 4210 6213 7665 9928
0934 2561 4322 6291 7769 9951
0989 2875 4410 6343 7933
1170 2898 4923 6412 8031

THANGAM SERIES Dr No:20
1st Prize Rs.100000/- 146269
2nd Prize Rs.7000/- 26896
3rd Prize Rs.3500/-
01677 02612 10513 13955 47276
67409 77191 78731 79070 86810
4th Prize Rs.200/-
2138 5360 6132 6317 6525
7356 7497 8465 9393 9886
5th Prize Rs.100/-
2963 3086 3250 3803 3878
7476 8197 9039 9091 9975
6th Prize Rs.50/-
0219 2669 3959 4954 6708 8803
0275 2768 3963 4960 6805 8810
0318 2825 4012 4970 6866 9011
0829 2844 4113 5093 7114 9287
0834 2914 4284 5123 7291 9307
1057 3003 4291 5358 7380 9364
1296 3010 4298 5533 7434 9484
1481 3103 4333 5698 7520 9499
1602 3123 4350 5702 7589 9679
1763 3271 4363 5745 7718 9739
1943 3333 4412 5967 7871 9805
2003 3340 4456 6129 7961 9838
2117 3417 4662 6179 7970 9849
2244 3518 4756 6249 8365 9935
2376 3758 4771 6465 8422 9986
2597 3785 4899 6598 8469
2645 3894 4902 6634 8788

THE GOVERNMENT OF BODOLAND
Results of 17/11/2024
M.R.P. ₹.2/-

ABBLE SERIES Dr No:20
1st Prize Rs.100000/- 926458
2nd Prize Rs.7000/- 44222
3rd Prize Rs.3500/-
00220 00953 15814 16254 23496
34897 55872 55980 85500 94339
4th Prize Rs.200/-
2947 3273 4735 6642 7631
8812 9264 9362 9434 9899
5th Prize Rs.100/-
0002 0936 2470 2619 2703
3368 5281 6937 7147 7531
6th Prize Rs.50/-
0623 2428 4461 5509 6632 8126
0742 2480 4463 5658 6675 8147
0868 2505 4520 5676 6691 8256
1094 3139 4591 5728 6761 8525
1158 3246 4632 5799 6878 8846
1165 3314 4660 5805 6921 8928
1219 3376 4697 5826 7106 9045
1283 3389 4707 5978 7107 9081
1389 3516 4903 5994 7351 9219
1495 3545 4928 6002 7605 9240
1995 3676 4947 6191 7624 9411
2029 3835 4975 6273 7700 9499
2081 4104 5030 6279 7716 9629
2170 4165 5218 6374 7764 9747
2179 4191 5285 6489 7826 9819
2244 4301 5307 6597 7914
2286 4441 5361 6624 7968

NALLANERAM SERIES Dr No:20
1st Prize Rs.100000/- 191967
2nd Prize Rs.7000/- 04425
3rd Prize Rs.3500/-
06923 18206 24890 38733 39821
47668 60902 66241 69655 94608
4th Prize Rs.200/-
0927 1529 2560 3252 3320
3460 4101 6504 7717 8170
5th Prize Rs.100/-
0824 1443 2583 4614 4623
5010 5047 6745 8744 9382
6th Prize Rs.50/-
0252 1850 4376 5948 7020 8366
0319 2343 4438 6066 7048 8427
0328 2507 4440 6140 7159 8519
0444 2531 4562 6158 7217 8539
0567 2545 4570 6428 7314 8545
0590 2669 4655 6445 7491 8624
0628 2702 4746 6472 7590 8814
0647 2721 5092 6497 7767 9242
0689 2773 5124 6541 7806 9497
0867 2793 5230 6547 7908 9623
1036 2853 5310 6599 7978 9882
1183 2952 5353 6639 8057 9885
1196 3171 5583 6642 8076 9910
1206 3462 5652 6728 8146 9911
1274 3820 5666 6764 8258 9967
1713 3829 5842 6858 8275
1739 3983 5906 7002 8307

KUMARAN SERIES Dr No:20
1st Prize Rs.100000/- 638150
2nd Prize Rs.7000/- 26176
3rd Prize Rs.3500/-
06179 15839 19153 20867 27888
36807 40690 57000 63554 86860
4th Prize Rs.200/-
0026 2016 2128 2377 2618
5670 6122 7249 7941 9702
5th Prize Rs.100/-
0123 0477 0536 1299 3753
5120 5625 6855 7460 9712
6th Prize Rs.50/-
0406 2186 3934 5713 6684 8254
0545 2275 3961 5748 6704 8516
0611 2432 4165 5840 6772 8691
0635 2528 4222 5874 6901 8735
0654 2662 4245 5933 6950 8763
0805 2696 4407 6047 6956 9070
0813 2782 4501 6153 7164 9127
0917 2938 4579 6177 7187 9182
1072 3171 4603 6334 7396 9439
1177 3250 4738 6420 7421 9443
1285 3335 4879 6522 7535 9725
1310 3340 5144 6562 7716 9729
1347 3444 5259 6607 7774 9795
1659 3491 5385 6613 7797 9859
1671 3525 5422 6644 7928 9915
1883 3679 5693 6658 8045
1902 3821 5710 6670 8218

VISHNU SERIES Dr No:20
1st Prize Rs.100000/- 772217
2nd Prize Rs.7000/- 62326
3rd Prize Rs.3500/-
00850 01717 07779 32915 41354
47960 74571 77886 81148 95156
4th Prize Rs.200/-
1056 1295 2050 3894 5365
6541 6639 7876 9384 9477
5th Prize Rs.100/-
1165 2597 3414 3553 3660
4034 5177 5855 6145 6448
6th Prize Rs.50/-
0018 1832 3374 5062 6959 8581
0151 1853 3515 5076 6986 8690
0268 1886 3538 5228 7066 8755
0296 2066 3664 5399 7257 8862
0355 2100 3775 5556 7325 8868
0421 2157 3830 5676 7391 8872
0438 2181 3862 5810 7396 9286
0453 2359 3871 6353 7672 9453
0467 2413 3954 6496 7731 9460
0873 2586 4185 6678 7799 9473
1050 2613 4351 6684 7983 9601
1079 2636 4418 6714 8032 9630
1191 2675 4503 6753 8081 9650
1609 2863 4556 6810 8214 9661
1616 2869 4745 6872 8245 9820
1669 2937 4817 6915 8267
1808 3224 4976 6923 8538

SWARNALAXMI SERIES Dr No:20
1st Prize Rs.100000/- 258783
2nd Prize Rs.7000/- 82861
3rd Prize Rs.3500/-
14552 25375 36255 47182 47553
69347 69653 71525 82426 93235
4th Prize Rs.200/-
0135 1626 4102 4513 4604
6103 6153 6167 7990 9386
5th Prize Rs.100/-
0261 0530 1720 3469 5621
6199 7864 8521 8575 9016
6th Prize Rs.50/-
0092 1162 3619 4806 6373 8029
0109 1214 3759 5025 6389 8228
0195 1225 3772 5070 6398 8462
0340 1332 3809 5088 6657 8612
0389 1909 3897 5465 6690 8726
0400 2081 3943 5503 6731 8873
0408 2167 4162 5536 6746 9125
0411 2277 4218 5612 7240 9323
0449 2309 4242 5850 7318 9338
0469 2342 4297 5877 7557 9388
0551 2510 4305 5913 7581 9432
0562 2598 4367 5957 7650 9503
0624 2714 4560 6015 7717 9722
0942 3091 4610 6037 7776 9758
0955 3109 4729 6191 7823 9793
0984 3498 4730 6279 7946
1120 3604 4781 6363 7972

LION SERIES Dr No:20
1st Prize Rs.100000/- 135822
2nd Prize Rs.7000/- 92792
3rd Prize Rs.3500/-
13258 13815 24819 35191 46468
57631 68262 68691 79421 81575
4th Prize Rs.200/-
3320 3422 3669 3750 4007
5206 6192 6323 7628 9314
5th Prize Rs.100/-
0517 0620 0984 1027 2047
4873 5450 5615 6815 7743
6th Prize Rs.50/-
0010 2026 3600 5810 6941 8170
0077 2030 3629 5990 7008 8667
0174 2463 3682 5997 7073 8697
0196 2493 3728 6134 7117 8875
0516 2541 3866 6185 7187 8888
0528 2618 4037 6340 7258 8975
0532 2732 4229 6376 7336 9053
0585 2784 4304 6416 7516 9236
0666 2850 4462 6440 7650 9246
0820 2943 4906 6444 7675 9286
1249 2996 4914 6512 7700 9569
1266 3029 4922 6584 7727 9590
1294 3224 5015 6615 7744 9601
1307 3334 5155 6798 7878 9787
1316 3471 5163 6849 8004 9841
1819 3541 5378 6921 8096
1878 3561 5488 6924 8120

# ఒంగోలు వద్దఘోర ప్రమాదం

>> గాయాల పాలైన వికాస్‌ను స్థానికులు హుటాహుటీన రిమ్స్‌కు తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మరణించాడు. ప్రమాదం విషయం తెలుసుకున్న తాలూకా సీఐ అజయ్‌కుమార్ సంఘటన స్థలానికి చేరుకుని అక్కడ జరిగిన సంఘటన విషయాలను ఆ ప్రాంత వాసులను అడిగి తెలుసుకున్నారు. డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నారు. మృతదేహాలను పోస్టుమార్టం అనంతరం వారి కుటుంబ సభ్యులకు అప్పగించి కేసు దర్యాప్తు చేపట్టారు.

**కొత్తమాలపల్లిలో విషాదం**

ఈ ప్రమాదంలో మీతి చెందిన వడ్డె అశ్విన్, వికాష్‌లు అన్నదమ్ములు, కొప్పోలు కొత్తమాలపల్లికి చెందిన బాలయ్య, కోటేశ్వరీల సంతానం అయిన ఈ ఇద్దరు చిన్నారులకు గత కొన్ని సంవత్సరాల కిందట తండ్రి బాలయ్య మరణించడంతో తల్లికోటేశ్వరి కూలి పనులకు వెళ్తూ తన బిడ్డలే ప్రపంచంగా బ్రతుకుతుంది. రోడ్డు ప్రమాదంలో ఇద్దరు కుమారులు మరణించడంతో ఆ తల్లి దుఖాన్ని ఆపడం ఎవరి తరం కావడం లేదు. ఎప్పుడు ఆడుతూ పాడుతూ ఆనందంగా గడిపే ఇద్దరు చిన్నారులు మృతి చెందడంతో చుట్టు పక్కల వారిని సైతం కన్నీరుపెట్టిస్తుంది. ఇదే క్రమంలో ఇదే ప్రాంతానికి చెందిన యశ్వంత్ కూడా మరణించడంతో ఆ కుటుంబంలో విషాధ ఛాయలు అలుముకున్నాయి.

యశ్వంత్ తల్లిదండ్రులు బుచ్చిబాబు, పుష్పాంజలి కూలి పనులకు పోయి తన కుమారుడిని ఒంగోలులో చదివించుకుంటున్నారు. యశ్వంత్ ఇంటర్ రెండో సంవత్సరం చదువుతున్నాడు. చేతికి అంది వచ్చిన పిల్లాడు మృతి చెందడంతో వారి తల్లిదండ్రుల మనోవేదన వర్ణణాతీతంగా ఉంది. అక్కడికి వచ్చిన చూపరులను కంటతడి పెట్టిస్తుంది. తమ ప్రాంతానికి చెందిన మాలపల్లె అంతా విషాధఛాయలు అలుముకున్నాయి. తమ ప్రాంతానికి చెందిన ముగ్గురు చిన్నారులు మృతి చెందడంతో స్థానికులు జీర్ణించుకోలేకపోతున్నారు.

# రాజకీయ వ్యాఖ్యలకు చెక్!

>> పవిత్రతను కాపాడ తామని, ఇక్కడ గోవింద నామస్మరణ తప్ప మరో పదం వినిపించకూడదని స్పష్టంగా ఆదేశించారు. ఇప్పుడు తాజాగా తిరుమల తిరుపతి దేవస్థానం నూతన ధర్మకర్తలమండలి ఛైర్మన్‌గా దేవునిపై ఎంతో విశ్వాసమున్న భక్తుడు బొల్లినేని రాజగోపాల్‌నాయుడు(బిఆర్‌నాయుడు)బాధ్యతలు చేపట్టారు. ఆయన నేతృత్వంలోని ధర్మకర్తలమండలి సభ్యులు కూడా దాదాపు దేవునిపై భక్తివిశ్వాసాలు కలిగిఉన్నవారే ఉండటంతో తిరుమల పవిత్రతకు ప్రాధాన్యతనివ్వనున్నారు. ఇందులో భాగంగా సోమవారం(నేడు) తిరుమలలో జరిగే తొలి ధర్మకర్తలమండలి సమావేశంలో తిరుమల ఆలయ పవిత్రతను కాపాడటంలో భాగంగా కొండపై రాజకీయాలు మాట్లాడకూడదనే నిబంధనలు అమలుచేసే దిశగా చర్చించి నిర్ణయం వెలువడించనున్నారు.

**రాజకీయవ్యాఖ్యలు చేస్తే కేసు నమోదు:**

దేవుని దర్శనానికి వచ్చి ఆయన సన్నిధిలో రాజకీయాలు మాట్లాడకూడదనే నిబంధనను కూటమి ప్రభుత్వం అమలుచేసే దిశగా టిటిడి ధర్మకర్తలమండలికి సూచనలు చేసింది. అంతేగాక ఏ పార్టీకి చెందిన నేతలైనా, ప్రజాప్రతినిధులైనా రాజకీయ వ్యాఖ్యలు చేస్తే కేసు నమోదు చేసేందుకు కూడా కీలకంగా ఆదేశాలు వెలువడించే దిశగా నేటి సమావేశంలో నిర్ణయం తీసుకోనున్నారు. రాజకీయ నేతలు, ప్రజాప్రతినిధులు దేవుని సన్నిధిలో ప్రశాంతంగా భక్తితో వ్యవహరించాల్సింది పోయి రాజకీయాలు గురించి వ్యాఖ్యలు చేస్తున్నా టిటిడి అధికారులు కూడా చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారు. అయితే తాజా నూతన ధర్మకర్తలమండలి రాజకీయ వ్యాఖ్యలు చేయకుండా చూడటమేగాక ఎవరైనా ఏ పార్టీకి చెందిన నేతలైనా రాజకీయాలు గురించి మాట్లాడితే ,కొండ దిగడానికి ముందే కేసులు పెట్టాలని ఆలోచన చేస్తోంది. ఇప్పటికే ఈ కోణంలో మంత్రులు, ఎమ్మెల్యేలకు కూటమి పార్టీలు స్పష్టమైన సమాచారం తెలియజేసినట్లు తెలుస్తోంది. ఈ విషయాన్ని టిటిడి అధికార వర్గాలు కూడా ధృవీకరిస్తున్నాయి. పవిత్ర పుణ్యక్షేత్రం తిరుమలకు వచ్చి దేవదేవుడిని దర్శించుకునే భక్తులు అంతే పవిత్రంగా భక్తితో కొండ దిగాలిగానీ రాజకీయాలు మాట్లాడటం మంచిదికాదనే సూచన చేస్తున్నారు. ముఖ్యంగా విఐపి బ్రేక్ దర్శనాలకు వస్తున్న ప్రజాప్రతినిధులు, ఎమ్మెల్యేలు,ఎంఎల్‌సిలు ఇప్పుడు రాజకీయ వ్యాఖ్యలు చేయకుండా దూరంగా ఉండాలనేది నేడు జరిగే టిటిడి బోర్డు సమావేశంలో నిర్ణయం తీసుకుని వెలువడించనున్నారు. మొత్తానికి తిరుమలలో రాజకీయ వ్యాఖ్యలు చేస్తే కేసులు తప్పవనేది స్పష్టమవుతోంది. ఇదిలా ఉండగా రాష్ట్రంలోని ఎమ్మెల్యేలు, మంత్రులు సిఫార్సులేఖలపై విఐపి బ్రేక్ దర్శనాలు కోటా, సుపథం కోటా టిక్కెట్లు దర్శనాలు ఖరారుచేసి ఆమోదించనున్నారు. ఇప్పటికే టిటిడి ధర్మకర్తలమండలిలో సభ్యుల దర్శనాల కోటాను ఆమోదించి ఆ దిశగా దర్శనాలు కేటాయిస్తున్న విషయం విదితమే. ప్రతిరోజూ సోమవారం నుండి గురువారం వరకు ఒక్కో బోర్డు సభ్యునికి 20 విఐపి బ్రేక్ దర్శనాల టిక్కెట్లు, 300 రూపాయలు సుపథం దర్శనాలు 20 టిక్కెట్లు, వారంలో సుప్రభాతం 4 టిక్కెట్లు, కల్యాణోత్సవం వారంలో 4టిక్కెట్లు, తోమాల,అర్చన సేవలు వారంలో 2 టిక్కెట్లు ఇలా కేటాయించేలా ఉత్తర్వులు జారీచేశారు. ప్రతి నాలుగునెలలకోసారి రెండు అభిషేక సేవ టిక్కెట్లు కూడా మంజూరుచేసేలా నిర్ణయం తీసుకున్నారు.

## వాయు కాలుష్యం

>> ఉందని, ఇతర అనారోగ్యసమస్యలు రావచ్చని నిపుణులు సూచిస్తున్నారు. దేశ రాజధానిలో వాయుకాలుష్య తీవ్రత ఇలాగే పెరిగితే అత్యవసరం కానినిర్మాణాలు కూల్చివేతలపై నిషేధం ఉంటుందని అధికారులు పేర్కొన్నారు. మరోవైపు ఢిల్లీలోని నోయిడా, గురుగ్రామ్, ఘజియాబాద్, ఫరీదాబాద్‌లలో వరుసగా వాయునాణ్యతాసూచీ 308,307, 372, 260గా నమోదు చేసారు.

## వారం - వర్జ్యం

తేది : 18-11-2024, సోమవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
కార్తీకమాసం, దక్షిణాయనం,
శరదృతువు, కృష్ణపక్షం,
తదియ సా.6.56
మృగశిర మ.3.48
వర్జ్యం : రా.11.53-1.26
దు.మ.12.24-1.09, 2) మ.2.39-3.24
శుభసమయం: ఉ.5.30-6.00, సా.5.30-6.30
రాహుకాలం - ఉ.7.30-9.00

## వార్తాఫలం

**మేషం :** ఆర్థికంగా బలం చేకూరుతుంది. ముఖ్యమైన కార్యక్రమాలు సకాలంలో పూర్తిచేస్తారు.

**వృషభం :** సంతానంనకు నూతన విద్య, ఉద్యోగావకాశాలు పొందుతారు. వృత్తి, వ్యాపారాలు విస్తరిస్తారు.

**మిథునం:** ఉద్యోగులు ఊహించని ప్రమోషన్లు పొందుతారు. పట్టింది బంగారంగా వుంటుంది.

**కర్కాటకం :** భూ, గృహ యోగాలు పొందుతారు. శ్రమకు తగ్గ ఫలితం పొందుతారు. ప్రయాణాలు.

**సింహం:** పారిశ్రామిక, రాజకీయ వర్గాల వారు విదేశీ పర్యటనలు పొందుతారు. వివాదాలకు దూరంగా వుండండి.

**కన్య :** ఉద్యోగాలలో ఎదురైన అదనపు బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహిస్తారు. ఆకస్మిక ధనలాభం.

**తుల :** ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న అవకాశాలు పొందుతారు. కాంట్రాక్టులు లాభిస్తాయి.

**వృశ్చికం:** పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు. మానసిక ప్రశాంతత పొందుతారు.

**ధనుస్సు:** ఋణ బాధల నుండి బయటపడతారు. సంఘంలో గౌరవం పొందుతారు. వస్తులాభం.

**మకరం:** ముఖ్యమైన పనులలో అవాంతరాలు ఎదురై చికాకులు కలిగిస్తాయి. ప్రముఖులతో పరిచయాలు.

**కుంభం:** అదనపు బాధ్యతలు మీద పడతాయి. విలువైన వస్తు, వస్త్రా అభరణాలు కొనుగోలు చేసారు.

**మీనం :** ఆర్థిక పరిస్థితి సంతృప్తికరంగా వుంటుంది. ఆరోగ్యం మెరుగు పడుతుంది. వాహనసౌఖ్యం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# మంచినీటి ప్రాజెక్టుల పనులకు మళ్లీ టెండర్లు

## ప్రభుత్వం నిర్ణయం

**విజయవాడ నవంబరు 17 ప్రభాతవార్త ప్రతినిధి:** పట్టణాల్లో మంచినీటి సరఫరా వ్యవస్థను మెరుగుపర్చేందుకు ఏషియన్ ఇన్‌ఫ్రాక్టర్ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకు రుణంతో చేపట్టిన పనులను తిరిగి ప్రారంభించేందుకు సీఎం చంద్రబాబు ఆదేశాలు మేరకు సంబంధిత శాఖ చర్యలు చేపట్టింది.గత ప్రభుత్వంలో అసంపూర్తి చేసిన పనులను రద్దుచేసిన వాటికి మళ్లీ టెండర్లు పిలవాలని నిర్ణయించింది. ఈ ఏడాది జూన్‌తో ముగిసిన ఈ ప్రాజెక్టు గడువు మరో రెండేళ్ల వరకు పొడిగింపునకు బ్యాంకు సూత్రప్రాయంగా అంగీకరించింది. 2014-19 మధ్య టీడీపీ ప్రభుత్వం లక్షలోపు జనాభా ఉన్న 50 పట్టణాల్లో మంచినీటిఇ సమస్య పరిష్కారానికి రూ.5350.62 కోట్లతో ఈ ప్రాజెక్టుకు రూపకల్పన చేసింది. దీనికి రూ.3487.67 కోట్ల రుణం ఇచ్చేందుకు ఏఐబీ ముందుకొచ్చింది. ఇందులో ప్రభుత్వ వాటా రూ.1494.72 కోట్లు, పట్టణ స్థానిక సంస్థల వాటా రూ.362.23 కోట్లుగా నిర్ణయించారు. వైకాంగ్రెస్ ప్రభుత్వం మంచితాగునీటి ప్రాజెక్టు పనులకు నిదులివ్వకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించింది. 2019 ఎన్నికల ముందు ప్రారంభించిన 17 ప్రాజెక్టుల్లో 2024 జూన్ గడువు ముగిసేనాటికి ఒక్క ప్రాజెక్టును కూడా పూర్తిచేయలేకపోయింది. గత ఐదేళ్లలో చేసిన రూ.597.50 కోట్ల ఖర్చుపై ఏఐబీ తన వాటాగా రూ.333.76 కోట్లు విడుదల చేసింది. రాష్ట్ర ప్రభుత్వ తన వాటాగా రూ.142.91 కోట్లు కేటాయించింది. ఇందులో రూ.60.20 కోట్లే సింగిల్ నోడల్ ఎకౌంట్‌కు జమయ్యాయి. మిగతా రూ.82.71 కోట్లు జమ చేయలేదు. కాంట్రాక్టర్లు రూ.191.90 కోట్ల మేర బిల్లులను బకాయి పెట్టింది. గత ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణి కారణంగా పనులు అసం పూర్తిగా నిలిచిపోయి, రిజర్వాయిర్లు, సంపులు అలంకారప్రాయంగా మారాయనే ఆరోపణలు న్నాయి. పలుచోట్ల పైపులైన్లు దెబ్బతిన్నాయి. కూటమి ప్రభుత్వం అసంపూర్తి పనులను రద్దు చేసి తాజా అంచనాలతో కొత్తగా టెండర్లు పిలవనుంది. దీనికి అనుగుణంగా గత మూడు నెలల్లో పెండింగ్ బిల్లులు రూ.125 కోట్ల వరకు చెల్లించింది. ఏఐబీ వాటా నిధులు ముందుగా విడుదల చేసేలా రాష్ట్ర ప్రభుత్వం బ్యాంకుతో సంప్రదింపులు చేస్తోంది. గత ప్రభుత్వం రాష్ట్ర వాటా నిధులు సరిగా ఇవ్వకపోగా బ్యాంకు విడుదల చేసిన నిధులనూ ఇతర అవసరాలకు మళ్లించింది. దీంతో రాష్ట్ర ప్రభుత్వ వాటా నిధులను ఖర్చు చేశాకే తమ వాటా నిధులు విడుదల చేస్తామని బ్యాంకు షరతు పెట్టింది. రాష్ట్రవాటా నిధులు సమకూర్చేందుకు ఇతర బ్యాంకుల నుంచి రుణం తీసుకునే విషయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తోంది.ప్రతిపాదిత 20 ప్రాజెక్టుల పనులు పూర్తి చేయాలంటే రాష్ట్ర వాటాగా రూ.1350 కోట్ల వరకు సమకూర్చాల్సి ఉంటుంది.

# వైఎస్సార్సీపై కూటమి ప్రభుత్వం తప్పుడు ఆరోపణలు

## మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి

**హైదరాబాద్, నవంబరు 17, ప్రభాత వార్త:** ఉద్యోగుల సొమ్ము ఇతర అవసరాలకు వినియో గించారని కూటమి ప్రభుత్వం తప్పుడు ఆరోపణలు చేస్తోందని మాజీ ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి అన్నారు. అప్పుల లెక్క విషయంలో గతప్రభుత్వంపై టీడీపీ నేతలు చేస్తున్న ఆరోపణలపై ఆయన హైదరాబాద్ సోమజిగూడా ప్రెస్ క్లబ్ లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బుగ్గన టీడీపీ హయాంలో పబ్లిక్ అకౌంట్లోని రూ.57,378 కోట్లు ఇతర పర్పస్లకు వాడారని, వైయస్ఆర్సీపీ హయాంలో ప్రభుత్వ అవసరాలకు వినియోగించిన పబ్లిక్ అకౌంట్ నిధులు రూ.655 కోట్లు మాత్రమేనని బుగ్గన వెల్లడించారు. గ్యారెంటీలు, కార్పొరేషన్ అప్పుల విషయంలోనూ టీడీపీ దుష్ప్రచారమే చేస్తోందని బుగ్గన మండిపడ్డారు. టీడీపీహయాంలో ఏటా అప్పుల వృద్ధి రేటు 22.63 శాతం ఉందని, అదే వైసీపీ ప్రభుత్వ హయాంలో ఏటా అప్పుల వృద్ధిరేటు 13.57 శాతం మాత్రమేనని స్పష్టం చేశారు.వైయస్ జగన్ ప్రభుత్వంలో సంక్షేమ పథకాలన్నీ డీబీటీ ద్వారానే ఇచ్చామని తెలిపారు.ప్రభుత్వం ఎంత ఖర్చు చేసిందో అకౌంట్లో ఉందని, ఎవరికి ఇచ్చా మో బ్యాంక్ రికార్డ్స్ ఉందన్నారు. ఇక ఇందులో స్కామ్ అవకాశమే లేదన్నారు. అప్పుల లెక్కల విషయంలో కూటమి ప్రభుత్వం బాగా నటి స్తోందని రాజేంద్రనాథ్ రెడ్డి విమర్శించారు. బ్యాంక్ అప్పు, ప్రభుత్వం ఇవ్వాల్సింది రెండు అప్పులు డబుల్ ఎంట్రీ చేసి లెక్కలు ఎక్కువ చెబుతున్నారని మండిపడ్డారు. రిజర్వ్ బ్యాంకు నుండి తీసుకున్న ఓపెన్ మార్కెట్ బారోయింగ్లో కూడా ప్రభుత్వం కంటే తక్కువ వడ్డీకే రుణాలు తెచ్చామని బుగ్గన పేర్కొన్నారు.

# పిఎఫ్ ఖాతాల ప్రారంభానికి మున్సిపల్ ఉపాధ్యాయులకు అనుమతి

## అనుమతిచ్చిన ఆర్థిక శాఖ, మున్సిపల్ కమిషనర్లకు ఉత్తర్వులు

**విజయవాడ,నవంబరు 17,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రప్రభుత్వం మున్సిపల్ ఉపాధ్యాయులకు పిఎఫ్ ఖాతాలు ప్రారంభించేందుకు అనుమతి ఇచ్చింది. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులను ఆర్థిక శాఖ ఇటీవల విడుదల చేసింది. పిడి ఖాతాలు ప్రారంభించాలని మున్సిపల్ కమిషనర్లకు ఉత్తర్వులు జారీ చేసింది. అయితే ఈ ఖాతాలకు వడ్డీ చెల్లిస్తుందా? లేదా? అనే స్పష్టత ఇవ్వలేదు. ఈ అంశంపై స్పష్టత ఇవ్వాల్సి ఉంది. మున్సిపల్ ఉపాధ్యాయులకు ఇప్పటి వరకు పిఎఫ్ ఖాతాలు లేవు. వీటిని ప్రారంభించాలని ఏళ్లతరబడి కోరుతున్నారు. మున్సిపల్ ఉపాధ్యాయుల సర్వీస్‌ను విద్యా శాఖలో కలుపుతూ 2022 జూన్‌లో ప్రభుత్వం 84వ నెంబర్ జిఓను విడుదల చేసింది. ఆ సమయంలో ప్రభుత్వ, జిల్లా పరిషత్ ఉపాధ్యాయులకు ఉండే సౌకర్యాలు కల్పిస్తామని విద్యాశాఖ హామీ ఇచ్చింది. దీంతో ఏళ్ల తరబడి ఉపాధ్యాయులు ఎదురుచూస్తున్నారు. మున్సి పల్ ఉపాధ్యాయుల పిఎఫ్‌పై కదలిక రావడం పట్ల యుటిఎఫ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎన్ వెంకటేశ్వర్లు, కెఎస్ఎస్ ప్రసాద్ శనివారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. మున్సిపల్ ఉపాధ్యాయులను విద్యాశాఖలో విలీనంచేసే సమయంలో పిఎఫ్, బదిలీలు, ప్రమో షన్లు, అప్‌గ్రేడేషన్ చేస్తామని విద్యాశాఖ హామీ ఇచ్చిందని తెలిపారు. వీటికోసం దశల వారీగా పిడిఎఫ్, యుటిఎఫ్ పోరాటం చేశా యని, ఫలితంగా ఉపాధ్యాయుల ప్రమోషన్ షెడ్యూల్ ఇప్పటికే వచ్చిందని తెలిపారు. భవిష్యత్తులో ఉపాధ్యాయుల వ్యక్తిగత ఖాతాలు తెరిచేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఇప్పటికైనా పిఎఫ్‌పై కదలిక తీసుకొచ్చిన విద్య, ఆర్థిక, మున్సిపల్ శాఖల ఉన్నతాధికారులకు అభినందనలు తెలిపారు. మున్సిపల్ ఉపాధ్యా యుల పిఎఫ్ ఖాతాల అనుమతిపై ఎపిటిఎఫ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సివి ప్రసాద్, రాధాకృష్ణ హర్షం వ్యక్తం చేశారు.

# పోలవరం ఎత్తు తగ్గించేందుకు కేంద్రం కుట్రలు

## సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

**విజయవాడ,నవంబరు 17,ప్రభాతవార్తప్రతినిధి:** ఇరిగేషన్ ప్రాజెక్టుల విషయంలో ఏపీకి తీరని అన్యాయం జరగబోతుందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ అన్నారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఒకవైపు నదుల అనుసంధానం గురించి మాట్లాడుతుంటే... మరోవైపు పోలవరం ప్రాజెక్టు ఎత్తు తగ్గించే ప్రయత్నాలు కేంద్ర ప్రభుత్వం చేస్తుందని ఆరోపించారు.ఎత్తు తగ్గిస్తే ఆ ప్రాజెక్టు ప్రయోజనాలు దెబ్బతింటాయని అన్నారు. పోలవరం ఎత్తు తగ్గిస్తే రూ.25 వేల కోట్లు కేంద్రానికి ఆదా అవుతుందని తెలిపారు. ఎడుమ కాల్వ సామర్థ్యాన్ని తగ్గిస్తున్నారని, నిధులు ఆదా చేసుకోవడానికి కేంద్ర ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుందని రామకృష్ణ మండిపడ్డారు. సీఎం చంద్రబాబు ఈ అంశంపై క్లారిటీ ఇవ్వడం లేదని, కేంద్రం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కృష్ణా ట్రైబ్యునల్ మొదటి కేటాయింపులు చేసిందన్నారు. విభజన చట్టానికి వ్యతిరేకంగా కేటాయింపులు తగ్గించాలని చూస్తున్నారని మండిపడ్డారు. ఈ విషయంపైన అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహించాలని కోరారు. పారదర్శకంగా చర్చ జరగాలని సూచించారు. ప్రాజెక్టులపై, నీటి కేటాయింపులపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పేద ప్రజల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని ముఖ్యమంత్రి చంద్రబాబు మంచి నిర్ణయం తీసుకుంటారని ఆశిస్తున్నామని రామకృష్ణ అన్నారు.నవంబర్ 18వ తేదీన నగరాల్లో 2 సెంట్లు, గ్రామాల్లో 3 సెంట్లు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని సీఎం చంద్రబాబుకు వినతి పత్రాలు ఇస్తామన్నారు. వారం రోజుల పాటు ఈ కార్యక్రమాన్ని చేపడతామని చెప్పారు. ఎన్నికల సమయంలో ప్రజలపై భారాలు వేయబోమని చెప్పారని.. కానీ ఇప్పుడు విద్యుత్ చార్జీల భారాన్ని ప్రజలపై మోపేందుకు సిద్ధమయ్యారని



అన్నారు. ఏపీ అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నందున 19వ తేదీ నుంచి విద్యుత్ చార్జీల ధరలు తగ్గించాలని నిరసనలు చేపడతామని హెచ్చరించారు. నిత్యావసరాల ధరలు తగ్గించడంలో పౌర సరఫరాలశాఖ మంత్రి విఫలమయ్యారని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు మాటలు ఖాతరు చేసే వారే లేరని అన్నారు. డిసెంబర్ నుంచి ధరలపై ఉద్యమాలు చేపడతామని సీపీఐ రామకృష్ణ హెచ్చరించారు.

# ప్రజల్ని చైతన్యపరిచే ఉత్తమ సాహిత్యం రావాలి

## సాహితీవేత్త మొండెపు ప్రసాద్




ఎక్స్‌రే జాతీయ స్థాయి ప్రధాన అవార్డు గ్రహీతను సత్కరిస్తున్న సాహితీవేత్త మొండెపు ప్రసాద్,జిల్లా సెషన్స్ జడ్జి డాక్టర్ మంగారి రాజేందర్(జింబో) తదితరులు

**విజయవాడ,నవంబరు 17,ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రజల్ని నిద్రావస్థ నుండి మేల్కొలిపి చైతన్య పరిచే రచనలు రావాలని, అవి ఉత్తమ సాహిత్యంగా ప్రజల మనస్సుల్లో చిరస్థాయిగా నిలుస్తాయని ప్రముఖ సాహితీవేత్త మొండెపు ప్రసాద్ అన్నారు. ఆదివారం ఉదయం ఎక్స్ రే సాహిత్య సాంస్కృతిక సేవా సంస్థ ఆద్వర్యంలో ఎక్స్ రే సాహిత్య మాసపత్రిక జాతీయ స్థాయి లో నిర్వహించిన కవితల పోటీ విజేతలకు అవార్డుల బహుకరణ సభ విజయవాడ బుక్ ఫెస్టివల్ సొసైటిహాల్ లో జరిగింది. ఈ సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన మొండెపు ప్రసాద్ ప్రసంగం కొనసాగిస్తూ కవి సమాజాన్ని అధ్యయనం చేయాలని సూచించారు. కాలక్షేపం కోసం కవిత్వం కాదు, జీవితపు లోతుల్ని తెల్పేదిగా కవిత్వం ఉండాలని ప్రసాద్ అన్నారు. సాహితీ అతిథి, న్యాయనిర్ణేత, జిల్లా సెషన్స్ జడ్జి డాక్టర్ మంగారి రాజేందర్(జింబో) ప్రసంగిస్తూ కవికి అధ్యయనం కావాలని, అధ్యయనం ద్వారా మంచి సాహితీ సృజన జరుగుతుంది అన్నారు. కవితల పోటీల్లో ప్రధాన అవార్డు విజేతగా 12 వేల నగదు, శాలువా, జ్ఞాపిక తో కరీంనగర్ కు చెందిన నామని సుజనా దేవి ని సత్కరించారు. ఉత్తమ కవితా అవార్డు గ్రహీతలుగా కోరాడ అప్పలరాజు(అనకాపల్లి), చొక్కర తాతారావు(విశాఖపట్నం), ఎన్ లహరి, రాధశ్రీ(హైదరాబాదు), రేపాక రఘునందన్(తిరువూరు), వెంకు సనాతని(బాపట్ల), పొత్తూరి సీతారామారాజు (కాకినాడ), కమలేష్ (శంకరపల్లి, రంగారెడ్డి జిల్లా), రమాదేవి(స్టేషన్ ఘనాపూర్), జగన్నాధం రామ మోహన్( కొత్తూరు, నెల్లూరు) లను ఘనంగా సత్కరించి నగదు, జ్ఞాపిక, శాలువాతో సత్కరించారు. విజేతలు వారి కవిత చదివి, స్పందన తెలియజేసారు. ఈ సందర్భంగా విజేతల కవితలతో ప్రత్యేక సంచికను శ్రీశ్రీ సాహిత్యానిధి కన్వీనర్ సింగంపల్లి అశోక్ కుమార్ ఆవిష్కరించారు. సభకు అధ్యక్షత వహించిన ఎక్స్ రే మాస పత్రిక సంపాదకులు మాట్లాడుతూ ప్రజల్లో అక్షరజ్ఞానం పెరిగితేనే అన్యాయాలను, అక్రమాలను ఎదిరించేశక్తి వస్తుందని అన్నారు. సుధీర్ సంస్థల అధినేత నూకల వెంకట సాంబశివరావు తెలుగు భాష అభ్యున్నతికి అందరూ కృషిచేయాలన్నారు. ప్రముఖ వైద్యురాలు సి హెచ్ దుర్గారాణి కవుల కృషిని అభినందించారు. సాహితీ పోషకులు పలువురిని సత్కరించారు. సంస్థ ఉపాధ్యక్షులు కందికొండ రవికిరణ్ కవులను పరిచయం చేయగా, ప్రధాన కార్యదర్శి బోడి ఆంజనేయ రాజు స్వాగతం, కోశాధికారి చామర్తి వెంకట సుబ్బయ్య వందన సమర్పణ పలికారు.పొత్తూరి సీతారామారావు, బి వసం త కుమార్,కొండాయగుంట రాము, కొల్లా జయశ్రీ, కనకవల్లి,సామినేని శైలజ,డి శ్రీవల్లి పాల్గొన్నారు. పలువురు సాహతీ ప్రముఖులు పాల్గొన్నారు.

# కొండబిట్రగుంటలో 4.48కోట్లతో పలు అభివృద్ధి పనులకు శృంగేరి పీఠాధిపతిచే శంకుస్థాపన

**బిట్రగుంట,(నెల్లూరు) నవంబరు17,ప్రభాతవార్త :** బోగోలు మండలం కొండబిట్రగుంటలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ప్రసన్నవేంకటేశ్వరస్వామి దేవస్థానంలో ఆదివారం కర్నాటక రాష్ట్రానికి చెందిన శృంగేరి శారద పీఠ జగద్ గురువులు శ్రీశ్రీశ్రీ విధుశేఖర భారతి మహాస్వామివారిచే 4కోట్ల48 లక్షల రూపాయలతో వివిధ అభివృద్ధి పనులకు రాష్ట్ర దేవాదాయ శాఖామంత్రి ఆనం రామ నారాయణరెడ్డి,నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కావలి శాసనసభ్యుడు దగ్గుమాటి వెంకటకృష్ణారెడ్డి,టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి మాజీ ఎంఎల్‌సి బీదా రవి చంద్ర సమక్షంలో శంకుస్తాపనచేశారు. ఆలయంలో 2.60కోట్లతో ఆలయ గాలిగోపురం 1.65కోట్లతో ఆలయ మహాప్రాకారం 23లక్షలతో రధశాల నిర్మాణ పనులకు ఈ సందర్బంగ శిలాఫలకాలని వారు ఆవిష్కరించారు.భక్తుల గోవిందనామస్మరణలు వేదపండితుల వేద మంత్రోశ్చరణలు మంగళకర మేళతాళాలతో ఈ కార్యక్రమం జరిగింది.ఈ సందర్బంగ విధుశేఖర బారతి మహాస్వామి మాట్లాడుతు సనాతన ధర్మ,ప్రాచీన దేవాలయాల సంరక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వంచేస్తున్న కృషిని ఆయన ప్రశంశించారు.తన జిల్లా విజయయాత్రలో భాగంగ ప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయాన్ని దర్శించుకొని ఆయల అభివృద్ధికార్యక్రమాలకు శంకుస్థాపనలు చేయడం చాలా సంతోషంగ వుందన్నారు.ఈప్రాంతంలో రానున్నరోజుల్లో ఈదేవస్థానం మరింత అభివృద్ధిచెంది భక్తుల కోర్కెలుతీర్చే శ్రీప్రసన్నుడి ఆశీస్సులు అందరికి అందేల వుండాలని తీను ఆకాంక్షిస్తున్నట్లు



పేర్కొన్నారు.దేవాలయాల పరిరక్షణఅందరి భాద్యతని అది గుర్తెరిగి వాటిని సంరక్షించుకున్నప్పుడే హిందుమతం విరాజిల్లుతుందన్నారు.తొలుత ఆలయానికి విచ్చేసిన శృంగేరి శారదాపీఠం జగద్‌గురువులు విజయశేఖర భారతి మహాస్వామికి,దేవాదయ శాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డికి దేవస్థాన అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు అంతకు ముందు దేవస్తానంచుట్టు గోవింద నామస్మరణతో గిరి ప్రదక్షణ కార్యక్రమం నిర్వహించారు.జగద్‌గురువు శృగేరి పీఠదిపతి విజయశేఖర మహాస్వామి ఈ సందర్బంగ శారదాపీఠం నుండి తనవంతు దేవస్థానానికి లక్ష రూపాయలు విరాళాన్ని అందజేశారు. ఈకార్యక్రమంలో కావలి నియోజకవర్గంలోని టిడిపి నేతలు,భక్తులు అధికసంఖ్యలో హాజరై జగద్‌గురువు విజయశేఖర మహాస్వామివారి ఆశీస్సులుపొందడంతోపాటు ఆయన ప్రవచనాలనుకూడ ఆలకించి తమజన్మ ధన్యమైందని వారు భావించారు.కాగ ఆదివారం ఉదయం కావలి శాసనసభ్యులు దగ్గుమాటి వెంకటకృష్ణారెడ్డి దేవస్థానాన్ని తొలిసారిగా ఎంఎల్ఏ హోదాలో గేలు పొందిన అనంతరం సందర్శించి శంకుస్థాపన ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షించారు.

# ముంబై హైకోర్టు తీర్పుతో రైల్వే ఎన్నికలలో ట్రాక్ మెయింటెనర్ యూనియన్

## 25వేల ఓట్ల చీలికతో ఫలితాలు తారుమారు

**గుంతకల్లు రైల్వే,నవంబరు 17,ప్రభాతవార్త:** ముంబై హైకోర్టు న్యాయస్థానం ఇచ్చిన తీర్పుతో భారత రైల్వే కార్మికోద్యమ చరిత్రలో మరో నూతన శకం ఆరంభం కానున్న సంకేతాలు కనిపిస్తున్నాయి. గ్రూడ్-డి,గ్రూప్-సి క్యాడర్‌తో పాటు దాదాపు 35శాతం మంది రైల్వే ట్రాక్ మెయింటెనర్లు(గ్యాంగ్‌మెన్లు) కేటగిరి కార్మికులు తమ న్యాయమైన డిమాండ్ల సాధనకై భుజం..భుజం..కలిపి ఒక్కటిగా ఏర్పడి అఖిల భారత రైల్వే ట్రాక్ మెయింటెనర్ యూనియన్(ఎఐఆర్‌టియు)ను స్థాపించి ప్రస్తుతం రైల్వేలో జరుగుతున్న కార్మిక సంఘాల గుర్తింపు ఎన్నికలలో దేశవ్యాప్తంగా 13రైల్వేజోన్‌లలో పోటీ చేస్తున్నట్లు దక్షిణ మధ్య రైల్వే జోనల్ అధ్యక్షుడు బిఎస్ పాథక్,ప్రధాన కార్యదర్శి అనంత కాంబ్లేలు తెలిపారు. తమది కేటగిరికల్ యూనియన్ అయినప్పటికీ,రైల్వేలోని అన్ని విభాగాలలో పనిచేస్తున్న ప్రతి నాన్ గెజిటెడ్ కార్మికుల సమస్యలను తాము పూర్తి బాధ్యత తీసుకుని ముందుండి పోరాడుతామన్నారు. భారతీయ రైల్వేలో 35శాతం మేర ఉన్న ట్రాక్ మెయింటెనర్ కార్మికులు రైల్వే కార్మిక సంఘాల గుర్తింపు ఎన్నికలలో నిర్ణయాత్మకమైన పాత్రను పోషించనున్నామన్నారు. తెలుగు రాష్ట్రాలలోని దక్షిణ మధ్య రైల్వే జోన్‌లో మొత్తం 78,434 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో 17,682మంది ట్రాక్ మెయింటెనర్లు పనిచేస్తున్నారు. మొత్తం మీద 25వేల పైచిలుకు ఓట్లు చీలితే ఫలితాలను తారుమారు అయ్యే అవకాశం ఉంది. జోన్ పరిధిలోని ప్రధాన డివిజన్‌లైన సికింద్రాబాద్, విజయవాడ,గుంతకల్లు డివిజన్‌లలో ఒక్కో డివిజన్‌లో దాదాపుగా 5వేలమంది ట్రాక్ మెయింటెనర్లు పనిచేస్తున్నారు. వీరితో పాటు సిఅండ్‌డబ్ల్యు విద్యుత్ నిర్వహణ,టిఆర్‌డి, ఎస్అండ్‌టీ,పాయింట్స్‌మెన్ డీజిల్, విద్యుత్ లోకోషెడ్‌లలో పనిచేస్తున్న కార్మికులు,ఆల్ ఇండియా లోకో రన్నింగ్ స్టాఫ్ అసోసియేషన్, ఆల్ ఇండియా గార్డ్స్ కౌన్సిల్,ఆల్ ఇండియా స్టేషన్ మాస్టర్స్ యూనియన్‌లతో పాటు మరి కొన్ని కేటగిరిలకు చెందిన కార్మికులు, సంఘాలు ఎఐఆర్‌టియుకు తమ సంపూర్ణ మద్దతును ఇస్తున్నట్లు ప్రకటించాయి. రైల్వే కార్మిక సంఘాల గుర్తింపు ఎన్నికలలో మొట్టమొదటిసారిగా ఎన్నికలబరిలో దిగిన ట్రాక్ మెయింటెనర్ యూనియన్ ప్రధానంగా నూతన పెన్షన్ పథకాన్ని(ఎన్‌పిఎస్),ఏకీకృత పెన్షన్ పథకా(యూపిఎస్)లను రద్దు చేసి,పాత పెన్షన్ పథకాన్ని పునరుద్దరించాలని డిమాండ్ చేస్తోంది.

# తెలుగు రాష్ట్రాల రైల్వేజోన్‌లో మొత్తం 78,434మంది ఓటర్లు

**తుది జాబితాను ప్రకటించిన ఎన్నికల అధికారులు**

**గుంతకల్లు రైల్వే,నవంబరు 17,ప్రభాతవార్త:** రానున్న డిసెంబరులో తెలుగు రాష్ట్రాల్లో జరగబోయే రైల్వే కార్మిక సంఘాల గుర్తింపు ఎన్నికల ఓటర్ల తుది జాబితాను ఎన్నికల అధికారులు ప్రకటించారు. తెలుగు రాష్ట్రాలలోని దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలో మొత్తం 78,434మంది రైల్వే నాన్ గెజిటెడ్ సిబ్బంది/ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. డిసెంబరు 4,5,6వ తేదీల్లో జరుగనున్న రైల్వే రహస్య బ్యాలెట్ ఎన్నికలు-03,జోన్ పరిధిలో ఓటర్ల తుది జాబితాను ఎన్నికల అధికారులు శనివారం విడుదల చేశారు.

సికింద్రాబాద్ డివి జన్‌లో 20,876మంది ఓటర్లు ఉండగా విజయవాడ డివిజన్‌లో 17,577మంది, గుంతకల్లు డివిజన్‌లో 14,359, హైదరాబాద్ డివిజన్‌లో 6,775, నాందేడ్ డివిజన్‌లో 5,245 మంది, గుంటూరు డివిజన్‌లో 4,497 మంది జోనల్ ప్రధాన కేంద్రమైన రైల్వే నిలయంలో 2,941 మంది, లాలాగూడ వర్క్‌షాపులో 2,829 మంది, గుంటుపల్లి వర్క్‌షాపులో 1,999మంది, తిరుపతి సిఆర్ఎస్ వర్క్‌షాపులో 1,336మంది చొప్పున మొత్తం డివిజన్లు,వర్క్‌షాపులలో కలిపి 78,434మంది రైల్వే సిబ్బంది/ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నట్లు ఎన్నికల అధికారులు తెలిపారు.

# తిరుమల సమాచారం

# దేవుడిచ్చిన అవకాశంగా భావిస్తున్నా

## ఎక్స్‌అఫిషియో సభ్యుడుగా టిటిడి ఇఒ శ్యామలరావు ప్రమాణం



**తిరుమల,నవంబరు17ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి ధర్మకర్తలమండలిలో ఎక్స్ అఫిషియో సభ్యుడుగా సేవలందించే పవిత్రమైన అవకాశం దేవుడిచ్చిన వరంగా భావిస్తున్నట్లు టిటిడి ఇఒ జె.శ్యామల రావు తెలిపారు. ఇప్పటికే కలియు గప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి సన్నిధిలో సేవకుడుగా సేవలందించే భాగ్యంతో బాటు ఇప్పుడు ఈ అదనపు అవకాశం స్వామివారి ఆశీస్సులుగా భావిస్తున్నానన్నారు. టిటిడి దర్మకర్తలమండలిలో ఎక్స్ అఫిషియో సభ్యుడుగా ఆదివారం ఉదయం ఆలయంలోపల రంగనాయకుల మండపంలో ఇఒ శ్యామలరావు చేత అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి ప్రమాణస్వీకారం చేయించారు. అనంతరం అదే హోదాలో ఇఒ శ్యామలరావు దంపతులు శ్రీవారిని దర్శించుకున్నారు. ఆలయ వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. అదనపు ఇఒ వెంకయ్యచౌదరి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ పేష్కార్ రామకృష్ణ స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం ఇఒ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తనకీ అవకాశం కల్పించడం పట్ల ధన్యవాదాలు తెలిఆపరు. గత ఐదు నెలలుగా టిటిడిలో ఎన్నో మంచి కార్యక్రమాలు చేపట్టామని, సామాన్యభక్తులకు సౌకర్యాల కల్పన, అన్నప్రసాదాలు, లడ్డూల నాణ్యత పెంచామన్నారు. భవిష్యత్తులో టిటిడి ధర్మకర్తలమండలి ద్వారా పలు సంక్షేమ కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.

# వైభవోత్సవ మండపంలో వనభోజనం

**తిరుమల,నవంబరు 17ప్రభాతవార్తప్రతినిధి:** కార్తీకమాసంలో కలియుగవైకుంఠం తిరుమలలో ఏడుకొండల వేంకటేశ్వరస్వామి సమక్షంలో కార్తీక వనభోజనం ఆదివారం ఉదయం వైభవోత్సవ మండపంలో వేదోక్తంగా నిర్వహించారు. వనభోజన మహోత్సవం సాధారణంగా పచ్చని చెట్లనడుమ,ఉసిరి చెట్లనడు పార్వేటమండపం అటవీప్రాంతంలో చేపడతారు. అయితే ఈ ఏడాది కూడా వర్షం కారణంగా ఈ కార్యక్రమాన్ని ఆలయానికి ఆగ్నేయభాగంలోని వైభవోత్సవ మండపంలో నిర్వహించారు. ఉదయం శ్రీదేవి భూదేవి సమేత మలయప్పస్వామి ఉత్సవమూర్తులను ఆలయం నుండి ఇక్కడకు వేంచేపుచేసి అర్చకులు ఆగమోక్తంగా, వేదమంత్రాల నడుమ విశేష స్నపనతిరుమంజనం జరిపించారు. అనంతరం ఉత్సవమూర్తులకు ధూపదీపకర్పూర



నివేదనలు, ప్రసాదం సమర్పించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిటిడి ఇఒ జె. శ్యామలరావు దంపతులు, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ పేష్కార్ రామకృష్ణ, విఎస్ఒ సురేంద్ర, అర్చకులు పాల్గొన్నారు.

# 21న ఆన్‌లైన్‌లో ఆర్జితసేవా టిక్కెట్లు

## ఫిబ్రవరి నెల కోటా ఎలక్ట్రానిక్ డిప్, 22న వర్చువల్ ఆర్జితసేవా టిక్కెట్లు

**తిరుమల,నవంబరు 17ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనాలకు సంబంధించి తిరుమల తిరుపతి దేవస్థానం రానున్న 2025 ఫిబ్రవరి నెలకు సంబంధించి ప్రత్యేక ప్రవేశ దర్శనాలు, ఆర్జితసేవలకు సంబంధించిన టిక్కెట్లను ఆన్‌లైన్‌లో విడుదల చేస్తోంది. ఆర్జిత సేవా టిక్కెట్లు ఎలక్ట్రానిక్ డిప్‌లో 21వతేదీ గురువారం ఉదయం 10గంటలకు విడుదల చేస్తుండగా 23వతేదీ వరకు బుక్‌చేసుకునే సదుపాయం ఉంది. ఇక ఆర్జితసేవా కల్యాణం, ఊంజల్‌సేవ, ఆర్జితబ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకరణ సేవల టిక్కెట్లు వర్చువల్ కోటా తిరుమల తిరుపతి దేవస్థానం ఈనెల 22వతేదీ ఉదయం 10గంటలకు విడుదల చేస్తోంది.ఇక ఆర్జితసేవల టిక్కెట్లు ఆన్‌లైన్ ఎలక్ట్రానిక్ డిప్ విధానంలో, కొన్నిసేవలు ముందువచ్చిన భక్తులకు ముందు అనే ప్రాతిపదికన భక్తులు నేరుగా బుక్‌చేసుకునే సదుపాయం కల్పించారు. అంగప్రదక్షణ టోకెన్లను 23వతేదీ ఉదయం 10గంటలకు విడుదల చేస్తోంది. రోజువారీగా (శుక్రవారం తప్ప)750 టోకెన్లను ఆన్‌లైన్‌లోనే విడుదల చేస్తున్న విషయం విదితమే. 300 రూపాయలు ఎస్ఇడి టిక్కెట్లు కోటా 24వతేదీ ఉదయం 10గంటలకు, వసతి కల్పన అదేరోజు విడుదల చేస్తారు. ఇదిలా ఉండగా శ్రీవాణి టిక్కెట్లు ఆన్‌లైన్‌లో 23వతేదీ ఉదయం 11గంటలకు విడుదల చేస్తారు. వృద్ధులు దివ్యాంగులకు సంబంధించిన దర్శనాల కోటాను 23వతేదీ సాయంత్రం 3గంటలకు విడుదల చేస్తోంది. 27న శ్రీవారి సేవ కోటా విడుదలవుతుంది. భక్తులు "టిటిదేవస్థానమ్స్.ఎపి.జివోవి.ఇన్"వెబ్‌సైట్ ద్వారా బుక్ చేసుకోవాలి.



# శ్రీవారిదర్శనంతో మనసు సంతోషం: పలువురు ప్రముఖులు

**తిరుమల,నవంబరు 17 ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శనం చేసుకుంటే మనసు ఎంతో హాయిగా ఉంటుందని, స్వామివారి ఆశీస్సులందుకున్నామని పలువురు ప్రముఖులు తెలిపారు. ఆదివారం ఉదయం శ్రీవారిని పార్లమెంట్ స్టాండింగ్ కమిటీ సభ్యులు, ఛైర్మన్ రాధా మోహన్‌సింగ్, సినీనటుడు రాజేంద్రప్రసాద్, ప్రభుత్వవిఫ్ గణబాబు కుటుంబంతో వేర్వేరుగా ఆలయంలోనికి చేరుకుని శ్రీవారిని దర్శనం చేసు కున్నారు. దర్శనానంతరం అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు,శ్రీవారి చిత్రపటం అందజేశారు.

# 'ఆధార్'తోనే శ్రీవారి సేవలు

## మధ్యవర్తులు, దళారుల నియంత్రణకు చర్యలు

**తిరుమల,నవంబరు 17ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనానికి విచ్చేసే భక్తులకు టిటిడి కల్పిస్తున్న దర్శనం, వసతి తదితర సేవలు దళారుల ప్రమేయం లేకుండా మరింత పారదర్శకంగా నేరుగా అందించేందుకు టిటిడి కార్యచరణ రూపొందించింది. ఇందులో భాగంగా భక్తులకు ఆఫ్‌లైన్(కౌంటర్‌సేవలు), ఆన్‌లైన్ (వెబ్‌పోర్టల్)రెండింటిల అందించే సేవలు అనేకమంది వ్యక్తులు భక్తులను మోసంచేసి భారీ మొత్తంలో డబ్బులు వసూలుచేస్తున్నారు. భక్తులకు మధ్యవర్తుల ప్రమేయం లేకుండా టిటిడి అందిస్తున్న సేవలలో పారదర్శకతను పెంచేందుకు అధికారులు ఆధార్ ఆధారంగా సేవలందించేందుకు చూడాల్సి ఉంది. ఆఫ్‌లైన్‌లో, ఆన్‌లైన్‌లో టిక్కెట్లు పొందే దళారులు, మధ్యవర్తులపై టిటిడి చర్యలు చేపట్టింది. బల్క్ బుకింగ్‌లకు ఉపయోగించే మొబైల్‌నంబర్లు, మెయిల్ ఐడి ప్రూఫ్‌లు రద్దుచేశారు. ఫేక్ మొబైల్ నంబర్లు, మెయిల్ ఐడిలు,ఐడి ప్రూఫ్‌లు ఉపయోగించి ఇప్పటికే బుక్‌చేసిన సేవలను ఉపయోగించడానికి అనుమతింపబడవని తెలిపారు. నిజమైన భక్తులు ఫేషియల్ రికగ్నిషన్ సిస్టమ్ ఉపయోగించి మధ్యవర్తి లేకుండా సేవను నేరుగా పొందేలా టిటిడి కార్యాచరణ రూపొందించింది, సరైన ధృవీకరణ కోసం ఆదార్‌సేవలను ఉపయోగించేలా టిటిడి చర్యలు తీసుకుంది.



వార్త

భూమ్మీద మనిషంత గొప్పవాడు ఎవడూ లేడు, మనిషిలో ఉన్న మెదడంత గొప్ప అవయవం మరొకటి లేదు.

-విలియం హామిల్టన్

# బంగ్లాలో మైనార్టీలకు ముప్పు!

సర్వసత్తాక లౌకిక రాజ్యాంగంనుంచి ఒకముస్లిం రాజ్యంగా భాసిల్లాలని ఇప్పుడు పొరుగుదేశం ఉవ్విళ్లూరుతోంది. ఆ దేశ విముక్తి పోరాటంలో భారత్ సాయం అందుకుని స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు పొందిన దేశం తూర్పుపాకిస్థాన్ అదే బంగ్లాదేశ్.ఆ దేశం లో ఇప్పుడు సెక్యులర్, సోషలిజం అనే పదాలు రెండు తొలగించాలన్న వాదన బలంగా అక్కడి పాలకులు వినిపి స్తున్నారు.అవామీ లీగ్ అధినేత షేక్ హసీనా రాజీనామా చేసి రిజర్వేషన్ల అల్లర్లతో ఆమె దేశం వీడి భారత్‌లో తల దాచుకుంటున్న తరుణంలో ఈ రాజ్యాంగ సవరణలు అనివార్యమని అక్కడి తాత్కాలిక ప్రభుత్వం సుప్రీంకోర్టు లో దాఖలైన పిటిషన్‌తో హిందూ మైనార్టీ లకు ఇప్పుడు కష్టకాలం దాపురించినట్లేనని చెప్పాలి. రాజ్యాంగంలో సెక్యులర్, సోషలిజం అన్న పదాలుంటే సర్వమత సమా నత్వం ఉన్న దేశంగా తమదేశం కొనసా గుతుందని స్పష్టం చేసినట్లవుతుంది. అలాకాకుండా ఇప్పుడు దేశంలో 90 శాతం మంది ముస్లింలే ఉన్నారని అందువల్ల తమ దేశ రాజ్యాంగంలో సెక్యులర్ అన్న పదానికి తావులేదని ఆ దేశ అటార్నిజనరల్ సర్వోన్నత న్యాయస్థానంలో తన వాదనలు వినిపించారు. నిజానికి బంగ్లాదేశ్‌లో హిందువుల జనాభా ఎనిమిదిశాతం మాత్రమే. అయినా సహోదరుల మాదిరిగానే దశాబ్దాల తరబడి శాంతియుత సహజీవనం అక్కడ కొనసాగు తోంది. అయితే రిజర్వేషన్ల పుణ్యమా అని చెలరేగిన అల్లర్లతో ఇప్పుడు హిందూ మైనార్టీ జనాభాపై దాడులు మితిమీరిపోయాయి. దాడులు విధ్వంసాలు, అరాచకాలు, అత్యాచారాలు ఒకటేమిటి లెక్కకుమించిన విధ్వంసాలు జరిగాయి. గత ఆగస్టు నుంచి జరిగిన విధ్వంసాలు, అల్లర్లలో వందలాదిమంది మైనార్టీలు మృతి చెందారు కూడా.17 కోట్ల జనాభా ఉన్న దేశంలో మెజార్టీ జనాభా ముస్లింలే అయినప్పటికీ ప్రపంచంలోని ఇతర దేశాల్లో ఎక్కడా ఇలా హిందూ మైనార్టీలపై దాడులు జర గలేదు. అదే బంగ్లాదేశ్‌లో రిజర్వేషన్ల ఉద్యమం పేరిట జరిగిన అల్లర్లలో సుమారు రెండువేలకుపైగా దాడులు జరిగాయి. ఇప్పుడు సవరణలు రద్దుచేస్తే ఆ దేశంలో ఇక మైనార్టీల కు నూకలు చెల్లినట్లేనని చెప్పాలి. తాజాగాబంగ్లా దేశ్ అటార్నిజనరల్ ఎండి అసదుజ్జమాన్ వాదనలను చూస్తుంటే బంగ్లాదేశ్ పూర్తి ముస్లిం దేశంగా కొనసాగేం దుకే ఈ ప్రతిపాదనలు తెరపైకి వచ్చినట్లు తెలుస్తోంది. రాజ్యాంగంలోని 15వ సవరణలపై ఆదేశ సుప్రీంకోర్టులో జరుగుతున్న విచారణల్లో ప్రభుత్వ ప్రతినిధిగా ఆయన తన వాదనలు వినిపించడం ఇప్పుడు తీవ్రస్థాయిలో చర్చ నీయాంశమైంది. రాజ్యాంగ సవరణలుప్రజాస్వామ్యానికి మద్దతు ఇవ్వాలని, కానీ నిరంకుశత్వానికి మద్దతిచ్చే విధంగా ఉండకూడదని రాజ్యాంగంలోని 2(ఎ) అధికర ణంలో దేశంలో అన్నిమతాల ఆచరణలో సమాన హక్కులు, సమానత్వాన్ని నిర్ధారిస్తున్నదని, తొమ్మిదవ అధికరణం బెంగాలి జాతీయవాదంగురించి చెపుతోందని, ఇది రాజ్యాంగ విరుద్ధమని వాదించారు.బంగ్లాదేశ్ స్వాతం త్ర్యానికి అవిశ్రాంత పోరాటం చేసి సాధించిన షేక్ ముజి బుర్ రెహమాన్‌ను జాతిపితగా పేర్కొనడం తగదన్నారు. షేక్ హసీనాను పరోక్షంగా ప్రస్తావిస్తూ గతప్రభుత్వ హ యాంలోజరిగిన రాజ్యాంగ సవరణలు జాతీయ విభజన కు దోహదం చేస్తాయని, వాక్ స్వాతంత్ర్యాన్ని కూడా పరి మితం చేస్తాయని అందువల్ల సెక్యులర్, సోషలిజం అన్న పదాలు తొలగించాలని ఆయనప్రభుత్వ ప్రతినిధిగా వాద నలు వినిపించారు. దేశవిభజనలో ముజిబుర్‌రెహమాన్ కృషిని గౌరవించాల్సిందేనని అయితే ఆయన్నుబంగబంధు అంటే జాతిపితగా రాజ్యాంగబద్ధం చేయడంమాత్రంఅంగీ కరించలేని అంశమని ఆయన వాదించారు. సెక్యులర్‌అనే పదం చట్టంతో అమలుచేయడంవల్ల దేశవిభజనను సృష్టి స్తుందని, విముక్తిపోరాటం, జాతీయ ఐక్యత విలువలు ప్రతిబింబించేలా ఈ సంస్కరణలుండాలని, 15వ సవరణ రాజ్యాంగబద్ధతను కోర్టు పరిశీలించాలంటూఅటార్నిజనరల్ తన నిరసన వాణిని వినిపించారు.తమ దేశంలో అల్లాపై నమ్మకం, విశ్వాసం ప్రభలంగా ఉందని, అదేసమయంలో దేశ జనాభానుకూడా పరిగణనలోనికి తీసుకోవాలని ఆయ న ప్రస్తావించారు.రాజ్యాంగంలోని 7(ఎ),7(బి) అధికరణా లను కూడా ఆయన విమర్శించారు. రాజ్యాంగ సవరణ లు ఏం చేసినా దేశ ప్రజాస్వామ్యాన్ని పక్కదారి పట్టిస్తా యని ఈ చేర్పులు, కూర్పులు మార్పులు ప్రజాస్వామ్య సంస్కరణలను దాచిపెట్టి రాజకీయ అధికారానికి పెద్దపీట వేస్తాయని అన్నారు. దీనితో నియంతృత్వపాలన కొనసా గుతుందని, దీనివల్ల కొన్ని స్వార్థశక్తులకు మాత్రమే మేలు జరుగుతుందని ప్రస్తుత బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వ వాదనగా ఆయన తెరపైకి తెచ్చారు. తాత్కాలిక ప్రభుత్వ తొలగింపును కూడా వ్యతిరేకించారు. ఇప్పటివరకూ ఎన్ని కల ప్రక్రియను పర్యవేక్షించేందుకు ఈ కేర్‌టేకర్ ప్రభు త్వం పనిచేస్తుందని, ఈ వ్యవస్థను రద్దుచేయడంఅంటూ జరిగితే దేశ ప్రజల ప్రాథమిక హక్కులను హరించడమే నని,బంగ్లాదేశ్ ప్రజాస్వామిక పునాదులకు హానిచేయడం, ప్రజల్లో విశ్వాసాన్ని సన్నగిల్లేటట్లు చేయడమేనని ఆయన వ్యక్తంచేసిన అబభిప్రాయాలను చూస్తుంటే బంగ్లాదేశ్ ఇక ఎంతమాత్రం సర్వసత్తాక లౌకిక రాజ్యంగా కాకుండా కేవ లం ముస్లిం రాజ్యంగా మాత్రమే కొనసాగుతుందని తేలి పోయింది.1990లో జరిగిన వవిముక్తిపోరాటం లక్ష్యాలను ఈ 15వ అధికరణం మార్పులు హరించి వేస్తున్నాయని, దేశ స్వాతంత్ర్యపు ప్రాభవాన్ని కూడా విచ్ఛిన్నం చేస్తుం దని ఆయన వినిపించిన వాదనలు బంగ్లాదేశ్‌లో కేవలం మెజార్టీ జనాభాకు అనుగుణంగానే రాజ్యాంగం కొనసాగా లన్న ప్రగాఢ విశ్వాసంతో ఉన్నట్లు తేలింది. మొత్తంగా బంగ్లాలో జరుగుతున్న పరిణామాలను చూస్తుంటే హిందూ మైనార్టీలకు భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారే ముప్పు పొంచి ఉందనడంలో ఎలాంటి అవాస్తవంలేదు.

బాధ్యత తెలిసిన వ్యక్తికి పనే ప్రపంచం. బాధ్యతారహితులకు సోమరులే ఆదర్శం.



సర్వేపల్లి రాధాకృష్ణన్

బుద్ధిహీనులూ, మృతులూ మాత్రమే తమ అభిప్రాయాలను మార్చుకోకుండా ఉంటారు.



లోవెల్

# సోషల్ మీడియా నియంత్రణకు చట్టాలు అవసరం

**ఎవరికి వారు ప్రచారం చేసుకొనే సమయంలో తమగురించి తాము ఎంతగొప్పగా ప్రచారం చేసు కోన్నప్పటికీ ఇబ్బంది లేదు, కానీ ఎదుటి వ్యక్తుల వ్యక్తిత్వాన్ని హననం చేసే విధంగా కామెంట్ చేయడం జీవితాలను అతలాకుతలం చేస్తోంది. ఎన్నికలలో విజయం సాధించడానికి కొన్ని సంస్థలు రాజకీయపార్టీలకు ఇచ్చే సూచనలు నీచంగా వుంటున్నాయి. అసాంఘీక ప్రచారాన్ని సమర్థంగా నివారించాల్సిన అవసరం వుంది. సోషల్ మీడియా నియంత్రణకు సంబంధించి ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రం చట్టాలు చేసుకోవడమే కాకుండా దేశం మొత్తంగా అమలయ్యే విధంగా ఒక నియంత్రణ చట్టాన్ని రూపొందించాల్సిన అవసరం వుంది. ఈ మేరకు మేథావులు, సాంకేతిక నిపుణుల సహకారం తీసుకోవాలి. ఇదే సమయంలో సోషల్ మీడియా నియంత్రణకు చాలీచాలని స్థానిక పోలీసులతో కాకుండా నైపుణ్యం కలిగిన వారితో ప్రత్యేకంగా పోలీసింగ్ వ్యవస్థను ఏర్పాటు చేయాల్సిన అవసరం వుంది.**



అన్నవరపు బ్రహ్మయ్య

అమెరికా, యూరోప్ దేశాలతో పోల్చుకుంటే భారత దేశంలో సాంఘీక మాధ్యమం (సోషల్ మీడియా) చట్టాలు చాలా బలహీనంగా వున్నాయి. ఇదే సమయంలో ప్రభుత్వాలు ఉదాసీనంగా వ్యవహరించడం వంటి కారణాలతో సాంఘీక మాధ్యమం అసాంఘీక మాధ్యమంగా మారింది. ప్రత్యర్థులను దొంగ దెబ్బతీయడానికి స్వార్థపర రాజకీయ నాయకులకు ఒక ఆయుధంగా మారింది. స్వార్థపరులు ఆగడాలకు హద్దు అదుపు లేకుండాపోయింది. ఈ అసాంఘీక మాధ్యమం కారణంగానే ఎంతోమంది సంస్కర్తలకు ఆదర్శవాదులకు నిలయమైన ఆంధ్రప్రదేశ్ నేడు కులాంధ్ర ప్రదేశ్ గా అపఖ్యాతి పాలవుతోంది. ఎంతోమంది కన్నీళ్లకు వేదికగా మారింది. అమాయకులైన అనేక మంది జీవితాలు మధ్యంతరంగా ముగుస్తున్నాయి. ఇటువంటి స్థితిలో ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సోషల్ మీడియాను వేదిక చేసుకొని ఆరాచకంగా వ్యవహరించిన వారిపై కఠిన చర్యలకు ఆదేశాలు జారీ చేయడం అభినందనీయం. ప్రభుత్వ చర్యలు చేతులు కాలిన తర్వాత ఆకులు పట్టుకొన్నట్టు అనిపించినా కనీసం ఇప్పటికైనా పోలీసు వ్యవస్థ బాధ్యతగా వ్యవహరించడం అవసరం. విజ్ఞానాన్ని పంచుకోవడానికి, ఒకరి నుంచి మరొకరికి లేదా వివిధ సంస్థల, ప్రభుత్వాల సమాచారం ప్రజలకు, ప్రజల సమాచారం ప్రభుత్వానికి చేరవేయడానికి ఉపయోగించుకోవాల్సిన సాంఘీక మాధ్యమాన్ని దుర్బుద్ధితో దుర్వినియోగం చేస్తున్నారు. ఫోటోలను, మాటల మార్ఫింగ్ చేయడం, లేనివి వున్నట్లుగా, వున్నవి లేనట్లుగా సృష్టించడం, ఇతరుల మాటలను ట్రాప్ చేయడం ద్వారా దొంగతనంగా వినడం చేస్తున్నారు. ఫోటోల మార్ఫింగ్, ఫోన్ ట్రాపింగ్ల కారణంగా వందల సంఖ్యలో కుటుంబాలు విచ్ఛిన్నం కావడమే కాకుండా అనేక మంది మధ్యంతరంగా జీవితాలను ముగిస్తున్నారు. ఎలక్ట్రానిక్/ కంప్యూటర్ రంగంలో రోజురోజుకి చోటుచేసుకొంటున్న మార్పులు ప్రజలకంటే మోసగాళు సంఘవిద్రోహులు అందిపుచ్చుకుంటున్నారు. సామాన్య ప్రజలకు మారుతున్న సాంకేతక పరిజ్ఞానంపై పూర్తిస్థాయిలో అవగాహన లేకపోవడం వల్ల అమాయకులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలోసోషల్ మీడియాను అసాంఘీక మీడియాగా వినియోగిస్తున్న సంస్థలు, వ్యక్తులను నియంత్రించడానికి ప్రభుత్వాలు కఠినంగా వ్యవహరించడమే కాకుండా పటిష్టమైన చట్టాలను కూడా రూపొందించాల్సిన అవసరం వుంది. అమెరికాలో ఫెడరల్ ట్రేడ్ కమిషన్ (ఎఫ్‌ఎసి) పేరిట సోషల్ మీడియాలో వచ్చే మోసపూరిత వ్యాపార ప్రకటనలు, పిల్లలను ఏ మార్చే ప్రకటలను నివారించడానికి నిర్దిష్టమైన గైడ్లెన్స్ వున్నాయి.



సెక్షన్ 230 ప్రకారం సోషల్ మీడియాలో తప్పుడు, మోసపూరిత సమాచారం చేరవేసేవారిపై కఠిన చర్యలు తీసుకొనే అవకాశం వుంది. ఇదే చట్టాని సవరించడం ద్వారా ద్వేషపూరిత ప్రసంగాలు, మాటలను ప్రచారం చేయకుండా నిషేధించారు.యూరోప్ దేశాలలో అయితే సమాచారాన్ని దొంగలించిన, దుర్వినియోగం చేసినా భారీ మొత్తంలో జరిమానాలు విధించే విధంగా చట్టం రూపొందించారు. అసాంఘీక అంశాలు, ఉద్రిక్తలు రెచ్చకొట్టే ప్రసంగాలు, చట్టసమ్మతం కానీ సమాచారం ప్రచారం చేయకుండా వుండటం కోసం ప్రత్యేకంగా "డిజిటల్ సర్వీస్ ఆక్ట్" ను రూపొందించడం ద్వారా ఆన్లైన్లో నియంత్రించే ఏర్పాటు చేశారు. అదేవిధంగా అభ్యంతరకరమైన,అసత్య మాటలు, ప్రసంగాలు 24 గంటల్లోనే సోషల్ మీడియాలో నుంచి తొలగించడానికి వీలుగా "ఈయు హేట్ స్పీచ్ కోడ్"ను రూపొందించారు. జర్మనీలో అభ్యంతరకరమైన, అసత్య మాటలు,ప్రసంగాలు 24 గంటల్లోనే సోషల్ మీడియాలో నుంచి తొలగించని పక్షంలో పెద్ద మొత్తంలో జరిమానా విధించే విధంగా "నెట్వర్క్ ఎన్ఫోర్స్మెంట్ ఆర్ట్"ను రూపొందించారు. ఆస్ట్రేలియాలో సోషల్ మీడియాను నియంత్రించడానికి "ఆన్లైన్ సేఫ్టీ ఆక్ట్" అమల్లోకి తెచ్చింది. అదేవిధంగా చైనా, సింగపూర్లలో కూడాసోషల్ మీడియా నియంత్రణకు పటిష్టమైన చట్టాలు అమలవుతున్నాయి. ఆయా దేశాలలో ఫేస్బుక్, ట్విట్టర్, యూట్యూబ్ వంటి సంస్థలనిపైన తెలిపిన చట్టాలకు లోబడే సేవలందిస్తున్నాయి. మన దేశంలో అమలులో వున్న సోషల్ మీడియా చట్టాలు చాలాబలహీనంగా వున్నాయి. భారతదేశంలో సోషల్ మీడియా నియంత్రణకు. సంబంధించి 2021వ సంవత్సరంలో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఇంటర్మీడియటరీ గైడ్లెన్స్ అండ్ డిజిటల్ మీడియా ఎథిక్స్ కోడ్) రూల్స్ ఒక చట్టం రూపొందించారు.ఈచట్టం ప్రకారం ఆన్లైన్లో అసాంఘీక అంశాలు, ఉద్రిక్తలు రెచ్చకొట్టే ప్రసంగాలు, చట్టసమ్మత కాని సమాచారం నియంత్రించాల్సివుంది. అయితే ఇందుకు అవసరమైన నిపుణులు, ఇతర సిబ్బందిని తగినంతగా ప్రభుత్వాలు నియమించలేదు. ఈ కారణంగా సోషల్ మీడియా దారుణంగా దుర్వినియోగం అవుతోంది. ముఖ్యంగా ఎన్నికల సమయంలో ఓట్లు సంపాదన, అధికారమే పరామవధిగా చేయకూడని ప్రచారమంతా చేస్తున్నారు. సోషల్ మీడియా ఉచితంగా లభించే వేదిక కావడం వల్ల మరింతగా రెచ్చిపోతున్నారు. ఎవరికి వారు ప్రచారం చేసుకొనే సమయంలో తమగురించి తాము ఎంతగొప్పగా ప్రచారం చేసుకోన్నప్పటికీ ఇబ్బంది లేదు,కానీ ఎదుటి వ్యక్తుల వ్యక్తిత్వాన్ని హననం చేసే విధంగా కామెంట్ చేయడం జీవితాలను అతలాకుతలం చేస్తోంది. ఎన్నికలలో విజయం సాధించడానికి కొన్ని సంస్థలు రాజకీయపార్టీలకు ఇచ్చే సూచనలు నీచంగా వుంటున్నాయి. అసాంఘీక ప్రచారాన్ని సమర్థంగా నివారించాల్సిన అవసరం వుంది. సోషల్ మీడియా నియంత్రణకు సంబంధించి ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రం చట్టాలు చేసుకోవడమే కాకుండా దేశం మొత్తంగా అమలయ్యే విధంగా ఒక నియంత్రణ చట్టాన్ని రూపొందించాల్సిన అవసరం వుంది. ఈ మేరకు మేథావులు, సాంకేతిక నిపుణుల సహకారం తీసుకోవాలి.. ఇదే సమయంలో సోషల్ మీడియా నియంత్రణకు చాలీచాలని స్థానిక పోలీసులతో కాకుండా నైపుణ్యం కలిగిన వారితో ప్రత్యేకంగా పోలీసింగ్ వ్యవస్థను ఏర్పాటు చేయాల్సిన అవసరం వుంది. ●

# ఆరోగ్యానికి ప్రమాదకరంగా వాయు కాలుష్యం

డాక్టర్ మోటె చిరంజీవి

మనవ తప్పిదాల వల్లనే కాలుష్యం పెరుగుతున్నది. కారణం. రేపటి తరానికి శాపంగా మారుతున్నది.

పల్లెల నుంచి పట్టణాల వరకు కాలుష్య కోరలు బుస కొడుతున్నాయి. కాలుష్యం అంతటా ఉన్నప్పటికీ మహా నగరాల కాలుష్య పరిస్థితులు ప్రాణాంతక స్థాయికి చేరాయి. ఢిల్లీ, ముంబాయి లాంటి మహానగరాల్లో కాలుష్య పరిమితులు ప్రమాదకర స్థాయికి చేరుకున్నాయని,తగు జాగ్రత్తలను పాటించని యెడల నగరవాసులు నరకం చూడనున్నారని భావించాలి. దీనికి కారణం పొరుగు రాష్ట్రాల అయినటువంటి పంజాబ్, హర్యానా, ఉత్తరప్రదేశ్ లో కూడా అంత వ్యర్థాలను కాల్చడం ద్వారా కూడా పెరగడానికి కొంత కార ణంగా చెప్పవచ్చు. ఢిల్లీలోనే కాకుండా తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర రాజధాని హైదరా బాదులో కూడా కాలుష్యం పంజా అనేటువంటిది విస్తరి స్తున్నది. హైదరాబాద్, వరంగల్ సహా 10 జిల్లాల్లో ఏ క్వాలిటీ ఇండెక్స్ డేంజర్ బెల్స్ కనిపిస్తున్నాయి. హైదరా బాద్ చుట్టుపక్కల జిల్లాల సహా వరంగల్, నిజామాబాద్‌లో ఎయిర్ క్వాలిటీ ప్రమాదకర స్థాయిలో తగ్గుతుంది. హైదరాబాదులో ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ ( ఏ క్యూ ఐ) 128 ఉండగా, పార్టిక్యూలేటర్ స్థాయి 2.5 గ్రాములు ఉంది. వరంగల్‌లో అత్యధికంగా 148 ఉండగా, పిఎం 2.5 స్థాయిలో క్యూబిక్ మీటర్, గాలిలో 59 మైక్రో గ్రాముల మేర నమోదయింది. తెలంగాణలో ఇప్పుడు చాలా చోట్ల 100నుంచి 150 మార్కును టచ్ చేసింది. ఏక్యూ ఐ స్థాయి 50 నుంచి 100మధ్య ఉంటే గాలి నాణ్యత ఆరోగ్యకరం.100 నుంచి 150 వరకు ఉంటే అనారోగ్యం. 150 నుంచి 200 రికార్డు అయితే ప్రమాదకరం. ఇంకా ఏ క్యూ ఐ 300 దాటిందంటే ప్రాణాలకు అత్యంత ప్రమాదకరం. ఇప్పటికే పరిశ్రమలు పొగ పెడుతుంటే, ఈ మధ్యలో జరిగిపోయిన దీపావళి పండుగతో బాణాసంచా కాల్పులతో అత్యంత వాయు కాలుష్యం ఏర్పడింది. పట్టణాల పరిసర ప్రాంతాల్లోని పారిశ్రామిక ప్రాంతాలు,మైనింగ్లు ఎక్కువగా జరుగుతున్నటువంటి ప్రాంతాల్లోనే వాయు కాలుష్యము ఎక్కువగా ఉంటుంది. తద్వారా వాయు కాలుష్యంతో అనేక మరణాలు పెరగడం జరుగుతుంది. వాయు కాలుష్యం తగ్గడానికి అనేక నివారణ చర్యలు చేపట్టాలి. ఢిల్లీ నేషనల్ క్యాపిటల్ టెర్రిటరీలో కాలుష్యం అనుమతులకు మించి మూడు రెట్లు పెరిగిందనే ప్రమాదకర విషయాలను బయట పెట్టడంతో నగరవాసులు భయంతో కంపించిపోతున్నారు. పిఎం 2.5 కాలుష్య స్థాయి 0నుంచి 60ఘనపు మీటరుకు మైక్రోగ్రామ్స్ ఉండాలని, కాని నగరంలోని నోయిడా,గుర్గావ్ లాంటి కొన్ని ప్రాంతాల్లో ప్రమాదకరంగా 125వరకు నమోదు అవుతున్నదని గమనించారు. ఢిల్లీలో గాలి కాలుష్యం పెరిగినప్పటికీ, వ్యవసాయ వ్యర్థాలను కాల్చివేయడంమాత్రం కొంత తగ్గిందని అంచనా. పంజాబ్‌లో వ్యర్థాల కాల్చివేత గణనీయంగా తగ్గినట్లు, యూపీలో మాత్రం గత ఏడాదితో పోల్చితే నేడు కొద్దిగా పెరిగిందని తెలుస్తున్నది. వ్యర్థాల



కాల్చివేత కట్టడికి ప్రభుత్వాలు తీసుకుంటున్న పలు చర్యలతో మూడు రాష్ట్రాల్లో పిఎం 2.5 తగ్గడం గమనించారు. 2024 లో పంజాబ్, హర్యానాలతో పోల్చితే యూపీలో 1,581 వ్యర్థాల కాల్చివేతలు జరిగాయి. రానున్న చలి కాలంలో కాలుష్యం మరింత పెరిగే ప్రమాదం ఉన్నందున నేటి నుంచే కట్టడి చర్యలు తీసుకోవాలి. ప్రజలు కూడా నిత్యం వాడే వాహనాల వల్ల కాలుష్యం ఎక్కువగా పెరిగే అవకాశం ఉంది. కొత్త వాహనాల కంటే పాత వాహనాలు ఎక్కువ వాయు కాలుష్యాన్ని విడుదల చేస్తాయని, పాత ట్రక్కుల నుంచి వెలువ డేటువంటి వ్యర్థాలు కొత్త ట్రక్కుల కంటే 6 రెట్లు ఎక్కువ. పాతకాలం నుంచి వచ్చేటువంటి ఉద్గారాలు కొత్త కార్ల కంటే 2.6 రెట్లు ఎక్కువగా విడుదల వుతాయి. మోటార్ వాహనాలు చట్టం 1988 లోని సెక్షన్ 56 ప్రకారం నిర్ణీత అథా రిటీ లేదా ఆటోమేటెడ్ టెస్టింగ్ స్టేషన్ ద్వారా జారీ అయిన ఫిట్నెస్ సర్టిఫికెట్లు కలిగి ఉంటే తప్ప రవాణా వాహనం చెల్లుబాటు కాదు.రిజిస్ట్రేషన్ చేయకపోతే నడపడానికి కూడా అనుమతి లేదు. ఆటోమేటెడ్ టెస్టింగ్ స్టేషన్‌లో మానవుల జోక్యం లేకుండా వాహనాల ఫిట్‌నెస్ పరీక్షించేటువంటి సదుపాయం ఉంటుంది. పౌరులు తమ వాహనాలను దేశ వ్యాప్తంగా ఉన్నటువంటి ఏదైనా ఆటోమేటెడ్ టెస్టింగ్‌స్టేషన్ లో పరీక్షించి, సంబంధిత అధికారుల నుంచి ఫిట్‌నెస్ సర్టిఫికెట్ పొందవచ్చు. ఈ సర్టిఫికెట్ దేశమంతా కూడా చెల్లుబాటు అవుతుంది. సరియైన నిర్వహణ లేని వాహనాలు సమాజానికి పర్యావరణ భద్రతకు హానికరం. అందుకే రైతులు కానీ, ఇతరులు కానీ అధికంగా చెత్త, చెదారం, చెట్లను కాల్చివేయడం చేయకూడదు. పరిశ్రమల నుండి గాలి కాలుష్యం పొగను ఫిల్టర్ చేసేటువంటి పరికరాలను అమర్చుకోవాలి. తద్వారా కొంత వాయుకాలుష్యాన్ని తగ్గించవచ్చు. పరిశ్రమలు ఉన్న ప్రదేశాల్లో అధికంగా చెట్లను నాటాలి. ఈ వాయు కాలుష్యం ద్వారా ముఖ్యంగా శ్వాసకోశకు సంబంధించినటువంటి వ్యాధులు ఎక్కువగా సంభవిస్తాయి. గుండె జబ్బులు, శ్వాసకోశ ఇన్ఫెక్షన్లు, సిఓపిడి (క్రానిక్ అబ్స్ట్రక్టివ్ పల్మనరీ డిసీజ్), ఊపిరితిత్తుల క్యాన్సర్,స్ట్రోక్‌తో సహా, వివిధ రకాల కాలుష్య సంబంధిత వ్యాధులకు,వాయు కాలుష్యం ప్రధాన ప్రమాద కారకంగా పరిగణించబడుతుంది. వీలైనప్పుడల్ల ప్రజా రవాణాను వినియోగించుకోవాలి. దగ్గర ప్రదేశాల్లో తిరిగేటప్పుడు సైకిల్‌ను ఉపయోగించాలి. కాలుష్య నియంత్రించాలి. రానున్న ఐదేళ్లలో వాయు కాలుష్యాన్ని 20 శాతం నుంచి 30శాతం వరకూ తగ్గించాలన్నదే ముఖ్య లక్ష్యంగా పెట్టుకోవాలి.దీనిలో భాగంగా కాలుష్య నివారణ చర్యలు చేపట్టాలని ప్రతిఒక్కరికి సూచించాలి. కాలం చెల్లిన వాహనాలపై దృష్టిపెట్టి, కాలుష్య పరీక్షలు నిర్వహిం చాలి. ఈ బైక్‌లు, సీఎన్‌జీ ఆటోలు, సోలార్ వాహ నాలను ఇతర పరికరాల వినియోగాన్ని ప్రోత్సహించాలి. రోడ్లపై దుమ్ము రేగకుండా నీరు చిలకరించే యంత్రాలు,చెత్త ఊడ్చేమిషన్లను కొనుగోలు చేయాలి.మొక్కలు ఎక్కువగానాటాలి. ప్రజలంతా ఐక్యతతో చేసినప్పుడే వాయు కాలుష్యం తగ్గించవచ్చు. ●

# దేశ ప్రగతిలో బాలికలు సమ భాగస్వాములు

డా. సునీల్ కుమార్ పోతన

ఐక్యరాజ్య సమితి సుస్థిర అభివృద్ధి 2030 ఎజెండాలో భాగంగా 17 లక్ష్యాలను రూపొందించింది. బాలల మధ్య లింగ సమానత్వం, మహిళా సాధికారత సాధించడం వంటివి 17 లక్ష్యాలలో అంతర్భాగం. ప్రపంచ వ్యాప్తంగా ప్రతి సంవత్సరం దాదాపు 60 మిలియన్లమంది బాలికలు పాఠశాలకు వెళ్లే సమయంలో లైంగిక వేధింపులకు గురవుతున్నారని వరల్డ్ బ్యాంకు డేటా అంచనా వేసింది. ఇదివారి మానసిక, శారీరక ఆరోగ్యంపై తీవ్రమైన పరిణామాలను కలిగిస్తోంది. తక్కువ హాజరు, అధిక డ్రాపౌట్ రేట్లకు దారితీస్తోంది. ఐక్యరాజ్య సమితి గణాంకాల(2024) ప్రకారం ప్రపంచవ్యాప్తంగా 122 మిలియన్ల మంది బాలికలు పాఠశాలకు దూరంగా ఉన్నారు. ప్రాథమిక విద్యలో 49శాతం దేశాలు మాత్రమే లింగ సమానత్వాన్ని సాధించాయి. 42 శాతం దేశాలు దిగువ మాధ్యమిక విద్యలో లింగ సమానత్వాన్ని సాధించాయి. ఉన్నత మాధ్యమిక విద్యలో 24 శాతం లింగ సమానత్వం ఉంది. భారత దేశంలో యూనిఫైడ్ డిస్ట్రిక్ట్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ ఫర్ ఎడ్యుకేషన్, ఆల్ ఇండియా సర్వే ఆన్ హయ్యర్ ఎడ్యుకేషన్ డేటా (2021-22) ప్రకారం ఉన్నత విద్యలో మహిళల స్థూల నమోదు నిష్పత్తి 28.5ఉంది. ఇది పురుషుల స్థూల నమోదు నిష్పత్తి 28.3 కంటే కొంచెం ఎక్కువ. ఇది చెప్పుకోదగిన గర్వించాల్సిన విషయం.ప్రపంచవ్యాప్తంగా కౌమార దశలో ఉన్నవారిలో 75శాతం కొత్త హెచ్‌ఐవి ఇన్ఫెక్షన్లు బాలికలలోనే సంభవిస్తున్నాయి. ప్రతి ముగ్గురు కౌమార బాలికలలో ఒకరు రక్తహీనతతో బాధపడుతున్నారు. కౌమారదశలో ఉన్న బాలికల్లో ప్రతి నలుగురిలో ఒకరు ఏ విధమైన విద్య, ఉద్యోగం లేదా శిక్షణలో లేరు. అబ్బాయిలతో పోల్చితే ఇది దాదాపు రెట్టింపు. ప్రస్తుతం 20 నుంచి 24 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్న ప్రతి ఐదుగురు యువతులలో ఒకరు బాల్యవివాహం చేసుకున్నారు. వివాహం చేసుకున్న కౌమార బాలికలలో దాదాపు నలుగురిలో ఒకరు లైంగిక లేదా శారీరక వేధింపులను ఎదుర్కొన్నారు. చిన్నతనం నుండే సమానత్వ సూత్రాలను నేర్పడం ద్వారా, ఆడపిల్లలలో ఆత్మవిశ్వాసాన్ని పెంచడమే కాకుండా,వారిపై చిన్న చూపు చూడకూడదని కూడా భావితరాలకు బోధించాలి. లింగ సమానత్వాన్ని భారతీయ చట్టాలు సమర్థిస్తున్నాయి.



లింగ వివక్షను నిషేధించేందుకు నిబంధనలను భారతీయ న్యాయవ్యవస్థ రూపొందించింది. ప్రతి బిడ్డకు సమాన అవకాశాలను నిర్ధారించడం, కలుపుకొనిపోయే సంస్కృతిని పెంపొందించడం, దేశ ప్రగతిలో ఆడపిల్లను సమాన భాగస్వామిగా చూసే వాతావరణాన్ని పెంపొందించడానికి పునాదిగా పనిచేస్తుంది. దోపిడీ, దుర్వినియోగం, నిర్లక్ష్యం నుండిరక్షణ ముఖ్యం. బాలల అక్రమ రవాణా, బలవంతంగా పని చేయడం వంటి నేరాలకు వ్యతిరేకంగా భారతదేశ న్యాయవ్యవస్థ కఠినమైన చర్యలను తీసుకుంటోంది. ఆడపిల్ల భయం లేకుండా ఎదగడానికి, వృద్ధి చెందడానికి, సురక్షితమైన వాతావరణం కోసం పునాదిని రక్షణ హక్కు కల్పిస్తుంది. చిన్నారులు తమ భద్రత గురించి ఆందోళన చెందకుండా ఉండేలా చూస్తుంది. బదులుగా, విద్య, నైపుణ్యాభివృద్ధి, మరెన్నో మార్గాల ద్వారా స్వీయఅభివృద్ధిపై బాలికలు దృష్టి పెట్టగలరు. తరగతి గది అభ్యాస వాతావరణాల రూపకల్పన, అధ్యాపకులు, సిబ్బంది, సహచరుల ప్రవర్తన నేపథ్య అంశాలు బాలికల ఉన్నత చదువుల ఎంపికపై ప్రభావాన్ని చూపిస్తున్నాయి. సైన్స్, టెక్నాలజీ, ఇంజనీరింగ్, గణితం విభాగాలను అభ్యసిస్తున్న యువతులు ముఖ్యంగా ప్రతికూల ప్రభావాన్ని ఎదుర్కొంటున్నారు. బాలికల విద్యపై పెట్టుబడి పెట్టడం వల్ల సమాజాలు, దేశాలు, ప్రపంచం మొత్తం రూపాంతరం చెందుతుంది. విద్యను పొందిన బాలికలు ఆరోగ్యకరమైన, ఉత్పాదక జీవితాన్ని గడపడానికి ఎక్కువ అవకాశం ఉంది. అధిక ఆదాయాన్ని సంపాదిస్తారు. ఎక్కువగా ప్రభావితం చేసే నిర్ణయాలలో పాల్గొంటారు. తమకు, తమ కుటుంబాలకు మెరుగైన భవిష్యత్తును నిర్మిస్తారు.ఆర్థిక వ్యవస్థలను బాలికల విద్య బలోపేతం చేస్తుంది. అసమానతలను తగ్గిస్తుంది.మరింత స్థిరమైన, స్థితిస్థాపకమైన సమాజాలకు ఇది దోహదంచేస్తుంది. తక్కువ కుటుంబఆదాయం, మారుమూల,వెనుకబడిన ప్రదేశాలలో నివసించడం,వైకల్యం ఉన్నవారు లేదా మైనారిటీ, జాతిభాషావర్గానికి చెందినవారు వంటి బహుళ ప్రతికూలతలనువిద్యా రంగంలో బాలికలు ఎదుర్కొంటున్నారు. సమాజ దృక్పథం ఆడపిల్లల విలువ మారాలంటే సమాజంలోని అనేక రంగాలను చైతన్యవంతం చేయాల్సిఉంది. సమాజ దృక్పథం మారినప్పుడే భారత దేశంలోని అమ్మాయిలకు హక్కులు నెరవేరుతాయి. బాలికలకు సాధికారత కల్పించేందుకు కేంద్రీకృత పెట్టుబడి, సహకారం అవసరం. బాలికలకు రోజువారీ జీవితంలో వారికి అవసరమైన సేవలు,భద్రత,విద్య, నైపుణ్యాలను అందించడంతో వారు ఎదుర్కొనే ప్రమాదాలను తగ్గించవచ్చు. ●

# ప్రజావాక్కు



## ఎక్స్‌ప్రెస్ రైళ్లు ఆగేదెన్నడో?

పశ్చిమ గోదావరి జిల్లా అత్తిలి రైల్వేస్టేషన్‌లో ఎక్స్ ప్రెస్ రైళ్లకు హాల్ట్ లేకపోవడంతో అత్తిలి మండల పరిధిలోని 35 గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నిత్యం దూర ప్రాంతాలకు ప్రయాణించే ప్రయాణికులు, వైద్య సదుపాయం కోసం తిరిగే రోగులు, ఉద్యోగులు ఎక్స్‌ప్రెస్ రైళ్లు ఆగకపోవడంతో రోడ్డు మార్గం ద్వారా 25 కిలో మీటర్లు ప్రయాణించి తణుకు లేదా భీమవరం వెళ్లాల్సి వస్తుంది. గత సంవత్సరకాలం నుండి ప్రజా ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, రైల్వే అధికారులకు ఎన్నిసార్లు వినతి పత్రాలు సమర్పించినా ఫలితం లేకుండా పోయింది. కావున ఈ సమస్యను మీ ద్వారా కేంద్ర రైల్వే శాఖామంత్రి దృష్టికి తీసుకెళ్లి వేంటనే అన్ని ఎక్స్‌ప్రెస్ లను ఆగే విధంగా చర్యలు తీసుకోవాలి.

-దాసం వెంకటరెడ్డి, ఊరదాళ్లపాలెం

## ర్యాగింగ్ అనైతికం

చదువుకునే విద్యార్థులలో రాక్షసానందం ర్యాగింగ్. దిన్ని నిర్మూలించాల్సిన విద్యార్థులు దీనికి బలి అవ్వడం విచారకరం. కొత్తగా వచ్చిన విద్యార్థులను అల్లరి చేసే పనిలో ఈ ర్యాగింగ్ అనే దిక్కుమాలిన ప్రక్రియగా మొదలయింది. అది కొంత సరదాగా కాసేపు ఉంటే పర్వాలేదు. కానీ ఈ మధ్య కాలంలో ర్యాగింగ్ హద్దులు మీరుతుంది. మానసిక శారీరక హింసకు గురిచేసే విధంగా ఈ ర్యాగింగ్ భూతం పెరిగింది. ఇటీవల పాలమూరులో ఈ ర్యాగింగ్ కలకలం రేపింది. వీటిపై మరిన్ని కఠిన చర్యలు తీసుకోవాలి. ర్యాగింగ్‌కి వ్యతిరేకంగా ప్రముఖులతో ప్రచారం చేయించాలి.

-శ్రిష్టి శేషగిరి, సికింద్రాబాద్

## టిడ్కో గృహాల అప్పగింత ఎప్పుడు?

వంద రోజుల్లో రాష్ట్రంలో టిడ్కో గృహాలు లబ్ధిదారులకు అందజేస్తామని రాష్ట్ర గృహనిర్మాణ శాఖ మంత్రి ప్రమాణ స్వీకారం చేసిన రోజు నుంచి ఓ నెల రోజుల పాటు మీడియా ముందుకు వచ్చి మరీ చెప్పారు. అయిదు నెలలు గడిచిపోయినా ఇప్పటివరకు ఒక్క గృహం కూడా అప్పగించిన వార్త లేదు! మంత్రి క్షేత్రస్థాయిలో పర్యటించిన దాఖలాలు కూడా లేవు! ఇలా అయితే ప్రభుత్వం ప్రజా విశ్వాసాన్ని నిలుపుకోగలదా?ఇలాంటి మంత్రులను మరింత ఆలస్యం చేయకుండా తొలగించడం ఉత్తమం?

-జి.రామకృష్ణ, ముస్తాబాద్, కృష్ణాజిల్లా

## కేసుల పై చర్యలేవి?

విజయవాడలో ఓ భూకబ్జా కేసులో భూయజమాని పై హత్యాయత్నంలో సూత్రధారిగా వైకాపా నేత గౌతం రెడ్డిగా పోలీసులు నిర్ధారించారు.ఆయన పరారీలోఉన్నట్లు,ఆయనపై ఇప్పటికే 42 క్రిమినల్ కేసులు నమోదైనట్లు పోలీసులు వెల్లడించారు. కొంచెం లోతుగా పరిశీలిస్తే ఆ కేసులు యేళ్ల తరబడి ముందుకు సాగక పరిష్కారానికి నోచుకోని పరిస్థితి!ఇలా వేలాది కేసులు రాష్ట్రంలో వివిధ పోలీసు స్టేషన్లలో దుమ్ము కొట్టుకుపోతున్నాయి.ఈ సౌలభ్యంతో నేరగాళ్లకు చట్టాలు అంటే భయం లేకుండాపోవడం,మరల మరల నేరాలకు పాల్పడటం పరిపాటి అయింది. ఇప్పటికైనా ముఖ్యమంత్రి గారు యేళ్ళ తరబడి పరిష్కారం కాని క్రిమినల్ కేసులపై దృష్టి సారించి వాటి సత్వర పరిష్కారానికి చొరవ చూపాలి.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరు జిల్లా

## పేర్లను మార్చడం మంచిదికాదు

కొత్తగా పాలనలో కొచ్చిన ప్రభుత్వాలు ఏనాటి నుంచో ప్రజల నోళ్లలో,గ్రంథాలలో వాసికెక్కిన సంస్థల, పుణ్యక్షేత్రాల పేర్లను మార్చడం మంచి పని కాదు. ఎన్.టి.ఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరును వై.ఎస్.ఆర్ పేరుగా గత జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం మార్చగా ఇప్పుడు టి.డి.పి. ప్రభుత్వం తిరిగి పాతపేరునే స్థిరపరిచారు.యాదాద్రి పుణ్యక్షేత్రంపేరుని తిరిగి యాదగిరి గుట్టగా మార్చుచేయాలని తెలంగాణా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంతరెడ్డి నిర్ణయంతీసుకోవడం మిక్కిలిముదావహం. అలాగే భద్రాదిగా మార్చబడినరాములోరి భద్రాచలంకు ఆ పేరు నేతిరిగి పునరుద్ధరించాలని కోరదమైనది.ఈ పురాణ పుణ్యప్రదమైనపేరే రైల్వే స్టేషన్‌కు అనాది నుండి ఉన్నది. పురాతనంగా పిలవబడుతున్న పేర్లనుమార్చడం క్షంతవ్యం కాదు.

- ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

## గోతులమయంగా మారిన కాళేశ్వరం రోడ్డు

భూపాల్ పల్లి జిల్లా మహాదేవ్ పూర్ నుండి దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందింది కాళేశ్వరంకి వెళ్లే రహదారి గోతుల మయంగా మారి నిత్యం ప్రమాదాలు జరిగి మృత్యువాత పడుతూ వున్నారు. ముఖ్యంగా మహాదేవ్ పూర్ నుండి భారీ గోతులు వున్నాయి. రాత్రివేళ అనేక వాహనాలు చీకటిలో రోడ్డు ఏర్పడక ఎగిరి పల్టీలు కొట్టిన సందర్భాలు వున్నాయి. అధికారులు స్పందించి ఈ రోడ్డు ను మరమ్మత్తు చేయాలి.

-కామిడి సతీష్ రెడ్డి, జయశంకర్, భూపాలపల్లి జిల్లా

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# ఆప్ మంత్రి కైలాశ్ గెహ్లోత్ రాజీనామా



**న్యూఢిల్లీ, నవంబరు 17:** అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఆమ్ ఆద్మీపార్టీకి భారీ షాక్ తగిలింది. ఢిల్లీ రవాణా మంత్రి కైలాష్ గెహ్లోత్ ఆ పార్టీకి రాజీనామాచేసారు. ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామాచేసి కేజ్రీవాల్‌కు లేఖపంపించారు. ఢిల్లీ ప్రభుత్వం అసంపూర్తి వాగ్దానాలు చేస్తోందని, పార్టీ తీవ్రమైన సవాళ్లు ఎదుర్కొంటున్నది గెహ్లోత్ ఆలేఖలో ఆరోపించారు. ఢిల్లీ ప్రజలకు సేవచేయాలని నిబద్ధతతో ఏర్పడిన ఆప్ ఆశయాలను ఆ పార్టీనేతల రాజకీయ ఆశయాలు అధిగమించాయని మండిపడ్డారు. ఢిల్లీ మంత్రి కైలాష్ రాజీనామాపై ఆప్ ఎంపి సంజయ్‌సింగ్ స్పందించారు. బిజెపి దిగజారుడు రాజకీయాలతో కుట్రలను విజయవంతంగా అమలుచేస్తోందన్నారు. బిజెపి ఒత్తిడితోనే కైలాష్ రాజీనామా చేసారని, గెహ్లోత్‌ను సిబిఐ, ఇడి వంటి ఏజెన్సీలు టార్గెట్ చేయడంవల్లనే రాజీనామా చేసారన్నారు. ఐదేళ్లపాటు ప్రభుత్వంలో ఉన్న గెహ్లోత్ అలాంటి ఆరోపణలు చేయలేదని బిజెపి ఇచ్చిన స్క్రిప్టునే ఆయనిపుడు చదువుతున్నారని ఆరోపించారు. అదేసందర్భంగా ఢిల్లీ బిజెపి కూడా స్పందించింది. ఆప్ మునిగిపోయే పడవ అని అర్థం అవుతున్నదని, కేజ్రీవాల్‌తో ఉన్న ప్రతి ఒక్కరూ బయటకు వచ్చేస్తున్నారని వివరించింది. బిజెపి ప్రనతినిధి షెహజాద్ పూనావాలా మాట్లాడుతూ కైలాశ్ గెహ్లోత్‌మంత్రి పదవికి ఆప్ సభ్యత్వానికి రాజీనామా చేసారన్నారు. ఆప్ ప్రస్తుతం ఖాస్ ఆద్మీపార్టీగా మారిందని ఎద్దేవా చేసారు. ఢిల్లీప్రజలకు ఇచ్చిన హామీలన్నీ గాలికి వదిలేసి అవినీతిలో కూరుకుపోయిందన్నారు.

## మరోవైపు బిజెపి మాజీ ఎమ్మెల్యే ఆప్‌లో చేరిక

ఇదిలా ఉంటే మంత్రి కైలాశ్ రాజీనామా చేసిన కొద్దిసేపటికే బిజెపి మాజీ ఎమ్మెల్యే అనిల్‌ఝా ఆప్‌లో చేరారు. ఆప్ జాతీయ కన్వీనర్ కేజ్రీవాల్ సమక్షంలో ఆయన ఆప్ తీర్థం పుచ్చుకున్నారు. కిరారి అసెంబ్లీ స్థానం నుంచి గతంలో రెండు సార్లు బిజెపి ఎమ్మెల్యేగా కొనసాగారు. కేజ్రీవాల్‌పై ప్రశంసలు కురిపిస్తూ పూర్వాంచల్ వర్గంకోసం పనిచేసిన ఏకైక వ్యక్తి కేజ్రీవాలే నన్నారు. ఢిల్లీలో ప్రజలకు అంతంతమాత్రంగానే ఉన్న మౌలికవసతులను మెరుగుపరిచారని, గత పదేళ్లలోప్రతి ఇంటికీ తాగునీరు అందేలా కృషి చేసారని అన్నారు.

అదే కార్యక్రమంలో పాల్గొన్నా ఆప్ జాతీయ కన్వీనర్ అరవిం ద్‌కేజ్రీవాల్ స్పందిస్తూ అనిల్‌ఝా పూర్వాంచల్ కమ్యూనిటీలోని పెద్దనేతల్లో ఒకరని అన్నారు. యూపి, బీహార్‌నుంచి విద్య ఉపాధికోసం ప్రజలు ఢిల్లీకి వస్తారని, కొన్నేళ్లనుంచి బిజెపి, కాంగ్రెస్ పార్టీలు ఈ ప్రజల అవసరాలను గుర్తిం చడం మానేశాయన్నారు. తాను సిఎం అయ్యాక వారి కాలనీలను అభివృద్ధి పరచి జీవన ప్రమాణాలు మెరుగుపరిచానని మాజీ సీఎం గుర్తు చేసారు.

# ప్రాజెక్టులు గుజరాత్‌కు పోతున్నాయి..

## మహారాష్ట్ర యువత ఉపాధినిసైతం లాగేస్తున్నారు

## ఎన్నికల ప్రచారంలో ప్రియాంక గాంధీ ధ్వజం



**ముంబయి, నవంబరు 17:** ఫాక్స్‌కాన్, ఎయిర్ బస్‌ప్రాజెక్టులను గుజరాత్‌కు తరలించడం వల్లనే మహారాష్ట్ర యువతకు ఉద్యోగాలు లేకుండా పోతున్నాయని కాంగ్రెస్ కార్యదర్శి వాయనాడు కాంగ్రెస్ అభ్యర్థి ప్రియాంకగాంధీ వాద్రా ఆరోపించారు. మహారాష్ట్ర ఎన్నికల ర్యాలీలో పాల్గొన్న ఆమె బిజెపిపైనా, ఎన్డీయే సర్కారుపైనా విమర్శల దాడిచేసారు. మహారాష్ట్రలో 2.5 లక్షలకుపైగా పోస్టులు ఖాళీగా ఉన్నాయని ఆమె అన్నారు. యువత తమ నైపుణ్యాలను మెరుగు పరుచుకుంటూ కొత్త విషయాలను నేర్చుకుంటున్నా కూడా రాష్ట్రప్రభుత్వం వారికి ఉద్యోగావకాశాలు కల్పించడంలేదని మండిపడ్డారు. యువతకు ఉద్యోగాలు ఇవ్వడంతో మహాయుతి ప్రభుత్వం విఫలం అయ్యిందనిదుయ్యబట్టారు. రాష్ట్రంలో ఉన్న సమస్యలనుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకు మహాయుతి నాయకులు లడ్కీబిహిన్ వంటిపథకాలు తెరపైకి తెచ్చారని విమర్శించారు. ప్రజలు వారి మాయమాటలను నమ్మకుండా అభివృద్ధిగురించి ఆలోచించాలని మహిళలు డబ్బుకోసం కాకుండా మెరుగైన జీవితంకోసం ఓటువేయాలని పిలుపునిచ్చారు. ప్రతిపక్ష మహావికాస్ అగాఢి అధికారంలోకి వస్తే సోయాబీన్ పంట క్వింటాలుకు రూ.7వేలు కనీస మద్దతుధర ఇస్తామన్నారు. సమిష్టిగా ఉంటే భద్రతతో ఉండవచ్చని బిజెపనిచేస్తున్న నినాదాలు పేద ప్రజలకోసం కాదని పెద్దపెద్ద వానయపారాలుచేస్తున్న వారి మిత్రులు ఐక్యంగా ఉండాలని ఆయన సూచిస్తున్నారని అన్నారు. ఆ పార్టీ ఎవరి అభివృద్ధిగురించి కృషిచేస్తున్నదో దేశం మొతానతనికి తెలుసని అన్నారు. పదేళ్ల మోడా పాలనలో రైతులు కార్మికులు కాదువ్యాపారవేత్తలపరిశ్రమలు భద్రంగా ఉన్నాయని అన్నారు. విమానాశ్రయాలు ఓడరేవులు దేశంలోని పలు ప్రధాన కంపెనీలు ఆదాని అధీనంలో ఉన్నాయని గుర్తుచేసారు. ప్రభుత్వ విధానాలు ఒక వ్యక్తికి అనుకూలంగా ఉండేలా మోడీ మార్పులు చేస్తున్నారని ప్రియాంక గాంధీ ఆరోపించారు. దేశానికి చెందిన ఆస్తులను ఒకరికి కేటాయించడానికి చూపించే నిబద్ధత యువతకు ఉద్యోగాలు కల్పించడంపై కూడా ఉండాలన్నారు. కాంగ్రెస్ హయాంలో రాజకీయ నాయకులు ప్రజలకు జవాబుదారీగా ఉండేవారని, ప్రస్తుత ఎన్డీయే సర్కారు హయాంలో అదే కొరవడిందన్నారు. ఎంవిఎ అధికారంలోకి వస్తే ఉపాధి కల్ప,, ప్రజల అభివృద్ధే లక్ష్యంగా పరిపాలన సాగిస్తామని హామీ ఇచ్చారు. నవంబరు 20న జరగనున్న ఎన్నికల్లో మహాయుతి కూటమికి ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలన్నారు.

# అంబులెన్స్‌కు దారి ఇవ్వని కారు యజమాని రూ. 2.5 లక్షల జరిమానా.. డ్రైవింగ్ లైసెన్స్ రద్దు





**తిరువనంతపురం, నవంబరు 17:** వాహదారుడికి కేరళ పోలీసులు షాక్ ఇచ్చారు. ఏకంగా రూ.2.5లక్షల విధించడంతోపాటు సదరు వాహనదారుడి డ్రైవింగ్ లైసెన్స్‌ను సైతం రద్దు చేశారు. అంబులెన్స్‌లో ఉన్న పేషెంట్‌ను ఆస్పత్రికి తరలిస్తుండగా వాహనం యజమాని దారి ఇవ్వకపోవడంతో పోలీసులు చర్యలు తీసుకున్నారు. ప్రస్తుతం దీనికి సంబంధించి విడియో వైరల్‌గా మారింది. సాధారణంగా వాహనంలో ప్రయాణిస్తున్న సమయంలో ఎవరైనా హారన్ ఇచ్చిన సంద ర్భంలో దారి ఇస్తుంటారు. ముఖ్యంగా అంబులెన్స్‌లు వచ్చిన సందర్భంలో ఎట్టి పరిస్థితుల్లోనైనా దారి ఇచ్చేందుకు ప్రయత్నిస్తుంటారు. కానీ, ఓ ప్రబుద్ధుడు మాత్రం అం బులెన్స్‌కు దారి ఇవ్వకుండా డ్రైవర్‌ను ఇబ్బందులకు గురిచేశాడు. ఈ ఘటన కేరళలో చోటుచేసుకుంది. ప్రాణాపాయ స్థితిలో ఉన్న ఓ రోగిని అంబులెన్స్‌లో ఆస్ప త్రికి తరలిస్తున్నారు. ఎదురుగా వెళ్తున్న కారు ను దాడి అంబులెన్స్ ముందుకు వెళ్లేందుకు ప్రయ త్నించగా ఏమాత్రం సైడ్ ఇవ్వలేదు. అంబు లెన్స్ సైరెన్ మోగుతున్నా వాహనం హారన్ ఇస్తున్నా కారు యజమాని ఇదేమీ పట్టించు కోలేదు. అయితే, అంబులెన్స్‌లోనే ఉన్న మరో వ్యక్తి కారు యజమాని ప్రవర్తనను విడియో తీసి సోషల్ మీడియాలో పోస్టు చేశారు. ప్రస్తుతం ఈ విడియో తెగ వైరల్ అయ్యింది. ఈ క్రమంలో కేరళ పోలీసులు స్పందించారు. సదరు కారు యజమాని ఇంటికి వెళ్లి రూ. 2.5 లక్షల జరిమానా విధించారు. అంతటితో ఆగకుండా డ్రైవింగ్ లైసెన్స్‌ను సైతం రద్దు చేసినట్లు తెలుస్తున్నది. కారు యజమాని తీరుపై పలువురు యూజర్లు విమర్శలు గుప్పించారు. రోడ్డు భద్రతా నియ మాలు, చట్టాల్లో భాగంగా అంబులెన్స్‌లకు దాకి ఇవ్వడం ఓ ముఖ్యమైన అంశమని, దానికి దారి ఇవ్వని వారు శిక్షార్హులని నిర్ధారించగలరా? అంటూ ఓ యూజర్ కేంద్రమంత్రి నితిన్ గడ్కరీనిట్యాగ్ చేశారు. కారు యజమాని ప్రవర్తన సిగ్గుచేటని ఒకరు.. కొందరిలో కనీస స్పృహ లేకుండా పోతుందని మరో యూజర్ పేర్కొన్నారు.

# మణిపూర్ సిఎం నివాసంపై నిరసనకారుల దాడులు



**ఇంఫాల్, నవంబరు 17:** మణిపూర్‌లో మళ్లీ అల్లర్లు చెలరేగుతున్నాయి. మిలిటెంట్లు పేట్రేగిపోతున్నారు. ముఖ్యమంత్రి బీరేన్‌సింగ్‌వ్యక్తిగత నివాసంపై నిరసనకారులు దాడులకు దిగినట్లుపోలీసులు తెలిపారు. భద్రతా బలగాలు, నిరసనకారులకుమధ్య ఘర్షణ చోటుచేసుకుంది. సీఎం అల్లుడి నివాసం సహా ముగ్గురుమంత్రులు ఆరుగురు ఎమ్మెల్యేల నివాసాలపైనా దాడులు జరిగాయి. వారిఇళ్లల్లోకి నిరసనకారులు చొరబడి ఫర్నిచర్ వాహనాలను ఇతర సామగ్రిని తగలబెట్టారని పోలీసులు తెలిపారు. అంతటితో ఆగకుండా శనివారం అర్థరాత్రి దాటినతర్వాత జిరిబామ్ పట్టణంలోని పలు నివాసాలు, రెండు ప్రార్థనామందిరాలపై దాడులుచేసి నిరసనకారులు నిప్పుపెట్టారు. వారిని చెదరగొట్టేందుకు భద్రతా బలగాలు టియర్‌గ్యాస్‌ణు ప్రయోగించాయి. ఈ ఘటనల నేపథ్యంలో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో కర్ఫ్యూ విధించారు. ఇంటర్నెట్ సేవలను కూడా నిలిపివేసారు. అల్లర్లపై కేంద్ర హోంశాఖ అప్రమత్తం అయింది. హింసాత్మక చర్యలకు పాల్పడేవారిపై తీవ్రచర్యలు తీసుకోవాలని భద్రతా బలగాలకు ఆదేశించింది. మణిపూర్‌లో మళ్లీ ఘర్షణలు చెలరేగుతుండటంతో పరిస్థితులు మరింత తీవ్రస్థాయికి చేరుకుంటున్నాయని కాంగ్రెస్ అగ్రనాయకుడు రాహుల్ గాంధీ ఆందోళన వ్యక్తంచేసారు. శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించినమణిపూర్‌లో ప్రధాని మోడీ పరనయటించి శాంతిభద్రతలు నెలకొనేటట్లు చర్యలు తీసుకోవాలన్నారు. మిజోరమ్‌కు చెందిన విద్యార్థి సంఘం మిజోజిర్లాయ్ పాల్ ఈసంఘటనపై స్పందిస్తూ మణిపూర్‌లో హింసాత్మక ఘటనలు కొనసాగుతుండటంతో అక్కడ ఉన్న మిజోరం విద్యార్థులభద్రతకు తక్షణ చర్యలు తీసుకోవాలని కేంద్రాన్ని కోరింది. నిర్వాసితుల శిబిరంనుంచి గత సోమవారం ఆరుగురు మైయిటీ తెగ వ్యక్తులు కనిపించకుండాపోయి ఆ తర్వాత వారి మృతదేహాలు వెలుగులోకి వచ్చాయి. అస్సాం మణిపూర్ సరిహద్దుల్లో జిరీ, బరాక్ నదుల సంగమ ప్రాంతంలో లభించడంతో ఆగ్రహించిన మైయిటీ తెగ ప్రజలుభారీ ఎత్తున నిరసన ప్రదర్శనలు నిర్వహించారు.

# ఘన వ్యర్థాల నిర్వహణకు 2016 నిబంధనలు అమలు తప్పనిసరి: సుప్రీంకోర్టు



**న్యూఢిల్లీ, నవంబరు 17:** దేశ రాజధాని ఢిల్లీలో ఘన వ్యర్థాల నిర్వహణపై సుప్రీం కోర్టు అసం తృప్తి వ్యక్తం చేసింది. సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ రూల్స్–2016 అమలులో ప్రభుత్వ ఏజెన్సీలన్నీ విఫలమయ్యాయంటూ ఆగ్రహం వ్యక్తంచేసింది. స్టేక్ హోల్డర్లందరితో సమావేశం ఏర్పాటు చేసి ఈ అంశంపై చర్చించాలని చీఫ్ సెక్రటరీని సుప్రీంకోర్టు ఆదేశించింది. ఢిల్లీలో 2016 నాటి నిబంధనలు సక్రమంగా అమలు చేయడం కీలకమని చెప్పింది. జస్టిస్ అభయ్ ఎస్ ఓకా, జస్టిస్ అగస్టీన్ జార్జ్ మసీహ్ ధర్మాసనం ఈ నెల 11న జారీ చేసిన ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది. అధికారులందరూ సమస్య పరిష్కారంపై ఏకతాటిపైకి రాలేదని 2016 నాటి ఆదేశాల అమలుకు సంబంధించి గడువును చెప్పకపోతేతామే కఠినమైన ఆదేశాలు జారీ చేయాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. నిబంధనలకు అనుగుణంగా కోర్టుకు నివేదిక సమర్పించాలని స్టేక్ హోల్డర్లను సుప్రీంకోర్టు ఆదేశించింది. సమావేశం ఏర్పాటు చేసి అభిప్రాయాలను చెప్పేందుకు డిసెంబరు 13వరకు గడువు విధించింది. ఇతర కేసుల్లో మాదిరిగానే నిబంధనలు కాగితాలకే పరిమితయ్యాయని పేర్కొంది. ఢిల్లీ–ఎన్‌సిఆర్‌లో నిబంధనలు అమలు చేయడంలో విఫలమైతే దేశంలోని ఇతర నగరాల్లో ఏం జరుగుతుందో ఊహించవచ్చని చెప్పింది. ఈ అంశంపై విచారణను వచ్చే 16వ తేదీకి వాయిదా వేసింది. ఢిల్లీ, ఎన్‌సిఆర్ ప్రాంతంలో కాలుష్యంపై సుప్రీంకోర్టులో ఘనవ్యర్థాల నిర్వహణ అంశం ప్రస్తావనకు వచ్చింది. 2026 నాటికి దేశ రాజ ధానిలో ప్రతిరోజూ ఉత్పతిత్త అయ్యే 11,000 టన్నుల ఘన వ్యర్థాలను ప్రాసెస్ చేసేసామర్థ్యాన్ని మించి పోతుందని ఢిల్లీ ఎండిసి అక్టోబరు 18న సుప్రీంకోర్టుకు తెలిపింది. జూలై 26న దేశ రాజధానిలో సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ నిబంధనలను సరిగ్గా అమలు చేయకపోవడంపై సుప్రీంకోర్టు ఆందోళన వ్యక్తం చేసింది. ఢిల్లీలో ప్రతిరోజూ 3వేల టన్నులకుపైగా ఘనవ్యర్థాలు శుద్ధికాకుండా మిగిలిపోతున్నాయని ఇది ప్రజారోగ్యంపై దుష్ప్రభావాలు చూపుతుందని పేర్కొంది.దేశరాజధానిలో రోజుకు 11,000 టన్నులకు పైగా ఘనవ్యర్థాలు ఉత్పత్తి అవుతుండగా, ప్రాసెసింగ్‌ప్లాంట్ల రోజువారీ సామర్థ్యం 8,073 టన్నులు ఉందంటూ సుప్రీంకోర్టు ఎండిని మందలించింది.

# బిజెపి నేత నవ్‌నీత్ కౌర్‌పై పార్టీ ర్యాలీలోనే దాడులు

**ముంబయి, నవంబరు 17:** మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ప్రచారం రేపటితో అంటే సోమవారం సాయంత్రంతో సమాప్తం అవుతుంది. ఈక్రమంలోనే రాజకీయ పార్టీలన్నీ తమ ప్రచారాన్ని మరింత ఉధృతంచేసాయి. అలాంటి వేళ




ఎన్నికల ర్యాలీలో పాల్గొన్న బిజెపినేత మాజీ ఎంపి నవనీత్‌రాణాపై పలువురు వ్యక్తులు దాడికి దిగారు. అమ్రావతిలో దరియాపూర్ సమీపం లోని ఖల్లార్‌గ్రామంలో ఆదివారం ఈ దాడి జరిగింది. ఎన్నికల ప్రచారంలోభాగంగా పార్టీ అభ్యర్థికి మద్దతుగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నవనీత్‌రాణా ప్రసంగిస్తున్న సమ యంలో పలువురు వ్యక్తులు ఆమె ప్రసంగానికి అడ్డుతగిలారు. ఆమె అవేమీ పట్టించుకోకుండా తన ప్రసంగం పూర్తి చేసారు. అనంతరం సభా వేదికపైనుంచి ఆమె దిగుతున్న సమ యంలో పలువురు వ్యక్తులు ఆమెతోపాటువెంట ఉన్న పార్టీ మద్దతుదారులపై కుర్చీలువిసిరారు. దీనితో ఆమె స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేసారు. నిందితులను పట్టుకోకుంటే హిందూ సంఘాలు ఆందోళనకు దిగుతా యని ఆమె హెచ్చరించారు. ఇపుడు ఈ దాడిఘటన విడియోవైరల్ అయింది. పోలీసులు కేసు దర్యాప్తులో భాగంగా నింది తులను గుర్తించేందుకు కృషి చేస్తున్నారు.

# ప్రాణహాని ఉంది, రక్షణ కల్పించండి

## మాజీ ఇంటెలిజెన్స్ అధికారి వికాస్ యాదవ్ కోర్టుకు నివేదన



**న్యూఢిల్లీ, నవంబరు 17:** సిక్కు వేర్పాటువాది గురుపత్వంత్‌సింగ్ పన్ను హత్యకు కుట్రకేసులో భారత మాజీ ఇంటెలిజెన్స్ అధికారి వికాస్ యాదవ్‌పై అమెరికా అభియోగాలు నమోదు చేసిన క్రమంలో తనకు ప్రాణహాని ఉందని వికాస్ ఢిల్లీకోర్టును ఆశ్రయించారు. తనపై నమోదయిన కేసు నిరాధారమైనదని, తనపై తప్పుడు అభియోగాలు నమోదుచేసారని రెం డుపేజీల అభ్యర్థనలో పేర్కొన్నారు. మరోవైపు ఆయన న్యాయబృందం సైతం వికాస్‌భద్రత గురించి ఆందోళన వ్యక్తంచేసింది. కేసు విచా రణకు హాజరుకాకుండామినహాయింపు ఇవ్వాలని కోర్టును కోరింది. ఈ అభ్యర్థనను ఆమోదించిన న్యాయస్థానం వచ్చే ఏడాది ఫిబ్రవరి 3న జరిగే విచారణకు రావాలని కోరింది. అమెరికా గడ్డపై పన్ను హత్యకు కుట్ర జరిగిందని, దాన్ని తాము భగ్నంచేసామని అగ్రరాజ్యం గత ఏడాది ఆరోపించింది. భారత ఉద్యోగితో కలిసి పన్ను హత్య చేసేందుకు నిఖిల్‌గుప్తా కుట్రచేసారని అమెరికా ప్రాసిక్యూటర్లు ఆరోపించారు. ఇప్పటికే చెక్‌రి పబ్లిక్‌జైలులో ఉన్న నిఖిల్‌ను అమెరికాకు అప్పగిం చినట్లు కూడా వార్తలు వచ్చాయి. అమెరికా కోర్టు భారత ప్రభుత్వానికి సమన్లుకూడా పంపించింది. ఈ ఆరోపణలు తీవ్రంగా ఖండించిన భారత్ దర్యాప్తునకు ఒక ప్రత్యేక కమిటీ నియమించింది. ఈక్రమంలోనే ఇటీవల భారత అధికారుల బృందంఅమెరికాలోని విదేశాంగ శాఖ, న్యాయశాఖ అధికారులతో సమావేశం అయ్యారు. ఈ అభియోగాల్లో పేర్కొన్న భారత అధికారి ప్రస్తుతం ప్రభుత్వంలో పనిచేయడంలేదని న్యూఢిల్లీ అధికారులు తమకు తెలిపారని అమెరికా విదేశాంగమంత్రి మాథ్యూ మిల్లర్ వెల్లడించారు. ఈ బృందం పర్యటన ముగిసిన తర్వాతనే వికాస్‌యాదవ్‌పై అగ్రరాజ్యం అభియోగాలు నమోదు చేసింది. గత ఏడాది డిసెంబరు 18న, కిడ్నాప్, దోపిడి కేసులో వికాస్ ఆతడి అనుచరుడిని ఢిల్లీపోలీసులు అరెస్టు చేసారని తేలింది. దీనిపై ఈ ఏడాది మార్చిలో ఛార్జిషీటు దాఖలు చేయగా ఆమరుసటినెలలోనే వికాస్‌కు బెయిల్ మంజూరయింది.



# హైపర్‌సోనిక్ క్షిపణి విజయవంతం

**న్యూఢిల్లీ, నవంబరు 17:** భారత్ తొలిసారిగా సుదూర లక్ష్యం ఛేదించే హైపర్‌సోనిక్ క్షిపణిని పరీక్షించి విజయవంతం అయింది. ఆదివారం ఉదయం కేంద్ర రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ వెల్లడించారు. ఈ పరీక్షతో భారత్ దీర్ఘశ్రేణి హైపర్ సోనిక్ క్షిపణులున్న దేశాల జాబితాలోచేరింది. 1500 కిలోమీటర్ల దూరంలో ఉన్న లక్ష్యాలను ఇది ఛేదిస్తుంది. వివిధ రకాల వార్‌హెడ్‌లను అమర్చేలా ఈ క్షిపణిని డిజైన్‌చేసారు. ఒడిశా తీరంలోని డాక్టర్ ఎపిజె అబ్దుల్‌కలామ్ ఐలాండ్‌లో ఈపరీక్ష నిర్వహించారు. అత్యాధునిక మిలిటరీ టెక్నాలజీని సాధించిన అతికొద్దిదేశాల జాబితాలో ఇపుడు భారత్‌కూడా చేరిందని రక్షణశాఖ ఎక్స్‌లో పోస్టుచేసింది. పరీక్షకు సంబంధించిన విడియోకూడా జతచేసింది. ఈ పరీక్ష సమయంలో క్షిపణి గమనాన్ని వివిధ వేదికలనుంచి అత్యంత అప్రమత్తంగా ట్రాక్ చేసారు. చివరిదశలో అత్యంత కచినచతత్వంతో లక్ష్యాన్ని ఢీకొన్నట్లు డిఆర్‌డిఒ వెల్లడించింది. హైదరాబాద్‌లోని డాక్టర్ ఎపిజె అబ్దుల్‌కలామ్ మిసైల్ కాంప్లెక్స్‌లో దీనిని రూపొందించారు. దేశంలోని ఇతర డిఆర్‌డిఒ ల్యాబ్‌లు పరిశ్రమలు సహకరించాయి. సైనిక దళాలకు చెందిన కీలక అధికారులు శాస్త్రవేత్తల సమక్షంలో ఈపరీక్ష జరిగింది. శబ్దవేగానికి ఐదు రెట్లకంటే అధిక వేగంతో ఈక్షిపణి ప్రయాణిస్తుంది. అంటే సుమారు గంటకు 6200 కిలోమీటర్లకుపైగా వేగం అన్నమాట ఈ క్షిపణుల సాంకేతికతకు పదును పెడితే గంటకు 24,140 కిలోమీటర్ల వేగాన్ని అందుకుంటాయి. అంత స్పీడ్‌లోకూడా శత్రుదేశాల రాడార్లు, గగనతల రక్షణవ్యవస్థలకు చిక్కకుండా తన దిశనను మార్చుకునే శక్తి దీని గ్లైడ్ వెహికల్‌కు ఉంటుంది. దీనికి ఘన ఇంధన ఇంజన్ అమర్చి ఉండటంతో సుమారు 30 కిలోమీటర్ల ఎత్తుకు చేరుతుంది. అక్కడినుంచి రాకెట్ ఇంజిన్ విడిపోతుంది. దీనికి అమర్చిన గ్లైడ్ వెహికల్ లక్ష్యం దిశగా దూసుకుపోతున్నది. అదే ఖండాంతర క్షిపణులు అయితే భూమినుంచి చాలా ఎత్తుకు వెళ్లి బాలిస్టిక్ గమనంలో లక్ష్యంపై పడతాయి. వీటిని రాడార్లుట్రాక్‌చేయడం చాలా తేలిక. కానీ హైపర్‌సోనిక్ క్షిపణి పూర్తిగా భిన్నం. ఇది రాడార్‌పరిధిలోకి వచ్చేసరికే శత్రువు స్పందించడానికి అతిస్వల్ప సమయం ఉంటుంది. దీనితో లక్ష్యాన్ని తేలిగ్గా ఛేదిస్తుంది. ప్రచ్ఛన్న యుద్ధకాలంలో ధ్వనివేగంతోపోటీపడే ఆయుధాలకోసం అమెరికా, సోవియట్ యూనియన్‌లు తీవ్రంగా ప్రయత్నించాయి. అదే సమయంలో ఐక్యరాజ్యసమితి బాహ్య అంతరిక్ష ఒప్పందంలోని లొసుగులను వాడుకుని దిగువ భూకక్ష్యను పాక్షికంగా ఉపయోగించుకునే ఫోబ్స్ ఆయుధాలను తయారు చేయడం ఆరంభించాయి. సోవియట్ యూనియన్ విచ్ఛిన్నం తర్వాత అమెరికా ఆప్రాజెక్టులనుంచి బయటకు వచ్చేసింది. రష్యాసైతం తగిన నిధులు లేక పోవడంతో వాటిని అటకెక్కించింది. 1972లో చేసుకున్న క్షిపణి నిరోధక ఒప్పందంనుంచి 2002లో అమెరికారష్యాలు బయటకు వచ్చేసాయి. ఆతర్వాత క్షిపణిరక్షణ వ్యవస్థలను బలోపేతం చేయడంపై అమెరికా దృష్టిపెట్టింది. రక్షణ వ్యవస్థలను ఛేదించి దాడిచేసే హైపర్‌సోనిక్ ఆయుధాలను రష్యా అభివృద్ధిచేసింది. వాటినుంచి పుట్టుకొచ్చిందే అవన్‌గార్డ్ క్షిపణి. చైనా కూడా తొలిసారి 2017లో డిఎఫ్–17 మధ్యశ్రేణి క్షిపణి అమర్చిన హైపర్‌షోనిక్ ఆయుధాన్ని పరీక్షించింది..చైనా లాంగ్‌మార్చ్ రాకెట్‌తో ఫోబ్స్‌ను పోలిన ఆయుధాన్ని పరిశీలించింది. అమెరికా సైతం తాజాగా హైపర్‌సోనిక్ పరిజ్ఞానాన్ని విజయవంతంగడా పరీక్షించింది. మరోవైపు భారత్, ఆస్ట్రేలియా,ఫ్రాన్స్, జర్మనీ,జపాన్ ఉతనతరకొరియాలు ఈ తరహా పరిజ్ఞానం కోసం ప్రయోగాలు కూడా ముమ్మరంచేస్తే ముందు భారత్ ఈదిశగా ఘనవిజయం సాధించింది.

# హోంమంత్రి అమిత్‌షా ప్రచారానికి బ్రేక్



**ముంబయి, నవంబరు 17:** మహారాష్ట్ర ఎన్నికల ప్రచారం తుది అంకానికి చేరిన నేపథ్యంలో ఆదివారం అనూహ్య పరిణామాలు చోటుచేసుకున్నాయి. మహారాష్ట్రలో కేంద్ర హోంమంత్రి అమిత్‌షా నిర్వహించాల్సిన పర్యటన రద్దయింది. షెడ్యూలు ప్రకారం నాలుగు ర్యాలీల్లోకేంద్ర మంత్రి పాల్గొనాల్సి ఉంది. కతోల్, సవ్నేర్, నాగ్‌పూర్ జిల్లా గడ్చిరోలి, వార్ధా జిల్లాల్లో కేంద్రమంత్రి ప్రచారం నిర్వహించాలి. ఈ ప్రాంతంలో గట్టిపట్టు సాధించే వ్యూహంతోనే బిజెపి ముందుకు సాగుతోంది. అయితే పాలనాపరమైన అనివార్యపరిస్థితుల కారణంగా ర్యాలీలను రద్దుచేసుకుని అమిత్‌షా ఢిల్లీకి వెళ్లారని బిజెపి విదర్భ సంస్థాగత కార్యదర్శి వెల్లడించారు. అమిత్‌షాకు బదులుగా ఆయన పాల్గొనే ర్యాలీల్లో కేంద్ర వ్యవసాయశాఖమంత్రి శివరాజ్‌సింగ్‌చౌహాన్, మాజీ మంత్రి స్మృతి ఇరాని సహా పలువురు బిజెపి సీనియర్ నాయకులు పాల్గొన్నారు. దీనికిముందు అమిత్‌షా సోషల్‌మీడియా ఎక్స్‌ద్వారా బాలాసాహెబ్ థాకరే వర్థంతి సందర్భంగా నివాళులర్పించారు. సనాతన ధర్మం, జాతీయ ప్రయోజనాలకు బాలాసాహెబ్ తన జీవితం అంకితంచేసారని సిద్ధాంతాలకు కట్టుబడే విషయంలో ఎప్పుడూ చర్చ వచ్చినా బాలాసాహెబ్ ఆదర్శంగా నిలుస్తారన్నారు. సనాతన సంస్కృతి సాంప్రదాయాలకు అనేక సవాళ్లు ఎదురైన సమయంలోనూ సిద్ధాంతాలకు కట్టుబడి బాలాసాహెబ్ నిలిచారని ప్రశంసించారు. కాగా మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ఒకే విడతలో నవంబరు 20న జరుగుతాయి. నవంబరు 23న ఫలితాలు ప్రకటిస్తారు. సీఎం ఏక్‌నాథ్‌షిండే సారథ్యంలోని శివసేన ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ ఎన్సీపీతో కలిసి మహాయుతి సర్కారు మళ్లీ అధికారంలోకి వచేస్తున్నట్లు బిజెపి ఎంతో ధీమాగా ఉంది. లోక్‌సభ ఎన్నికల ఫలితాలే అసెంబ్లీ ఎన్నికల్లోనూ తమకు విజయం తెస్తాయని విపక్ష ఎంవిఎ కూటమిలోని కాంగ్రెస్ ఎన్సీపీ ఎస్పీ, శివసేనథాకరే, కాంగ్రెస్‌లు గట్టి నమ్మకంతో ఉన్నాయి.

# ఖమైనీ వారసుడిగా కుమారుడు మొజ్తాబా ఖొమైనీ



**టెహ్రాన్, నవంబరు 17:** ఇరాన్ సుప్రీం నేత అయతుల్లా అలీ ఖమేనీ ఆరోగ్యపరిస్థితి విషమించడంతో ఆయన వారసుడు ఎవరన్న అంశంపై పతాక స్థాయిలో చర్చలు జరిగాయి. ఖమేనీ వారసు డిగా తన రెండోకుమారుడు మోజ్తాబా ఖమేనీని నియమించినట్లు తెలుస్తోంది. అయితే ఈ అంశం అత్యంత గోప్యంగా ఉంచాలని అక్కడ అధికారులను హెచ్చరించారని సమాచారం. 60 మంది అసెంబ్లీ సభునయలతో సెప్టెంబరు 26న ఖమేనీ సమావేశం నిర్వహించి ఆ సమయంలో మోజ్తాబాను తన వారసుడిగా నియమిస్తున్నట్లు చెప్పారన్న కథనాలు వచ్చాయి. ఆయన నిర్ణ యంపై మొదట వ్యతిరేకత వ్యక్తం అయినప్పటికీ ఆ తర్వాత ఏకగ్రీవంగా అంగీకరించినట్లు తెలుస్తోంది. మరోవైపు ఈ విషయాన్ని అత్యం త గోప్యంగా ఉంచాలని లీక్‌లకు పాల్పడితే తీవ్ర పరిణామాలు ఎదుర్కొంటారని కూడా ఖమైనీ హెచ్చరించారరని సమాచారం. ఆదేశంలో ప్రస్తుతం నెలకొన్న ఆందోళన పరిస్థితుల కారణంగా మొజ్తాబా నియామకాన్ని రహస్యంగా ఉంచారని అధికారవర్గాలు కూడా ధృవీకరించాయి. 1989లో రుహోల్లాఖొమైనీ మృతి తర్వాత ఆదేశ సుప్రీం లీడర్‌గా అలీఖమేనీ బాధ్యతలు చేపట్టారు. ప్రస్తుతం ఆయన వయసు 85 ఏళ్లు వాస్తవానికి ఆయన వారసుడిగా భావించిన ఇబ్రహీం రైసీ ఇటీవల హెలికాప్టర్ ప్రమాదంలో మరణించినప్పటికీ అలి ఖమేనీ ఆరోగ్యం విష మించడంతో ఆయన అధికారిక గృహంలోనే వైద్యులు చికిత్స అందిస్తున్నారు.

# దక్షిణ కొరియాకు లౌడ్ స్పీకర్లతో చిత్రవధ

## ఉత్తర కొరియా వింత చేష్టలు!



**ప్యాంగ్‌యాంగ్, నవంబరు 17:** ఉభయ కొరియా దేశాల మధ్య నిత్యం పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటుంది. దీనికి తోడు ఉత్తర కొరియా అధినేత కిమ్ జోంగ్ ఉన్ గతంలో తన చెత్త (చెత్త బెలూన్ల) ఆలోచనలతో శత్రు దేశంలోని ఇళ్లు, ఎయిర్‌పోర్టులు, రోడ్లపై రాకపోకలకు అంతరాయం సృష్టించాడు. ఇప్పుడు మరో విచిత్ర ఆలోచనతో దక్షిణ కొరియా సరిహద్దులో మెటాలిక్ గ్రైండింగ్ చేస్తూ ఆ శబ్దాలను అక్కడి ప్రజలకు లౌడ్ స్పీకర్లను ఏర్పాటు చేసి మరీ వినిపిస్తూ నరకం చూపిస్తున్నాడు. కిమ్ వింత చేష్టలను భరించలేక దక్షిణ కొరియా అధికారులు తలలు పట్టుకుంటున్నారు.

దక్షిణ కొరియాలోని మిలిటరైజ్డ్ జోన్ (డిఎంజడ్) సమీపంలోని ఓ చిన్న గ్రామం డాంగ్సన్. ఉత్తర కొరియా భరించలేని శబ్దం వచ్చే బాంబులను పేల్చడం, మెటాలిక్ గ్రౌండింగ్, ఫిరంగి కాల్పుల వంటి శబ్దాలను లౌడ్‌స్పీకరర్లు ఏర్పాటు చేసి వినిపిస్తూ 24 గంటలు తమను ఇబ్బందులకు గురిచేస్తోందని డాంగ్సన్ గ్రామస్థులు వాపోతున్నారు. ఆ శబ్దాలను చిన్న పిల్లలు, వృద్ధులు భరించలేకపోతున్నారని, ప్రజలంతా నిద్రలేమి, తీవ్రమైన తలనొప్పి, ఒత్తిడితో బాధపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇరు దేశాల మధ్య జరుగుతున్న యుద్ధంలో ఉత్తర కొరియా తమను పావులుగా వాడుకుంటోందని అన్నారు. అగ్రరాజ్యం అమెరికాతో దక్షిణ కొరియా చేపట్టే సైనిక విన్యాసాలకు స్పందనగా కిమ్ ఇటువంటి ప్రతీకార చర్యలకు పాల్పడుతున్నారని అధికారులు పేర్కొన్నారు. ఉత్తర కొరియా చర్యల వల్ల డాంగ్సన్ నివాసితులకు ఇబ్బందులు కలగకుండా వారి ఇంటి తలుపులు, కిటికీలను స్టైరోఫోమ్‌తో మూసివేస్తున్నామని,ప్రజలు బయటకు రాకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

కొరియా ఇన్‌స్టిట్యూట్ ఫర్ నేషనల్ యూనిఫికేషన్ మాజీ అధిపతి కో యు–హ్వాన్ మాట్లాడుతూ ఉభయ కొరియా దేశాలు ప్రతీకర దాడులను ఆపేసి.. తమ పాత ఒప్పదాలకు కట్టుబడి ఉండాలని పిలుపునిచ్చారు. ఇప్పటికే ఉత్తర కొరియా అంతర్జాతీయ చట్టాలను ఉల్లంఘిస్తూ దక్షిణ కొరియా ప్రజల భద్రతకు తీవ్ర ముప్పు కలిగించిందని, చెత్త బెలూన్లు ప్రయోగించి అక్కడి విమానాలు, ఓడల సర్వీసులకు అంతరాయం కలిగించిందని అన్నారు. ఇవన్నీ చూస్తుంటే ఇరు దేశాల మధ్య ఉన్న ఘర్షణను మరింత తీవ్రం చేయడానికి కిమ్ ప్రయత్నిస్తున్నట్లు స్పష్టమవుతోందని పేర్కొన్నారు.

పశ్చిమగోదావరి,ఏలూరు వార్త

# చేయూతనిస్తే శిఖరానికి చేరతారు

## - ప్రతిభను గుర్తించడంలో రాయల్ క్లబ్ ముందడుగు
## - పేద విద్యార్థులకు సముచిత సాయం
## - దాత సాయంతో పది లక్షలు అందజేత



ప్రభాతవార్త నరసాపురం :నరసాపురం లోని గన్నాబత్తుల పెద్దతాత తులసమ్మ తెలగా కళ్యాణ మండపం నందు ఆదివారం సాయంత్రం రాయల్ క్లబ్ నరసాపురం వారిచే రెండు వందల మందికి పైగా ప్రతిభ గల విద్యార్థులకు దాతల ద్వారా సేకరించిన పది లక్షల రుపాయలు స్కాలర్ షిప్స్ గా ఇచ్చారు. ఈ కార్యక్రమానికి రాయల్ క్లబ్ అధ్యక్షులు జక్కం బాబ్జీ అధ్యక్షతవహించారు. ఈ కార్యక్రమంనకు ముఖ్య అతిథిగా దానశీలి తులసీ రామచంద్ర ప్రభు , చైర్మన్ తులసీ సీడ్స్ గుంటూరు మరియూ గౌరవ అతిథిగా శీకాలం రాంబాబు , చైర్మన్ రాయల్ సర్వీస్ ట్రస్టు మరియూ అందే కాశీ విశ్వేశ్వరరావు, మేనేజింగ్ పార్టనర్ ఎ కె వి ఆర్ ఇ ఇన్ఫ్రా, విశాఖపట్నం వారు పాల్గొన్నారు. తులసీ రామ చంద్ర ప్రభు మాట్లాడుతూ దేశంలో విద్యార్థులకు ప్రతిభకు కొరవ లేదు. కొంచెం ఆర్థిక సాయం అందిస్తే ఉన్నత శిఖరాలకు చేరకోగలరని చెప్పారు. తదుపరి ఈ కార్యక్రమంనకు విరాళాలు అందించిన దాతలందరినీ సన్మానించారు. అనంతరం నూతనంగా రాయల్ మహిళా క్లబ్ - నరసాపురం ప్రతిస్థాపన కార్యక్రమం జరిగింది. డాక్టర్ చినిమిల్లి సత్యనారాయణ రావు జాతీయ అధ్యక్షులు రాయల్ క్లబ్ అసోసియేషన్ ఈ కార్యక్రమంకు ఇన్స్టలేషన్ ఆఫీసర్ గా వ్యవహరించారు. ఈ మహిళా క్లబ్ కు అధ్యక్షులుగా వలవల సావిత్రి ఉపాధ్యక్షులుగా పోలిశెట్టి నళిని మరియూ చల్లా పద్మావతి , కార్యదర్శిగా కంబాల స్వర్ణ, కోశాధికారిగా మోటుపల్లి కిరణ్మయి ప్రమాణస్వీకారం చేసారు. తదనంతరం ఉలిశెట్టి శ్రీనివాస్ సినీ హీరో కు అభినందన సత్కారం చేసారు. ఈ కార్యక్రమంలో రాయల్ క్లబ్ నరసాపురం కార్యదర్శి పోలిశెట్టి గణేశ్వర



రావు. కోశాధికారి అందే వెంకట కృష్ణ, అందే రంగారావు , పోలిశెట్టి రఘురాం , రంగినీడి సుబ్బారావు, డాక్టర్ అందే రామసతీష్ ,కోటిపల్లి వెంకటేశ్వరరావు, యర్రంశెట్టి ఫణి, వినుకొండ నానాజీ వలవల రవీంద్ర నాథ్ కంబాల మామాజీ, గంటా భాస్కరరావు , సలాది రామారావు , పోలిశెట్టి సర్వేశ్వర రావు , నిప్పులేటి తారక రామారావు , దాసరి జగపతిరావు తదితరులు పాల్గొన్నారు

# పార్టీ సభ్యత్వ నమోదులో ముందుండాలి

## - గ్రాడ్యుయేట్ ఓటునమోదులో భేష్
## - పార్టీ సమన్వయ కమిటీ సభ్యుల సమావేశంలో మంత్రి రామానాయుడు





పాలకొల్లు ప్రభాత వార్త : తెలుగుదేశం పార్టీ సభ్యత నమోదులో పాలకొల్లు నియోజకవర్గం గత రెండు పర్యాయాలు వరుసగా ప్రథమ స్థానంలో ఉందని ఈసారి మనమే ముందుండి హ్యాట్రిక్ ను సొంతం చేసుకోవాలని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు అన్నారు. పాలకొల్లు కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన టిడిపి సమన్యాయ కమిటీ సభ్యుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో టిడిపి సభ్యత్వ నమోదుకు వర్గాల ప్రజల నుంచి అనూహ్య స్పందన వస్తుందని పది రోజుల్లో 30 లక్షల సభ్యత్వాల నమోదు జరిగిందన్నారు. పాలకొల్లు నియోజకవర్గానికి వస్తే పది రోజుల్లో 48 వేల 900 సభ్యత్వాలు పూర్తయ్యాయని తెలుపుతూ సభ్యత్వ నమోదు ప్రక్రియ పట్ల మంత్రి రామానాయుడు సంతృప్తి వ్యక్తం చేశారు. మిగిలిన రోజుల్లోనూ ఇదే స్ఫూర్తితో పార్టీ శ్రేణులంతా పనిచేస్తూ ప్రతి బూత్ లో రోజు 50 కి తగ్గకుండా సభ్యత నమోదు జరగాలన్నారు. ఈ విధంగా జరిగితే మంచి ఫలితాలు ఉంటాయని గత రెండు పర్యాయాలు రాష్ట్రంలో మనమే మొదటి స్థానంలో ఉన్నామని ఈసారి అది నిలుపుకోవాలని మంత్రి తెలిపారు. నియోజకవర్గంలో గ్రాడ్యుయేట్ ఓటు నమోదులో రాష్ట్రంలోనే ముందున్నామని అందుకు పార్టీ ముఖ్య నేతలను, శ్రేణులను మంత్రి రామానాయుడు అభినందించారు. ఇంకా కొంతమంది ఓటు నమోదు చేసుకోవాలని అటువంటి వారిని గుర్తించి నమోదు జరిగేలా చూడాలన్నారు. సమావేశంలో నాయకులు పాల్గొన్నా



# ఎమ్మెల్యే నాయకర్ జన్మదిన వేడుకలు - పాల్గొన్న కేంద్రమంత్రి వర్మ

## కూటమి నేతలు కార్యకర్తలతో సందడి

ప్రభాతవార్త నరసాపురం : నర్సాపురం శాసన సభ్యులు, ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ జన్మదిన వేడుకలు, జనసేన నాయకులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఉదయం నుండి అతిధులు రాకతో నర్సాపురం వాతావరణం ఓ పండుగలా మారింది . ఈ వేడుకలకు కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస్ వర్మ, రాజోలు దేవ వరప్రసాద్, ఉంగుటూరు ఎమ్మెల్యే ధర్మరాజు, మాజీ ఎమ్మెల్యే బండారు మాధవనాయుడు, మాజీ ఎమ్మెల్యే కొత్తపల్లి జానకిరామ్, నర్సాపురం టిడిపి ఇంచార్జ్ పొత్తూరి రామరాజు, మరియు నియోజకవర్గం జనసేన టిడిపి, బిజెపి నాయకులు,సర్పంచ్ లు, ఎం పి టి సి లు, నియోజకవర్గం ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# చాట్రాయి మండలంలో అయ్యప్ప సందడి

## - భారీగా జరుగుతున్న పడిపూజలు

చాట్రాయి, నవంబర్17, ప్రభాతవార్త : కార్తీకమాసం వచ్చిందంటే అయ్యప్ప స్వాములు సందడి మొదలవుతుంది. మండల కేంద్రమైన చాట్రాయిలో వేంచేసి ఉన్న శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో ఇటీవల భారీగా పడిపూజ నిర్వహించారు.వందలాది మంది భక్తులు పడిపూజ కార్యక్రమంలో పాల్గొనగా ఆలయ ప్రాంగణం అంతా అయ్యప్ప స్వామి నామస్వరణతో మారుమోగిపోయింది. పడిపూజ కార్యక్రమాన్ని భక్తుల సహకారంతో ఆలయ కమిటీ నిర్వహించగా అప్పారావు గురుస్వామి ఆధ్వర్యంలో పడిపూజ గావించారు. చాట్రాయి మండలంలో పలు గ్రామాలలో వందలాది మంది భక్తులు మాలలు వేసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించడం గత 30 సంవత్సరాలుగా ఆనువాతిగా వస్తోంది. చాట్రాయి అయ్యప్ప స్వామి దేవాలయంలో 40 రోజులు పాటు అన్నదాన కార్యక్రమాన్ని కూడా నిర్వహించడం వల్ల నిత్యం 500 మంది భక్తులకు పైగా అన్నదాన ప్రసాదాన్ని స్వీకరిస్తున్నారు. మండలంలో పలు గ్రామాల్లో అయ్యప్పలు అరటి చెట్టుతో అయ్యప్ప గుడిగా అలంకరించి పడి పూజలు నిర్వహిస్తూ ఉంటారు. గ్రామాల్లో అయ్యప్ప సందడితో భక్తి వాతావరణం మరింత పెరిగగా కార్తీకమాసం కూడా కలిసి రావడంతో గ్రామీణ ప్రాంతాల మహిళలు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహిస్తున్నారు. మండలంలో అప్పారావు గురుస్వామి, శివ గురుస్వామి మల్లికార్జున గురుస్వామి చిట్టిబాబు గురుస్వామి శీను గురుస్వామి ఆధ్వర్యంలో పడిపూజల కార్యక్రమాలు నిర్వహిస్తుండటంతో గ్రామాల్లో అయ్యప్ప స్వాములు సంఖ్య రోజుకి పెరిగిపోతోంది. ఇటీవల చిన్నంపేటలో, చాట్రాయి లో పాములపాటి చెన్నకేశవ రెడ్డి పడిపూజ నిర్వహించగా వందలాది మంది భక్తులు తరలివచ్చారు. ఈ విధంగా అయ్యప్ప స్వాముల సందడి గ్రామాల్లో ఉండగా వీరికి తోడుగా దుర్గాభవాని ఆంజనేయ స్వామి పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అయ్యప్ప మాల వేసుకుని 40 రోజులు దీక్ష చేసి



అయ్యప్పను మనసారా పూజిస్తే మోక్షం లభిస్తుందని భక్తులు విశ్వాసంగా చెప్తున్నారు. అయితే గ్రామీణ ప్రాంతాల్లో కూడా అయ్యప్ప స్వామికి ఆదరణ మరింత పెరిగిందనే చెప్పాలి. ఈ విధంగా అయ్యప్ప స్వాముల పడి పూజల సందడి మండలంలో అన్ని గ్రామాలలో భక్తిశ్రద్ధలతో కొనసాగుతోంది.

# ఎక్సైజ్ దాడులలో బెల్ట్ షాపు నిర్వాహకుడి అరెస్ట్

తణుకు (ప్రభాత వార్త): వరుస అరెస్టులు జరుగుతున్నా మద్యం బెల్టు షాపులు నిర్వాహణకు అదుపు లేదు.జిల్లాలో ఏదోకచోట రోజూ దాడులు జరుగుతున్నా బెల్టు షాపులు యదేచ్చగా నిర్వహిస్తున్నారు. ఈ దాడుల్లో భాగంగా తణుకు ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో బెల్ట్ షాపులపై ఆదివారం తణుకు మండలం కోనాల గ్రామానికి చెందిన గడ్డెం వెంకటేష్ అనే వ్యక్తి గ్రామంలో అక్రమంగా మద్యం విక్రయిస్తూ పట్టుబడ్డాడు. అతనినుంచి 7 మద్యం బాటిల్స్ స్వాధీనం చేసుకున్నారు. దుకాణం నిర్వహిస్తున్న వ్యక్తిని అరెస్టు చేశారు. ఈ దాడులలో సబ్ -ఇన్స్పెక్టర్లు బి .లక్ష్మి , ఆర్.మధుబాబు మరియు సిబ్బంది పాల్గొన్నారు. బెల్ట్ షాపులు నిర్వహిస్తే కఠినమైన చర్యలు ఉంటాయని తణుకు ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఎస్. మణికంఠ రెడ్డి తెలియజేశారు.




తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు సోదరుడు రామ్మూర్తి నాయుడు మృతికి సంతాపం తెలియజేస్తూ నరసాపురం నియోజవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ రామరాజు నరసాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొని సంతాపం తెలియజేసి వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు
ప్రభాతవార్త నరసాపురం



# అనుమతులు లేని బ్యానర్లు ప్రకటనలు తొలగిస్తాం

## మున్సిపల్ కమీషనర్ ఎం అంజయ్య



ప్రభాతవార్త నరసాపురం : స్వచ్ఛ నరసాపురం మున్సిపాలిటీ లో భాగంగా అనుమతులు లేని బ్యానర్లు ప్రకటనలు తొలగిస్తామని నరసాపురం మున్సిపల్ కమీషనర్ అంజయ్య తెలిపారు ఈరోజు ఉదయం స్పెషల్ శానిటేషన్ డ్రైవ్లో భాగంగా ఆయన మాట్లాడుతూ అనుమతి లేకుండా బ్యానర్లు మరియు ప్రకటనలు అంటించినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనుమతి పొందిన వారు నిర్దిష్ట సమయం దాటిన తర్వాత బ్యానర్లు ప్రకటనలను తొలగించాలని సంబంధిత అధికారులకు సూచించారు.

# ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ వికేంద్రీకరణ



ప్రభాతవార్త ఏలూరు, నవంబర్ 17 : ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించి వాటిని పరిష్కరించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ ను ఈ సోమవారం నుండి మండల, డివిజనల్ మరియు మున్సిపల్ స్థాయిలో కూడా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు."ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ అర్జీల స్వీకరణ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంతో పాటు మండల,డివిజనల్ మరియు మున్సిపల్ స్థాయిలో కూడా నిర్వహిస్తామని కలెక్టర్ అన్నారు. అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి తమ ఫిర్యాదులను సమీపంలోని మండల కార్యాలయాలు,డివిజనల్ కార్యాలయాలు లేదా మున్సిపల్ కార్యాలయాలలో కూడా సమర్పించు కోవచ్చునన్నారు. ప్రజలకి పాలనను మరింత చేరువ చేయడానికి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను మండల, డివిజనల్ మరియు మున్సిపల్ స్థాయిలకు ప్రభుత్వం వికేంద్రీకరించినట్లు తెలిపారు. ప్రజలు ఈ విషయాన్ని గుర్తించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

# విద్యార్థులు పుస్తక పఠనం అలవర్చుకోవాలి

## గుడిమెట్ల రామారెడ్డి

పెనుమంట్ర, నవంబరు-17, ప్రభాతవార్త: మండలంలోని మార్టేరు శాఖ గ్రంథాలయంలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉయ్-లవ్- రీడింగ్ ప్రోగాం మరియు పిల్లలకు పద్యాలు చెప్పడం జరిగిందని గ్రంథాలయ అభివృద్ధి కమిటి అధ్యక్షులు గుడి మెట్ల రామారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ప్రతి రోజు గ్రంథాలయానికి వచ్చి ఒక గంట సేపు పుస్తక పఠనం అలవర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మానవత ఉమ్మడి ప.గో జిల్లా కన్వీనర్ కొత్త సత్య నారాయణమూర్తి, మానవత పెనుమంట్ర మండల అధ్యక్షులు కర్రి



క్రిష్ణా రెడ్డి, మానవత ట్రెజరర్ చదువుల వెంకట నరేంద్ర, ఆంగ్ల అధ్యపకురాలు పి సువర్ణ గౌరి, గ్రంథాలయ అధికారి పి.టి.యస్ కుమార్ పాల్గొన్నారు.

# ఉసిరి చెట్టుకి భూపతిరాజు దంపతులు పూజలు



పెనుమంట్ర, నవంబర్-17, ప్రభాతావార్త: పెనుమంట్రలో క్షత్రియ వన సమారాధనలో ఉసిరి చెట్టుకి పూజ కార్యక్రమాలను రాష్ట్ర గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు భూపతిరాజు రవీంద్ర రాజు రాధా దేవి దంపతులు నిర్వహించారు. అధిక సంఖ్యలో క్షత్రియ కుటుంబ సభ్యులు. పిల్లలు పెద్దలతో హౌసి, వీల్ చైర్ , వివిధ ఆటల పోటీలు నిర్వహించి, బహుమతులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో క్షత్రియ పెద్దలు దాట్ల విశ్వనాథరాజు, దాట్ల రంగావతి, డి, ఎస్ రాజు, భూపతి రాజు శ్రీనివాసరాజు, గాదిరాజు సాయిరామరాజు, మంతెన రంగరాజు, దాట్ల సత్యనారాయణ రాజు, ముదునూరి నాగరాజు, రాము, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# నారా రామ్మూర్తి నాయుడుకు పితాని నివాళులు

పెనుమంట్ర, నవంబర్-17, ప్రభాతవార్త: తెలుగుదేశం పార్టీ అధినేత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సోదరుడు రామ్మూర్తి నాయుడు మరణం తెలుగుదేశం పార్టీకి తీరని లోటు అని మాజీ మంత్రి ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ అన్నారు. ఆదివారం చిత్తూరు జిల్లా నారావారిపాలెంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఐటీ మంత్రి నారా లోకేష్, నారా రామ్మూర్తి నాయుడు తనయుడు నారా రోహిత్ కలిసి పితాని ప్రగాఢ సానుభూతి సంతాపం వ్యక్తం చేశారు. 1994లో నియోజవర్గం నుండి ప్రాతినిధ్యం వహించి నియోజవర్గ అభివృద్ధికి తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కృషి చేసిన మహోన్నత వ్యక్తి నారా రామ్మూర్తి నాయుడు అని కొనియాడారు. ముఖ్యమంత్రి సోదరుడు గా ఉన్నప్పటికీ సామాన్యులకు సైతం అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేసే రామ్మూర్తి నాయుడు ఇక లేరు అనే విషయంతో నారావారిపాలెం విషాదఛాయిలాలనుకున్నాయని



అన్నారు. నారా వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి సంతాపం వ్యక్తం చేసిన వారిలో విశాఖ ఎమ్మెల్సీ బి రామారావు. రాష్ట్ర శెట్టిబలిజి కార్పొరేషన్ చైర్మన్ కుడిపూడి సత్తిబాబు రామ్మూర్తినాయుడు చిత్రపటానికి పూలమాల వేసే నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

# కుల మతాలకు అతీతంగా వన సమారాధన

పెనుమంట్ర, నవంబర్-17, ప్రభాతవార్త: కులాలకు మతాలకు అతీతంగా హమాలి కార్మికులు వన సమారాధనను జరుపుకొని ఆదర్శంగా నిలిచింది. వివరాల్లోకి వెళితే మండలంలోని మార్టేరు శేషరత్నం జట్టు కార్తీక్మాసం మూడవ ఆదివారం గూడెం రోడ్ లోని తలుపులమ్మ గుడి దగ్గర పచ్చని పంట చేలు మధ్య కులాలుకు మతాలకు అతీతంగా వన సమారాధన జరుపుకున్నారు. ఈ సందర్భంగా పచ్చని వరి చేలు గట్టున తలుపులమ్మ తల్లికి నైవేద్యం పెట్టుకుని కార్మిక జట్టు సోదరులందరూ ఐక్యమత్యంతో ఘనంగా జరుపుకున్నారు. అనంతరం జట్టు సభ్యులు మాట్లాడుతూ కులాలతో మతాలతో తమకు



సంబంధం లేదని మా జట్టు మా యజమాని బాగున్నంత సేపు మాకు లోటు ఉండదన్నారు.

# ఘనంగా ప్రారంభమైన షిర్డీ సాయి వార్షిక మహోత్సవాలు

అత్తిలి - నవంబర్ 17 ( ప్రభాత వార్త ): అత్తిలి మార్కెట్లో షిర్డీ సాయిబాబా వారి వార్షిక మహోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి .షిర్డీ సాయిబాబా వారి ఉత్సవ విగ్రహాన్ని ప్రతిష్టించి ప్రత్యేక పూజలు నిర్వహించారు . 19 న సాయిబాబా వారి ఊరేగింపు ఉత్సవం 25 న అఖండ అన్న సమారాధన కార్యక్రమం నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు. నాయి బ్రాహ్మణ సేవాసంఘం అధ్యక్షుడు సితాంబరం , ఉపాధ్యక్షుడు కొడవర్తి సురేష్, కార్యదర్శి ఐనపర్తి వెంకటేష్ , కోశాధికారి పోలవరపు కుమార్ , లంక బంగారయ్య తదితరులు పాల్గొన్నారు.

# శెట్టిబలిజ, గౌడ సంఘం ఔన్నత్యాన్ని కాపాడాల్సిన బాధ్యత యువతదే !

## ఆచంట ఎమ్మెల్యే పితాని

పెనుమంట్ర, నవంబర్-17, ప్రభాతావార్త: శెట్టిబలిజి గౌడ సంఘం ఔన్నత్యాన్ని కాపాడవలసిన బాధ్యత యువతపైనే ఉందని మాజీ మంత్రి ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ అన్నారు. ఆదివారం పెనుగొండ వ్యవసాయ మార్కెట్ యార్డులో శెట్టిబలిజ గౌడ 11 సంఘాల కార్తీక్ అనసామారాధనలో పాల్గొని మాట్లాడారు. శెట్టిబలిజ, గౌడ, ఈడుగ, బలజ జాతి యావత్తు సంఘ బలో పేతానికి ఐక్యత ప్రతి ఒక్కరూ పాటుపడాలని ఆయన కోరారు. సార్వత్రిక ఎన్నికల్లో జాతి యువత ప్రతి ఒక్కరు సైనికులై రథసారదులై కూటమి గెలుపుకు పనిచేశారని కొనియాడారు. వారి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. పితాని వెంకట్ కార్తీక దామోదరానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్ రావు మాట్లాడుతూ ప్రతి ఏడాది కార్తీక అన్న సమారాధన నిర్వహించడం ద్వారా ఐక్యతను చాటుకోవడం అభినందనీయమని అన్నారు. శెట్టిబలిజ రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైన కుడిపూడి సత్తిబాబును సంఘ సభ్యులు ఘనంగా సత్కరించారు. శెట్టిబలిజ కార్పొరేషన్ ద్వారా శెట్టిబలిజ జాతికి ఆర్థిక పురోగతి సాధించేందుకు దోహదపడుతానాని శెట్టిబలిజ కార్పొరేషన్ కుడిపూడి హామీ ఇచ్చారు.



సభకు అధ్యక్షత వహించిన పిల్లి సత్తిరాజు మాట్లాడుతూ మాజీ మంత్రి ఆచంట శాసనసభ్యులు పితాని సత్యనారాయణకు మంత్రి పదవి వస్తుందని అందరం ఆశించామని కానీ రాకపోవడం దురదృష్టకరమని అన్నారు. శెట్టిబలిజ గౌడ ఈడుగ హక్కుల కోసం లక్ష మందితో విజయవాడలో శంఖారావం పూరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఆ దిశగా ఆలోచన చేయాలని గౌడ శెట్టి బలిజ సంఘం నాయకులను కోరారు. ఈ కార్యక్రమంలో శెట్టిబలిజ సంఘం నాయకులు వేంద్ర రాము, దొంగ నాగార్జున, పిల్లి సత్తిరాజు, వేంద్ర రవి, నక్క వేద వ్యాస శాస్త్రి,తదితరులు పాల్గొన్నారు.

# వైద్య, ఆరోగ్య శాఖలో పారదర్శకంగా ఉద్యోగాల భర్తీ

## మాయగాళ్ల మాటలు నమ్మి మోసపోకండి

## నిరుద్యోగులకు మంత్రి దామోదర రాజనర్సింహ సూచన



**హైదరాబాద్, నవంబరు 17, ప్రభాతవార్త:** తెలంగాణ ఆరోగ్య శాఖలో ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పే వారి మాటలు నమ్మి మోసపోవద్దని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ్మ అన్నారు. ఉద్యో గాల భర్తీ ప్రక్రియ పూర్తి పారదర్శకంగా జరుగుతుందని స్పష్టం చేశారు. ఈమేరకు ఆదివారం మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు ద్వారా 11 నెలల్లోనే 7 వేల పైచిలుకు పోస్టులను భర్తీ చేసినట్లు తెలిపారు. మరో 2322 నర్సింగ్ ఆఫీసర్ పోస్టులు, 732 ఫార్మసిస్ట్, 1284 ల్యాబ్ టెక్నీషియన్ పోస్టులు, 435 సివిల్ అసిస్టెంట్ సర్జన్ పోస్టులు, 156 ఆయుష్ మెడికల్ ఆఫీసర్ పోస్టులు, 45 అసిస్టెంట్ ప్రొఫెసర్, 24 ఫుడ్ ఇన్స్‌పెక్టర్ పోస్టుల భర్తీ ప్రక్రియ కొనసాగుతోందన్నారు. భవిష్యత్తులో మరిన్ని పోస్టులకు నోటిఫికేషన్లు వస్తాయనీ, విద్యార్హతలు, రాతపరీక్షల ఆధారంగా పారదర్శకంగా పోస్టుల భర్తీ జరుగు తుందన్నారు. అలాంటి వారి సమాచారాన్ని పోలీసులకు ఇచ్చి వారిపై ఫిర్యాదు చేయాలన్నారు. ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి మోసం చేసే వారిపై కఠిన చర్యలు ఉంటాయని ఈ సందర్భంగా మంత్రి దామోదర హెచ్చరించారు.

**ర్యాగింగ్ బాధ్యులపై కఠిన చర్యలు**

ఖమ్మం మెడికల్ కళాశాలలో ర్యాగింగ్ ఘటనపై మంత్రి దామోదర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటనకు బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ర్యాగింగ్ పేరిట విద్యార్థులు భవిష్యత్ పాడు చేసుకోవద్దని సూచించారు. ఈ అంశంపై మంత్రి దామోదర ఉన్నతాధికారులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ర్యాగింగ్ వల్ల కలిగే అనర్థాలపై విద్యార్థులకు అవగాహన కలిగించాలనీ, అన్ని కాలేజీల్లో ఈమేరకు కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత అధికారులదేనని స్పష్టం చేశారు. తమ జూనియర్లతో సీనియర్లు ఫ్రెండ్లీగా ఉండలి తప్పితే ర్యాగింగ్ పేరిట వారిని భయభ్రాంతులకు గురి చేయొద్దన్నారు.

**108 సేవలను బలోపేతం చేస్తున్నాం**

రాష్ట్రంలో 108 సేవలను బలోపేతం చేసేందుకు సీఎం రేవంత్ నేతృత్వంలో వైద్య, ఆరోగ్య శాఖ చర్యలు చేపట్టిందని మంత్రి దామోదర వెల్లడించారు. అత్యవసర సమయాల్లో పేదలకు వైద్య సేవలు అందించే 108 అంబులెన్స్ సేవలను గిరిజన, గ్రామీణ ప్రాంతాలతో పాటు అర్బన్, పట్టణ ప్రాంతాలలో ఏదైనా అత్యవసర పరిస్థితుల్లో 108 నంబరుకు సమాచారం ఇచ్చిన వెంటనే విషన్ ఆఫ్ సేవింగ్ లైవ్స్‌లో భాగంగా అత్యల్ప సమయంలో ఘటనా స్థలికి చేరుకుని ప్రథమ చికిత్స అందిస్తూ దగ్గరలోని ఆసుపత్రికి తరలిస్తారన్నారు. దీనికి సంబంధించి భౌగోళికంగా నెట్‌వర్క్‌ను రూపొంది స్తున్నామని మంత్రి దామోదర వెల్లడించారు.

# జోరందుకున్న సమగ్ర కుటుంబ సర్వే

## 58 శాతం పూర్తి..

## ములుగు 87.1శాతం, నల్లగొండ 81.4శాతం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 17:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే (సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ కుల సర్వే 2024) విజయవంతంగా సాగుతోందని ప్రభుత్వం ఆదివారంనాడు వివరాలను తెలిపింది. అన్ని వర్గాల సంక్షేమం, సామాజిక సాధికారత లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఈ సర్వే దేశమందరి దృష్టిని ఆకర్షిస్తోందని పేర్కొంది. నవంబర్ 6న ప్రారంభమైన ఈ సర్వే.. 12 రోజుల్లోనే సగానికిపైగా పూర్తయింది. ఆదివారం (నవంబర్ 17) నాటికి 58.3 సర్వే పూర్తయింది. సర్వేలో ముందుగా నవంబర్ 6వ తేదీ నుంచి 8వ తేదీ వరకు ఇళ్ల గణనను ప్రభుత్వం చేపట్టింది. సర్వేలో బాగంగా రాష్ట్రంలో మొత్తం 1,16,14,349 ఇళ్లను గుర్తించింది. నవంబర్ 9వ తేదీ నుంచి ఇంటింటి వివరాల సర్వే ప్రారంభించింది.మొత్తం రాష్ట్రంలో ఇప్పటివరకు 67,72,246 గృహాల సర్వే పూర్తయింది. జిల్లాల వారీగా సర్వేలో పురోగతిలో ములుగు(87.1శాతం),నల్లగొండ(81.4శాతం) జిల్లాలు ముందంజలో ఉన్నాయి. జనగాం(77,6శాతం), మంచిర్యాల (74.8శాతం), పెద్దపల్లి(74.3శాతం) తర్వాత వరుసలో ఉన్నాయి. జనసాంద్రత ఎక్కువగా ఉన్న గ్రేటర్ హైదరాబద్ సిటీలో ఇప్పటి వరకు 38.3శాతం సర్వే పూర్తయింది.

నవంబర్ 17 నాటికి సర్వే పూర్తయిన ఇండ్లు:గ్రామీణం: 64,41,183, పట్టణం-51,73,166,మొత్తం-1,16,14,349, బ్లాకులు: గ్రామీణం-52,493,పట్టణం-40,408,మొత్తం-92,901,ఎన్యుమరేటర్లు: గ్రామీణం-47,561,పట్టణం-40,246,మొత్తం: 87,907,పర్య వేక్షకులు: గ్రామీణం-4,947,పట్టణం-3,841,మొత్తం-8788

# బస్సులో ప్రయాణికురాలికి అస్వస్థత

## ఆర్టీసీ సిబ్బంది ఉదారత

**హైదరాబాద్, నవంబరు 17, ప్రభాతవార్త:** బస్సులో తీవ్ర అస్వస్థతకు గురైన ఓ ప్రయాణికురానికి సకాలంలో ఆసుపత్రికి తరలించి టీజీ ఆర్టీసీ సిబ్బంది తమ ఉదారతను చాటుకున్నారు. హైదరాబాద్ కల్వకుర్తి రూట్ బస్సులో ఆదివారం నందిని అనే మహిళ ప్రయాణిస్తుండగా, బస్సు తుక్కుగూడ సమీపంలోకి రాగానే ఆమెకు తీవ్రమైన కడుపు నొప్పి వచ్చింది. ఈ విషయాన్ని గమనించిన కల్వకుర్తి డిపో కండక్టర్ శశికళ ఆర్టీసీ డ్రైవర్ అంజయ్యను అప్రమత్తం చేసింది. బస్సును ఆపించి అంబులెన్స్‌కు సమాచారం ఇచ్చారు. అంబులెన్స్‌లో ఆమెను కడ్తాల్ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు. ప్రస్తుతం ప్రయాణికురాలి ఆరోగ్యం నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు. బస్సులో కడుపునొప్పితో బాధపడుతున్న ప్రయాణికురాలికి సకాలంలో వైద్యం అందేలా చొరవ తీసుకున్న కల్వకుర్తి డిపో కండక్టర్ శశికళ, డ్రైవర్ అంజయ్యను టీజీ ఆర్టీసీ ఎండి విసి సజ్జన్నార్ ప్రశంసిం చారు. ప్రజలకు మెరుగైన రవాణా సేవలు అందించడంతో పాటు మానవ త్వం చాటుకోవడంలోనూ తామేమీ తక్కువ కాదన్నట్లు ఆర్టీసీ సిబ్బంది నిరూ పిస్తుండటం సంతోషదాయకమని ఈ సందర్భంగా సజ్జనార్ పేర్కొన్నారు.

# సన్నాలకు నేటి నుండి రూ.500 బోనస్ చెల్లింపు

**హైదరాబాద్, నవంబరు 17, ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా ధాన్యం అమ్మకాలు నెమ్మదిగా జోరందుకున్నాయి. ఈ క్రమంలోనే రాష్ట్ర ప్రభుత్వం సన్న రకం ధాన్యానికి క్వింటాలుకు 500 రూపాయల మేర బోనస్ ఇచ్చేందుకు ఏర్పాట్లు చేసింది. ఈ మేరకు దీనికి సంబంధించి సన్న రకం ధాన్యం అమ్మిన రైతుల బ్యాంకు ఖాతాల్లో ఈ నెల 18వ తేదీ నుండి బోనస్ సొమ్ములు జమకానున్నాయి. ఇందుకు గాను ఇప్పటికే ఆర్థిక శాఖ నిధులు విడుదల చేసిన నేపథ్యంలో అధికారులు వాటిని రైతులకు చెల్లించేందుకు చర్యలు చేపట్టారు. దీనికి గాను కోటి రూపాయల చెక్కులపై అధికారులు సంతకాలు చేశారు. ఈ మొత్తం రైతుల ఖాతాల్లో సన్న రకం ధాన్యం సబ్సిడీ కింద చెల్లించనున్నారు. ఇప్పటికే అధికారులు దీనికి ట్రైయర్ రన్ నిర్వహించారు. ఇందులో భాగంగా ఈ నెల 11వ తేదీన శాంపిల్‌గా ఓ రైతు అమ్మిన సన్న రకం ధాన్యానికి అతని ఖాతాలో క్వింటాలుకు 500 రూపాయల చొప్పున బోనస్‌గా మొత్తం 30 వేల రూపాయలను జమ చేశారు.

# విద్యుత్ సబ్సిడీగా రూ.180.62 కోట్లు విడుదల

**హైదరాబాద్, నవంబరు 17, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గృహ జ్యోతి పథకంలో భాగంగా ఉచిత విద్యుత్ నిమిత్తం ఈ నెలకు సంబంధించి ప్రభుత్వం నిధులు విడుదల చేసింది. రాష్ట్రంలోని తెల్ల రేషన్ కార్డు కలగిన గృహాల యజమానులకు 200 యూనిట్ల వరకూ ఉచిత విద్యుత్ నిమిత్తం ఈ నంబరు నెలకుగాను సబ్సిడీ కింద ప్రభుత్వం 180.62 కోట్ల రూపాయలను విడుదల చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మొత్తాన్ని రాష్ట్రంలోని దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ, ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థలకు చెల్లించనుంది. ఈ నెలకు సంబంధించి గృహాలకు నెలకు 200 యూనిట్ల వినియోగదారులకు జీరో బిల్లులను ఇప్పటికే పంపిణీ సంస్థలు అందచేశాయి. ఈ పథకం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 50 లక్షల మంది గృహ వినియోగదారులు ప్రయోజనం పొందుతున్నారు. వీరికి ఇప్పటి వరకూ 1,200 కోట్ల రూపాయల మేర విద్యుత్ బిల్లుల రాయితీ లభించింది.

# నాగిల్లలో రెండు హత్యలు

**మాడ్గుల, నవంబరు 17, ప్రభాతవార్త:** మాడ్గుల మండలం నాగిల్ల గ్రామంలో ఆదివారం జరిగిన దాడుల్లో ఇద్దరు వ్యక్తులు హత్యకు గురైనట్లు సమాచారం. నాగిల్లకు చెందిన బర్కం యాదయ్య అనే వ్యక్తి గత పదేండ్ల కిందట భార్యను గొడ్డలితో నరికి హతమార్చిన కేసులో జైలుకు వెళ్ళి గత యేడాది కిందటే బయటకువచ్చినట్లు స్థానికులు తెలిపారు. కాగా ఆదివారం నాగిల్లలో జరిగిన ఓ వివాహంలో పాల్గొనేందుకు వచ్చిన తన భార్య సోదరుడు మేడిపల్లికి చెందిన గడ్డం శ్రీను అనే వ్యక్తి యాదయ్యను పరామర్శించడానికి వెళ్ళగా శ్రీనుపై గొడ్డలితో దాడిచేయడంతో అతడు అక్కడికక్కడే మృతిచెందినట్లు తెలిసింది.

విషయం తెలుసుకున్న మృతుడి కుటుంబీకులు, బంధువులు నాగిల్లకు చేరుకొని జరిపిన దాడిలో యాదయ్య కూడ మృతిచెందినట్లు సమాచారం. కాగా ఆదివారం రాత్రి వరకు యాదయ్య, శ్రీను మృతదేహాలు గ్రామంలోనే ఉన్నట్లు సమాచారం. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి వుంది.

# ముగియనున్న విద్యుత్ ఒప్పందాలు

## గడువు తీరనున్న 4684 మెగావాట్ల సరఫరా

**హైదరాబాద్, నవంబరు 17, ప్రభాతవార్త:** రాష్ట్రంలో విద్యుత్ సరఫరా నిమిత్తం వివిధ సంస్థలో ప్రభుత్వం చేసుకున్న ఒప్పందాలు త్వరలో ముగియనున్నాయి. ప్రస్తుత 2024-25 ఆర్థిక సంవత్సరం నుండి 2028-29 వరకూ దశల వారీగా 4684 మెగావాట్ల విద్యుత్ సరఫరా ఒప్పందాల కాల పరిమితి పూర్తవుతున్నాయి. రాష్ట్ర విద్యుత్ అవసరాలను తీర్చేందుకు ఇతర రాష్ట్రాల్లోని పవర్ ప్లాంట్లతో కుదుర్చుకున్న అగ్రిమెంట్ల కాల పరిమితి సమీపిస్తోంది. పవర్ ప్లాంట్లతో చేసుకున్న ఒప్పందాల్లో ప్రధానమైన ప్రాజెక్టుల గడువు మూడేళ్ల లోపుగా ముగియనున్నాయి. ఇందులో భాగంగా 2024-25 సంవత్సరంలో 2284 మెగావాట్లు, 2025-26 సంవత్సరంలో 2,400 మెగావాట్లకు సంబంధించి సంబంధిత సంస్థలతో చేసుకున్న ఒప్పందాలు ముగుస్తున్నాయి. అలాగే వీటితో పాటుగా, మరో 2899 మెగావాట్ల సోలార్ విద్యుత్ ఒప్పందాల కాలపరిమితి కూడా ముగియనున్నాయి.

ఇందులో భాగంగా 2026-27 సంవత్సరంలో రామగుండం యూనిట్ -7కు సంబంధించి 87.86 మెగావాట్ల ఒప్పందం ముగుస్తోంది. అలాగే 2028-29 సంవత్సరంలో 583.9 మెగావాట్ల సింహాద్రి థర్మల్ పవర్ ప్రాజెక్టు ఒకటో దశ ఒప్పందం కూడా ముగియనుంది.

ఇక ఏడాది కాలంలో ఛత్తీస్‌ఘడ్‌తో 1000 మెగావాట్ల విద్యుత్ సరఫరా ఒప్పందం 2028-29 సంవత్సరానికి పూర్తికానుంది. ఆ నేపథ్యంలో రాష్ట్ర సర్కార్ అప్రమత్తమైంది. ఈ లోపుగా రాష్ట్రంలో విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచాలనే దిశగా చర్యలు చేపట్టినట్లు అధికవర్గాలు వెల్లడించాయి.

# ఆలౌట్‌లు, మస్కిటోకాయల్స్‌తో నిర్వాసితుల సమస్యలు తెలియవు

## మూసీ కలుషిత పరిసరాల్లోని నివాసితులది దుర్భర జీవితం

## ఐటి శాఖ మంత్రి శ్రీధర్‌బాబు

**హైదరాబాద్, నవంబరు 17, ప్రభాతవార్త:** ఆల్ ఔట్‌లు, మస్కిటో కాయల్స్‌తో పకడ్బందిగా బిజెపి నాయకులు మూసీ నిద్ర కార్యక్రమం చేస్తే నిర్వా సితుల సమస్య తెలియవని ఐటి పరిశ్రమలశాఖ మంత్రి దుద్దిళకత శ్రీధర్‌బాబు అన్నారు. ఆదివారం గాంధీభవన్‌లో విలేఖరులతో ఆయన మాట్లా డుతూ కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి నిజాయి తీగా నిద్రకు వెళితే ఆ ప్రాంత వాసుల సమస్యల తెల్సి వచ్చేదని అన్నారు.

నిర్వాసితుల సమస్యలు నిజంగా తెలుసుకోవాలంటే ఆల్‌ఔట్ల్, కాయిల్స్ అవసరమా అని ఆయన ప్రశ్నించారు. కలుషితమైన నీరు, గాలి మధ్య మూసి పరిసరాలలో నివాసితులు దుర్భర జీవితం గడుపుతున్నారని ఆయన ఆవేదన చెందారు. మూసి నిర్వాసితుల కష్టాలు తెలవాలంటే అక్కడికి వెళ్ళి ఉండాలని సిఎం అన్నారు. రాష్ట్రంలోని నిందలు వేస్తే మహారాష్ట్రలో ఓట్లు వస్తాయని మూసి నిద్రను ఎంచుకున్నారని శ్రీధర్‌బాబు ఎద్దేవా చేశారు. మంచినీరు మంచి ఇల్లు ఉపాధి కల్పించాలని ప్రభుత్వం చూస్తుందని ఆయన తెఇపారు.

ఓట్లువేసి గెలిపించిన ప్రజలకు మంచి భవిష్యత్ ఇవ్వాలనే ఆలోచన చేయకుండా ఎంపిగా ఎమ్మెల్యేలుగా గెలిచిన వారే ప్రక్షాళనకు అడ్డుపడుతున్నారని దుద్దిళ్ళ విమర్శించారు. గోడలు కడితే సరిపోతుందని బిజెపి నాయకులు అంటున్నారు డిపిఆర్ శాస్త్రీయంగా రానివ్వండి గోడలే కట్టాలో ఇంకేం చేయాలో సలహాలు ఇవ్వండి అని ఆయన అన్నారు.నిద్రపూర్తి చేసిన వెంటనే ప్రభుత్వంపై విమర్శలు చేయడం తగదని మంత్రి బాబు హితవు చెప్పారు.

# కాళేశ్వరం నీళ్లు లేకున్నా.. రికార్డుస్థాయిలో పంట

## బిఆర్ఎస్ తప్పుడు ప్రచారం పటాపంచలైంది:

## ఎక్స్ వేదికగా సిఎం రేవంత్‌రెడ్డి ట్వీట్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 17:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎక్స్ వేదికగా కీలక పోస్ట్ పెట్టారు. రాష్ట్రంలో ఈ ఏడాది అత్యధికంగా వరి పంట సాగు జరిగిందని చెప్పారు. అసలు కాళేశ్వరం ప్రాజెక్టుతో సంబంధం లేకుండానే తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం తర్వాత తొలిసారి రికార్డు స్థాయిలో వరిధాన్యం పండిందని సిఎం తెలిపారు. ఈ సంవత్సరంలో 66.77లక్షల ఎక రాల విస్తీర్ణంలో వరి సాగైందని, 153 లక్షల టన్నుల ఉత్పత్తి వచ్చిందనే వార్తను ఎక్స్ లో పోస్ట్ చేశారు. కాళేశ్వరం వల్లే తెలంగాణలో వరిసాగు పెరిగిందన్న బిఆర్ఎస్ తప్పుడు ప్రచారం పటాపంచలైంది. కాళేశ్వరంలో మేడిగడ్డ కుంగి... నీటి నిల్వ చేసే పరిస్థితి లేకపోయినా... ఎన్డీఎస్ఏ సూచన మేరకు అన్నారం,సుందిళ్లలో నీటిని నిల్వ చేయకపోయినా... కాళేశ్వరంతో సంబంధం లేకుండా తెలంగాణ ఆవిర్భావం తర్వాత తొలిసారి రికార్డు స్థాయిలో వరి ధాన్యం పండింది. ఇది తెలంగాణ రైతుల ఘనత.. వారి శ్రమ, చెమట, కష్టం ఫలితం తెలంగాణ రైతు దేశానికే గర్వకారణం. ఈ ఘనత సాధించిన ప్రతి రైతు సోదరుడికి హృదయపూర్వక అభినందనల్లు అని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. కాగా, గత అసెంబ్లీ ఎన్నికల ముందు కాళేశ్వరంలోని ప్రధాన బ్యారేజీ మేడిగడ్డ ప్రాజెక్టు మూడు పిల్లర్లు కుంగిన సంగతి తెలిసిందే. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రాజెక్టు కూలిపోయే ప్రమాదం ఉందని ఇంజినీరింగ్ నిపుణులు చెప్పడంతో నీటిని నిల్వ చేయకుండా కిందకు వదిలేశారు. ఈ ప్రాజెక్టులో అవినీతి జరిగిందని.. నాణ్యత లోపంతోనే పిల్లర్లు కుంగినట్లు ఆరోపణల నేపథ్యంలో ప్రస్తుతం కమిషన్ వేసి ప్రభుత్వం దర్యాప్తు చేస్తోంది.

# అందుబాటులో రైతు బీమా మొబైల్ యాప్

**హైదరాబాద్, నవంబరు 17, ప్రభాతవార్త:** రైతు బీమా పథకాన్ని సక్రమంగా అమలు చేసేందుకు గాను ప్రత్యేకంగా ఒక మొబైల్ యాప్‌ను వ్యవసాయ శాఖ అందుబాటులోకి తీసుకొస్తోంది ఈ యాప్‌తో పథకం అమలులో ఎదురవుతున్న సాంకేతిక సమస్యలను నివారించి, సజావుగా అమలు చేయవచ్చని భావిస్తోంది. రాష్ట్రంలోని 18 నుండి 60 ఏళ్ల లోపు వయసు ఉన్న రైతులు ఏ కారణం వల్ల మృతి చెందినా, సంబంధిత కుటుంగనికి 5 లక్షల రూపాయల చొప్పున సాయం అందిస్తోంది. అయితే కొన్ని సాంకేతిక సమస్యతో 10 శాతం మంది రైతు కుటుంబాలకు ఈ పథకంలో సాయం అందడం లేదు. ప్రధానంగా వయో పరిమితి, ఆధార్‌లో తప్పులు, నామినీ పేర్లు సరిగా లేకపోవడం, బ్యాంక్ ఖాతల నెంబరులో పొరపాట్లు, మరణ ధృవీకరణ పత్రాల జాప్యం, నామినీ వివరాలు సక్రమంగా లేకపోవడం వంటి కారణాలతో రైతు కుంటుంబాలకు బీమా పరిహారం అందడం లేదు. వీటితో పాటు బీమా పరిధిలోకి కొత్త రైతుల నమోదులోనూ సమస్యలు ఎదురవుతున్నాయి. వీటిని దృష్టిలో ఉంచుకుని ఈ పథకాన్ని మరింత పటిష్టంగా, సమస్యలు లేకుండా ఉండేలా యాప్‌ను అందుబాటులోకి తీసుకురానుంది.




# మిస్డ్‌కాల్ చేయండి.. సమగ్రకుటుంబ సర్వేపై అనుమానులు నివృత్తి చేసుకోండి

## టిపిసిసి చీఫ్ బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్

**హైదరాబాద్, నవంబరు 17, ప్రభాతవార్త:** ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వే పై ఏలాంటి అనుమానాలు ఉన్నా నివృత్తి చేసుకోవడానికి 7289087272ని ఏర్పాటు చేశామని టిపిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్ తెలి పారు. ఆదివారం గాంధీభవన్‌లో ఇంటింటి సమగ్ర కుటుంబసర్వే మిస్డ్‌కాల్ నెంబరు పోస్టరును టిపిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్ ఆవిష్కరిం చారు. గాంధీభవన్‌లో రుద్ర సంతోష్ పర్యవేక్షణలో కనెక్ట్‌సెంటర్ టీమ్‌తో రోజుకు 200 మందికి పైగా సందేహాలను నివృత్తి చేస్తూ సేవలు అందిం చేలా ఏర్పాటు చేశామని బొమ్మ మహేష్ తెలిపారు. రాబోయే 15 రోజుల్లో 30వేల కార్యకర్తలతో నేరుగా అనుసంధానం చేసేలా ప్రణాళిక రూపొం దించామని ఆయన తెలిపారు. ఇప్పటికే సుమారు 15వేల మందితో సమ న్వయం చేస్తూ సర్వే ప్రాముఖ్యతలను సందేశాలను నివృత్తిచేయడం జరి గింది. మిస్డ్‌కాల్ చేస్తే మీకు దిశ నిర్ధేశించడానికి మా కార్యకర్తలు ఎప్పుడు తోడుగా ఉంటారని ఆయన తెలిపారు.

# రైతుల ఖాతాల్లో రూ.33 కోట్ల బోనస్

## వెయ్యికోట్లు బోనస్ కోసం విడుదల చేసిన మా ప్రభుత్వం

## రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ, కిసాన్ కాంగ్రెస్ చైర్మన్ అన్వేష్‌రెడ్డి

**హైదరాబాద్, నవంబరు 17, ప్రభాతవార్త:** రైతుల నుంచి 12.29 లక్షల మెట్రిక్‌టన్నుల ధాన్యం సేకరించారని ఇందులో 2,.76లక్షల మెట్రిక్ టన్నులు సన్నాలని దీని కోసం రూ.33 కోట్లు బోనస్‌గా రైతులకు ఖాతాలో వేశామని రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ చైర్మన్ అన్వేష్‌రెడ్డి తెలిపారు. గాంధీ భవన్‌లో ఆయన మాట్లాడుతూ ధాన్యం సేకరణఖు రూ.30వేల కోట్ల రూపాయలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిందని అన్వేష్ వివరించారు. సన్నాలకు బోనస్ ప్రకటించడంతో క్వింటాల్‌కు బహిరంగ మార్కెట్‌లో కూడా వ్యాపారులు రైతులకు మూడు వేల రూపాయలు చెల్లించడానికి సుముఖత వ్యక్తంచేశారని ప్రభుత్వం నుంచి పోటీ కారణంగా రైతులకు లాభం జరుగుతోన్నదని అన్వేష్ తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు మేలు చేస్తుంటే చూసి ఓర్వలేక పోతున్నారని బిజెపి బిఆర్ఎస్ పార్టీలు తోడు దొంగలని ఇద్దరి కుట్రలను ప్రజలు గమనిస్తున్నారని ఎఫ్‌సిఐ నిబంధనల ప్రకారం లేని వాటికి కూడా తెలంగాణ ప్రభుత్వం 2800 రూపాయలు క్వింటాల్‌కు ధర చెల్లిస్తున్నదని ఆయన తెలిపారు.గత ప్రభుత్వం నంబరు 16నాటికి పోయిన ఏడాది కేవలం 11.45లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే కొనుగోలు చేసిందని మేం 0.84లక్ష మెట్రిక్‌టన్నులు అధికంగా కొనుగోలు చేశామని ఆయన తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టు లేకపోయినా పంటలు అధికంగా పండినాయని ఈ సీజన్‌లో 155 లక్షల మెట్రిక్‌టన్నులు ఉత్పాదన చేశారని తెలిపారు.కాంటా పెట్టిమూడురోజుల్లోనే బోసన్ ఎమ్మెస్పీ కలిపి ఇస్తున్నామని ఆయన తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో నెలలకమానం కొనుగోలు చేసినధాన్యం ధర ఇవ్వకుండా వేధించేవారిని ఆయన తెలిపారు. ఇప్పటికే మా ప్రభుత్వం ఐదువందల బోనస్ చెల్లించడానికి వెయ్యికోట్లు విడుదల చేసిందని ఆయన తెలిపారు. గతంలో కెసిఆర్ సన్నాలకు బోనస్ ప్రకటించకపోగా వరి వేస్తే ఉరే అని భయపట్టారని ఆయన తెలిపారు.

# మెడికల్ కాలేజీల్లో మళ్లీ జడలు విప్పుతున్న ర్యాగింగ్ భూతం

**హైదరాబాద్, నవంబరు 17, ప్రభాతవార్త:** రాష్ట్రంలో మెడికల్ కాలేజీల్లో మళ్లీ ర్యాగింగ్ భూతం జడలు విప్పుతోంది. ఇతర రాష్ట్రాలకు చెందిన జూనియర్ విద్యార్థులను కొందరు సీనియర్లు ర్యాగింగ్ పేరిట వికృత చేష్టలు చేసేలా పురిగొల్పడం, అశ్లీల పుస్తకాలను బిగ్గరగా చదవాలని కోరడం, మద్యం, సిగరెట్లు అలవాటు చేసుకోవాలని బలవంత పెట్టడం వంటివి ఎక్కువవు తున్నాయి. రాష్ట్రంలో ఇదివరకటితో పోలిస్తే ప్రస్తుతం మెడికల్ కాలేజీల సంఖ్య భారీగా పెరగడం, ఈ కారణంగా ఇతర రాష్ట్రాల కు చెందిన విద్యార్థులు ఇక్కడ చేరుతుండడం, దీనిని ఆసరగా తీసుకుంటున్న కొందరు సీనియర్లు ఇష్టానుసారం వ్యవహరించడం ఎక్కువవు తోంది. కాగా ఈ తరహా ఘ టనలను మెడికల్ కాలేజిల యాజమాన్యాలు దాచిపెడుతు న్నాయనే ఆరోపణలు న్నాయి. ఒకటి అర సందర్భా లలో తప్పించి మెజారిటీ ఘటనల్లో ర్యాగింగ్ ఘటనలు వెలుగు చూడడం లేదని బాధిత విద్యార్థులు చెబుతు న్నారు. నల్లగొండ జిల్లాలోని మెడికల్ కాలేజితో పాటు పాలమూరు కాలేజిలో తాజాగా వెలుగుచూసిన ర్యాగింగ్, అ ంతకు ముందు ములుగు మెడికల్ కాలేజి లో బయటకు వచ్చిన ర్యాగింగ్ ఈకోవలోకి చెందిన వేనని చెప్పాలి.ర్యాగింగ్‌ను సుప్రీం కోర్టు నిషేధించి చాలాకాలం అయ్యింది. అయితే ఈ భూతం తరచూ ఏదో ఒక రూపంలో కోరలుచాస్తూ జూనియర్లను వేధించడం, ఇబ్బందులకు గురిచేయడం చేస్తూనే వుంది. ఇంజినీరింగ్ కాలేజీలతో పోలిస్తే మెడికల్ కాలేజీలలో ర్యాగింగ్ కల్చర్ కొంత ఎక్కువనేది బహిరంగ రహస్యం. మెడికల్ కాలేజీలు తక్కు వగా వుండడం, విద్యార్థులు కూడా తక్కువగానే వుంటుండడం వంటి కారణాలతో పాటు అనేక కారణాల వల్ల ర్యాగింగ్ నేటికీ కొన సాగుతూనే వుంది. అప్పటి

## సీనియర్ల నిర్వాకాలను దాచిపెడుతున్న యాజమాన్యాలు

వరకు ఇంటర్ చదివి నీట్‌లో మంచి ర్యాంక్ సాధించి వైద్య విద్యార్థులుగా కొత్తగా కాలేజీల్లో చేరుతున్న అబ్బాయిలు, అమ్మాయిలను వారి సీనియర్లు ర్యాగింగ్ పేరిట వేధిం చడం కఠిన చట్టాలు అమల్లోకి వచ్చిన తరువాత కూడా కొనసాగుతుండడం సర్కారీ విభాగాల వైఫల్యంగా చెప్పాలి.

మెడికల్ కాలేజీలో ర్యాగింగ్‌ను నివారించేందుకు యుజిసి కఠిన నిబంధనలను తీసుకువచ్చిందనేది తెలిసిందే. ప్రతీ కాలేజీలో యాంటీ ర్యాగింగ్ కమిటీనిచ యాంటీ ర్యాగింగ్ స్క్వాడ్‌ను, యాంటీ ర్యాగింగ్ సెల్‌ను ఏరా ్పటు చేయాల్సి వుంది. అన్ని విద్యా సంస్థల్లో కీలక విభాగాలు, విద్యార్థుల హాస్టళ్ల వద్ద సిసి టివిలు వుండాల్సి వుంది. ర్యాగింగ్‌కు వ్యతిరేకంగా విద్యార్థులకు అవగాహ న కలిగించడంపై వర్క్‌షాప్‌లు నిర్వహించాల్సి వుంది. కానీ చాలా కాలేజీల్లో ఇవన్నీ తూతూ మంత్రంగా వున్నాయని, నిబంధనల ప్రకారం వుండాల్సినవి కూడా అనే కచోట్ల లేవని సమాచారం.

మెడికల్ కాలేజీల్లో జూనియర్లను సీనియర్లు అనేకసార్లు వేధింపులకు గురిచేస్తున్న ఘటనలు వెలుగు చూస్తుండడం విదితమే. ఇది కూడా ర్యా గింగ్‌లో బాగమేనని వైద్యులు చెబుతున్నారు. వరంగల్ మెడికల్ కాలేజీల్లో రెండేళ్ల క్రితం హైదరాబాద్‌కు చెందిన ఓ గిరిజన వైద్య విద్యార్థినిని సీనియర్ వేధించడంతో ఆమె ఆత్మహత్యకు పాల్పడడం అప్పట్లో దేశ వ్యాప్తంగా సంచలనం రేపింది. ఈ ఘటనలో వేధింపులకు పాల్పడ్డ సీనియర్‌ను అరెస్టు చేసినా, ఇటువంటి ఘటనలు నే టికీ ఆగకుండా కొనసా గుతూనే వుండడం విశేషం. ఇక తాజాగా నల్లగొండ వైద్య కళాశాలలో కేరళకు చెందిన జూనియర్ విద్యార్థులను కొందరు సీనియర్లు వేధించడం క లకలం రేపింది. దీనిపై విచారణ జరిపిన యాజమాన్యం కొందరు సీనియర్లు మద్యం మత్తులో జూనియర్లను ర్యాగింగ్ చేశారని తేల్చింది. దీనికి కారకులైన ముగ్గురు సీనియర్లతో పాటు ఒక వైద్యుడిపై యాజమాన్యం వేటు వేసింది. ఇటు వంటిదే పాలమూరు కాలేజి, ములుగు కాలేజీలోనూ జరిగింది. గత ఏడాద గాంధీ, కాకతీయ మె డికల్ కాలేజీల్లోనూ ర్యాగింగ్ ఉదం తాలు వెలుగు చూశాయి. రాష్ట్రంలో నెల రోజుల క్రితం మెడికల్ కాలేజిలలో మొదటి సంవత్సవరం తరగతులు మొదలయ్యాయి. ఇదే అద నుగా రెండవ, మూడవ సంవత్సరం విద్యార్థులు కొత్తవారిని ర్యాగింగ్ పేరిట టార్చర్ పెడుతున్నారని వార్తలు రాసాగాయి. కొందరు సీనియర్లు జూనియర్లను అర్ధరాత్రి దాటిన తరువాత, తెల్లవారుజామున తమ గదులకు పిలిపించి ర్యాగింగ్ పేరిట అడ్డగోలు పనుల చేయిస్తున్నారని సమాచారం. కొన్నిచోట్ల అశ్లీల పుస్త కాలను బిగ్గరగా చదవాలని కోరుతున్నారని తెలిసింది. వీటికి భిన్నంగా ఖమ్మం మెడికల్ కాలేజిలో ఓ విద్యార్థికి అసిస్టెంట్ ప్రొఫెసర్ గుండు గీయించిన ఉదంతం సంచల నం రేపింది. హెయిర్ కటింగ్ చైనీయుల తరహాలో వుండడంతో ఆగ్రహించిన అసిస్టెంట్ ప్రొఫె సర్ సదరు విద్యార్థికి గుండు గీయించగా దీనిపై బాధి తుడు కాలేజి యాజమాన్యానికి ఫిర్యా దు చేశా డు. ఈ ఫిర్యాదుమేరకు సదరు అసిస్టెంట్ ప్రొఫె సర్‌ను విధుల నుంచి తప్పించి, విచారణ చేబట్టారు. ఈ తరహా ఘటనలను పూర్తిగా నిలువరించేందుకు వైద్యశాఖ మ రింత పగడ్బందీగాచర్యలుచేబట్టాల్సిన అవసరం వుంది.

# రాష్ట్రంలో 40 వేల మెగావాట్ల రెన్యువబుల్ ఎనర్జీ

## ఎనర్జీ పాలసీ-2024 ఖరారు

**హైదరాబాద్, నవంబరు 17, ప్రభాతవార్త:** రాష్ట్రంలో వచ్చే పదేళ్లలో 40,400 మెగావాట్ల పునరుత్పాదక విద్యుత్‌ను కొత్తగా అందుబాటులోకి తీసుకురావాలని ప్రభుత్వం నిర్ణయించింది. 2034-35 ఆర్థిక సంవత్సరం నాటికి ఈ మేరకు పవన, సౌర, పంప్డ్ స్టోరేజ్‌తో కూడిన రెన్యువబుల్ ఎనర్జీని ఉత్పత్తి చేసేందుకు అవసరమైన సామర్థ్యం కలిగిన యూనిట్లను ఏర్పాటు చేయనుంది.

అధికారవర్గాల సమాచారం ప్రకారం దీనికి సంబంధించి పునరుత్పాదక విద్యుత్ పాలసీ-2024ను ఖరారు చేసింది. ప్రస్తుతం రాష్ట్రంలో 10 వేల మెగావాట్ల మేర పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం కలిగి ఉంది. దీన్ని పదేళ్లలో 50400 మెగావాట్లకు చేయలని లక్ష్యంతో ప్రణాళికను రూపొందించింది. రాష్ట్రంలోని రిజర్వాయర్లపై ఫ్లోటింగ్ సోలార్ యూనిట్లను ఏర్పాటు చేసేందకు ప్రభుత్వం ప్రాధాన్యతన ఇవ్వనుంది. రాష్ట్రంలో ప్రభుత్వ భూముల్లో నామ మాత్రపు అద్దెతో దెవలపర్లు, ప్రైవేటు సంస్థలు, వ్యక్తులకు 10 శాతం రేటుతో లీజు ఇవ్వడం ద్వారా పునరుత్పాదక ఇంధన విద్యుత్ ఉత్పత్తి యూనియట్లను ఏర్పాటు చేయించనుంది. టారిఫ్ ఆధారిత కాంపిటేటివ్ బిడ్డింగ్ ద్వారా పవన, సోలార్, పంప్డ్ స్టోరేజీ పద్దతిలో యూనిట్ల ఏర్పాటు బాధ్యతలను ప్రైవేటు వ్యక్తులు, సంస్థలకు అప్పగించనుంది.

డెవలపర్లు రాష్ట్రంలో పవన, సోలార్, పంప్డ్ స్టోరేజీ ల ద్వారా విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చేసుకుని, తద్వారా ఉత్పత్తి చేసే విద్యుత్‌ను ప్రవేటు సంస్థలకు ఓపెన్ యాక్సస్ ద్వారా విక్రయించుకునే అవకాశాన్ని కల్పించనుంది.

## 21న 'సారంగపాణి జాతకం' టీజర్ విడుదల

మోహనకృష్ణ ఇంద్రగంటి దర్శకత్వంలో శ్రీదేవి మూవీస్ పతాకంపై శివలెంక కృష్ణ ప్రసాద్ నిర్మిస్తున్న సినిమా 'సారంగపాణి ాతకం'. ఇందులో ప్రియదర్శి సరసన తెలుగమ్మాయి రూప కొడువాయూర్ కథానాయికగా నటించారు. 'జెంటిల్‌మన్', 'సమ్మోహనం' విజయాల తర్వాత మోహనకృష్ణ ఇంద్రగంటి, శివలెంక కృష్ణప్రసాద్ కలయికలో రూపొందుతున్న మూడో చిత్రమిది. డిసెంబర్ 20వ తేదీన సినిమా విడుదల చేయనున్నారు. నవంబర్ 21, ఉదయం 11:12 కి టీజర్ విడుదల చేయనున్నట్లు ఈ రోజు వెల్లడించారు. .. శివలెంక కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ...ఈ నెల 21వ తేదీన ఉదయం 11:12 గంటలకు మా



'సారంగపాణి జాతకం' టీజర్ విడుదల చేయనున్నాం. ప్రేక్షకులకు మా సారంగపాణి ప్రపంచం ఎలా ఉంటుందో ఆ రోజు పరిచయం చేస్తాం. సినిమా చిత్రీకరణ సెప్టెంబర్ మొదటి వారంలో పూర్తి చేశాం. డబ్బింగ్ కార్యక్రమాలు సైతం పూర్తి అయ్యాయి. పోస్ట్ ప్రొడక్షన్ పనులు తుది దశకు చేరుకున్నాయి. ప్రస్తుతం రీ రికార్డింగ్ పనులు జరుగుతున్నాయి. మనిషి భవిష్యత్తు చేతి రేఖల్లో ఉంటుందా? లేదా చేసే చేతల్లో ఉంటుందా? అనే ప్రశ్నకు జవాబు ఇచ్చే ఓ పరిపూర్ణ హాస్యరస చిత్రమిది. ఇంటిల్లిపాది చూసి నవ్వుకునే వినోదాత్మక సినిమా. మోహనకృష్ణ ఇంద్రగంటి అద్భుతంగా తీశారు. ఏడాది ఆఖరులో అందరినీ నవ్విస్తుందీ సినిమా అని అన్నారు. ప్రియదర్శి పులికొండ, రూప కొడువాయూర్ జంటగా నటించిన ఈ సినిమాలో నరేష్ విజయకృష్ణ, తనికెళ్ళ భరణి, శ్రీనివాస్ అవసరాల, 'వెన్నెల' కిశోర్, 'వైవా' హర్ష, శివన్నారాయణ, అశోక్ కుమార్, రాజా చెంబోలు, వడ్లమాని శ్రీనివాస్, ప్రదీప్ రుద్ర, రమేష్ రెడ్డి, కల్పలత, రూప లక్ష్మి, హర్షిణి, కె.ఎల్.కె, మణి, 'ఐమ్యాక్స్' వెంకట్ ఇతర ప్రధాన తారాగణం.

# 'జీబ్రా'లో పవర్ ఫుల్ క్యారెక్టర్ చేశా'

## కన్నడ స్టార్ డాలీ ధనంజయ

**టాలెంటెడ్ హీరో** సత్య దేవ్, కన్నడ స్టార్ డాలీ ధనంజయ హైలీ యాంటిసిపేటెడ్ మల్టీ స్టారర్ జీబ్రా. ఈశ్వర్ కార్తీక్ దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని పద్మజ ఫిలింస్ ప్రైవేట్ లిమిటెడ్, ఓల్డ్ టౌన్ పిక్చర్స్ బ్యానర్‌పై ఎస్ఎన్ రెడ్డి, ఎస్ పద్మజ, బాల సుందరం, దినేష్ సుందరం నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ట్రైలర్ టీజర్ హ్యూజ్ క్రియేట్ చేశాయి. జీబ్రా నవంబర్ 22న థియేటర్లలోకి రానుంది. ఈ సందర్భంగా కన్నడ స్టార్ డాలీ ధనంజయ సినిమా విశేషాల్ని పంచుకున్నారు.

**జీబ్రాలో మీ క్యారెక్టర్ ఎలా ఉంటుంది?**

జీబ్రాలో బ్యాంక్, గ్యాంగ్ స్టర్ రెండు వరల్డ్స్ వున్నాయి. ఇందులో నాది పవర్ ఫుల్ ఇంటెన్స్ గ్యాంగ్ స్టర్ రోల్. సినిమా అంతా బ్యాంక్ చుట్టూ వుండే ఆర్థిక నేరాలు చుట్టూ ఉంటుంది. మనం చాలా ఫైనాన్సియల్ క్రైమ్స్ గురించి వింటా ఉంటాము. ఒక కామన్ మ్యాన్‌గా మనకి బ్యాంక్ లావాదేవీల గురించి అంత లోతుగా తెలీదు. ఈ సినిమా బ్యాంకింగ్ సిస్టం, అందులోని ఫైనాన్సియల్ క్రైమ్ బ్యాక్ డ్రాప్‌లో ఉంటుంది. దర్శకుడు ఈశ్వర్ ట్రూ ఇన్సిడెంట్స్ ఆధారంగా ఈ కథని రాశాడు. సినిమా చాలా అద్భుతంగా వచ్చింది.

**డైరెక్టర్ ఈశ్వర్ ఈ కథ చెప్పినపుడు ఎలా అనిపించింది ?**

నేను చాలా సర్ ప్రైజ్ అయ్యాను. ఫైనాన్సియల్ క్రైమ్ గురించి వింటూ వుంటాం. కానీ అవి ఎలా జరుగుతాయో తెలీదు. దర్శకుడు ఈ కథ చెప్పినపుడు కళ్ళకు కట్టినట్టు కనిపించింది. ఆయన బౌండ్ స్క్రిప్ట్‌తో వచ్చారు. ఈశ్వర్ జీబ్రాని అన్ని కమర్షియల్ ఎలిమెంట్స్‌తో కూడిన మాస్ ఎంటర్ టైనర్ గా తీర్చిదిద్దాడు. కామెడీ, ఫన్, యాక్షన్ ఇలా అన్ని ఎలిమెంట్స్‌ని చక్కగా బ్లెండ్ చేశాడు. జీబ్రా స్క్రీన్ ప్లే చాలా కొత్తగా ఉంటుంది.

**సత్యదేవ్ గారితో వర్క్ చేయడం ఎలా అనిపించింది ?**

సత్యదేవ్ వెరీ ఆర్గానిక్ అండ్ వెర్సటైల్ యాక్టర్. నాకు చాలా మంచి స్నేహితుడు. సత్యతో వర్క్ చేయడం చాలా ఎంజాయ్ చేశాను. ఈ సినిమా మాకు మంచి విజయాన్ని ఇస్తుందనే నమ్మకం ఉంది.



**నిర్మాతల గురించి ?**

ఎస్ఎన్ రెడ్డి, బాల, దినేష్ సినిమా అంటే చాలా పాషన్ వున్న నిర్మాతలు. సినిమాకి కావాల్సినవి సమకూర్చారు. చాలా గ్రాండ్ గా నిర్మించారు.

**రవి బస్రూర్ మ్యూజిక్ గురించి ?**

రవి బస్రూర్ ఎక్స్ ట్రార్డినరీ మ్యూజిక్ ఇచ్చారు. ఆయన కేజీఎఫ్, సలార్ సినిమాకి ఎంత అద్భుతమైన మ్యూజిక్ ఇచ్చారో అందరికీ తెలుసు. జీబ్రాలో మాత్రం కొత్త రవి బస్రూర్‌ని చూస్తారు. మ్యూజిక్ చాలా డిఫరెంట్ గా ఉంటుంది. బీజీఎం అదిరిపోతుంది.

**తెలుగు ప్రేక్షకులు మిమ్మల్ని జాలి రెడ్డిగా పిలుస్తుంటారు ఎలా అనిపిస్తుంది?**

పుష్ప సినిమాలోని జాలి రెడ్డి పాత్ర నా కెరీర్‌లో మెమరబుల్. తెలుగు ప్రేక్షకులు మన జాలి రెడ్డి అని వోన్ చేసుకోవడం ఎంతో ఆనందాన్ని ఇచ్చింది. ఆ పాత్రకు ప్రేక్షకులు ఇచ్చిన ప్రేమని మర్చిపోలేను. తెలుగులో మరిన్ని సినిమాలు చేసి ఆడియన్స్‌ని అలరించాలని వుంది.

## 28న రానున్న 'అనాధ'



**గోనేంద్ర ఫిలిమ్స్** పతాకంపై శ్రీఇంద్ర, నికిత స్వామి, యుక్త పెర్వి హీరో హీరోయిన్లుగా నటిస్తున్న యాక్షన్ అడ్వెంచర్ 'అనాధ'. అన్ని హంగులు పూర్తి చేసుకున్న ఈ చిత్రం నవంబర్ 28న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా చిత్ర హీరో కం నిర్మాత శ్రీఇంద్ర మాట్లాడుతూ, ఇది ఒక మంచి కమర్షియల్ యాక్షన్ అడ్వెంచర్ థ్రిల్లర్. ఈ చిత్రంలో యూత్‌కి కావలసిన అన్ని అంశాలు ఉంటాయి. పర్టిక్యులర్‌గా మ్యూజికల్‌గా ఈ చిత్రం ప్రతి ఒక్కరిని ఆకట్టుకుంటుంది. ఈ చిత్రంలో ఒక యూత్‌కే కాకుండా సకుటుంబ సపరివార సమేతంగా చూసే విధంగా ఈ చిత్రాన్ని తీర్చిదిద్దడం జరిగింది. అన్ని హంగులతో ఈ చిత్రాన్ని ఈనెల 28న ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నాం అన్నారు.

## 22న రానున్న 'రోటి, కపడా, రొమాన్స్'



**హుషారు,** సినిమా చూపిస్త మావ, మేం వయసుకు వచ్చాం, ప్రేమ ఇష్క్ కాదల్, పాగల్ వంటి యూత్ ఫుల్ చిత్రాలను నిర్మించిన ప్రముఖ నిర్మాత, లక్కీ మీడియా అధినేత బెక్కెం వేణుగోపాల్.. సృజన్ కుమార్ బొజ్జంతో కలిసి నిర్మించిన చిత్రం రోటి కపడా రొమాన్స్. హర్ష నర్రా, సందీప్ సరోజ్, తరుణ్, సుప్రజ్ రంగా, సోనూ ఠాకూర్, నువ్వేక్ష, మేఘలేఖ, ఖుష్బూ చౌదరి హీరోహీరోయిన్లుగా నటిస్తున్న ఈ చిత్రానికి విక్రమ్ రెడ్డి దర్శకుడు. నవంబరు 22న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ వేడుకలో చిత్రంలోని నటీనటులు, చిత్ర నిర్మాతలు, దర్శకుడుతో పాటు దర్శకులు యదు వంశీ, పవన్ సాధినేని, హర్ష, రచయిత కోనవెంకట్, నిర్మాతలు కేఎల్ దామోదర్ ప్రసాద్, చదల వాడ శ్రీనివాసరావు, తుమ్మల పల్లి రామసత్య నారాయణ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హనుమాన్ చిత్రంతో పాన్ ఇండియా స్టార్‌గా ఎదిగిన సూపర్‌హీరో తేజా సజ్జా విచ్చేశారు. ఈ సందర్భంగా తేజా సజ్జా మాట్లాడుతూ, ఈ చిత్రంతో నిర్మాత బెక్కెం వేణుగోపాల్ ఎంతో మంది నూతన నటీనటులను పరిచయం చేస్తున్నాడు. ఆయన ఇప్పటి వరకు తీసిన 14 సినిమాల్లో ఎంతో మంది దర్శకులను, రచయితలను, నటీనటులను సినీ పరిశ్రమకు పరిచయం చేశాడు. ఇక రోటి కపడా రొమాన్స్‌తో ఈ నవంబరు 22న చాలా మంది నూతన నటీనటులు పుట్టబోతున్నారు. తప్పకుండా ఈ చిత్రం విజయం సాధించి, అందరికి మంచి బ్రేక్ నివ్వాలి అన్నారు. దర్శకుడు విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ ఈ సినిమాను ఎంతో కష్టపడి చేశాను. నేటి యూత్‌కు కనెక్ట్ అయ్యే విధంగా ఈసినిమా ఉంటుంది. ఈ సినిమా అందరిని నవ్విస్తుంది..ఏడిపిస్తుంది.. బాధపెడుతుంది.. ఆలోచింపజేస్తుంది. కుటుంబంతో చూడదగ్గ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ ఇది. ఈ సినిమా ఓటీటీ రైట్స్ , థియేట్రికల్ రైట్స్ ఇలా అన్ని హక్కులు విడుదలకు ముందే అమ్మేశారు. సినిమా చూసి నచ్చి అందరూ హక్కులు కొనుక్కున్నారు. దీంతో మాకు విజయంపై మరింత నమ్మకం పెరిగింది. ఈ సినిమా విజయం సాధించకపోతే నేను దర్శకుడిగా రిటైర్‌మెంట్ ప్రకటిస్తున్నాను'అన్నారు. చిత్ర నిర్మాతలు మాట్లాడుతూ, ఈ సినిమాలో అన్ని ఎమోషన్స్ వుంటాయి. ముఖ్యంగా నేటి యూత్‌కు నచ్చే లవ్‌స్టోరీలో ఓ భిన్నమైన కోణాన్ని దర్శకుడు ఈ చిత్రంలో ఆవిష్కరించాడు. తప్పకుండా చిత్రం అందరికి నచ్చుతుందే నమ్మకం వుంది అన్నారు.

## 'దేవకి నందన వాసుదేవ' మంచి ఎమోషనల్, యాక్షన్, కమర్షియల్ ఎంటర్‌టైనర్: డైరెక్టర్ అర్జున్ జంధ్యాల



**'సూపర్ స్టార్** కృష్ణ మనవడు, సూపర్ స్టార్ మహేష్ బాబు మేనల్లుడు అశోక్ గల్లా తన సెకండ్ మూవీ 'దేవకి నందన వాసుదేవ'తో అలరించడానికి సిద్ధంగా వున్నారు. ఈ చిత్రానికి గుణ 369తో హిట్ కొట్టిన అర్జున్ జంధ్యాల దర్శకత్వం వహిస్తున్నారు. ప్రశాంత్ వర్మ కథ అందించారు. నల్లపనేని యామిని సమర్పణలో లలితాంబిక ప్రొడక్షన్స్ బ్యానర్‌పై సోమినేని బాలకృష్ణ నిర్మించారు. ఇప్పటికే టీజర్, ట్రైలర్, సాంగ్స్ సినిమాపై మంచి బజ్ క్రియేట్ చేశాయి. నవంబర్ 22 ఈ సినిమా థియేటర్లలోకి రానుంది. ఈ సందర్భంగా డైరెక్టర్ అర్జున్ జంధ్యాల విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలని పంచుకున్నారు.

**గుణ 369 తర్వాత మీ రెండో సినిమాకి ఇంత గ్యాప్ రావడానికి కారణం?**

గ్యాప్ ఏమీ లేదండి. కరోనా కారణంగా సహజంగానే అందరికీ ఓ రెండేళ్ల గ్యాప్ వచ్చింది. తర్వాత ఈ ప్రాజెక్ట్ తో దాదాపు ఏడాదిన్నరగా ట్రావెల్ అవుతున్నాను. ఇలా చూసుకుంటే గ్యాప్ లేనట్లే.

**'దేవకి నందన వాసుదేవ' ట్రైలర్ లో కంసుడు, కృష్ణుడు రిఫరెన్స్ కనిపించింది ? ఆ కథ స్ఫూర్తి ఉందా ?**

ఆ రిఫరెన్స్ ఇందులో ఉంటుంది. మూడో సంతానం వలన మరణం అని ట్రైలర్‌లోనే చాలా క్లియర్‌గా చెప్పాము. అయితే చెప్పనివిశేషాలు చాలాఉన్నాయి. ట్రైలర్లో కంటే చాలా ఎక్కువ కథ సినిమాలో ఉంది.

**ఈమధ్య డివోషనల్ కంటెంట్ ఉన్న సినిమాలు విజయం సాధిస్తున్నాయి కదా.. ఆ తరహాలో ఈ కథ చేశారా?**

అలా ఏం లేదండి. హనుమాన్ సినిమా రాకముందే ఈ కథని లాక్ చేసుకున్నాం. నేను, నిర్మాత కలిసి ఒక సినిమా చేయాలనుకున్నాము. అలాగే నిర్మాత గారికి ప్రశాంత్ గారికి ఒక కమిట్మెంట్ ఉంది. అశోక్ గల్లా గారికి అంతకుముందుఒక కథ చెప్పాను. ఆ వర్క్ జరుగుతున్న సమయంలో ప్రశాంత్ గారు ఈ కథ చెప్పారు. ఇది అశోక్ గారికి నచ్చింది. మా అందరి మధ్య చాలా మంచి బాండింగ్ ఉంది. ప్రశాంత్ గారికి నేను తీసిన గుణ సినిమా ఇష్టం. ఈ కథకు నేనైతే ఒకే అని ఆయన భావించారు. అలా ఈ ప్రాజెక్టుని చేయడం జరిగింది.

**ప్రశాంత్ చెప్పిన కథకి మీరు ఎలాంటి మార్పులు చేసుకున్నారు?**

దర్శకుడిగా కథని ఓన్ చేసుకోవాలి. అలా చేసుకున్నప్పుడు కొన్ని ఐడియాస్ వస్తాయి. కథని ఇంకా అద్భుతంగా చెప్పాలనిపిస్తుంది. నేను చెప్పిన కొన్ని ఆలోచనలకి ప్రశాంత్ గారు హ్యాపీగా ఫీలయ్యారు. ఆయన సినిమా చూసి చాలా సర్ ప్రైజ్ ఫీల్ అయ్యారు.

**ఈ సినిమాలో మీకు ఛాలెంజింగ్ గా అనిపించినా ఎలిమెంట్స్ ఏమిటి?**

ఒక సక్సెస్ఫుల్ డైరెక్టర్ ఇచ్చిన కథకి 100 న్యాయం చేయాలి. అలాగే ఖచ్చితంగా ఈ సినిమాని హిట్ చేయాలి. ఈ రెండిటిని దృష్టిలో పెట్టుకొని వర్క్ చేయడం ఛాలెంజింగ్.

**నిర్మాతలు సపోర్ట్ గురించి?**

బాలకృష్ణ గారు చాలా పాషనేట్ ప్రొడ్యూసర్. ఈ కథకి ఏం కావాలో అన్ని సమకూర్చి చాలా గ్రాండియర్‌గా సినిమాని నిర్మించారు.

**కొత్తగా చేస్తున్న ప్రాజెక్ట్స్ గురించి?**

ఒక కథ సిద్ధంగా వుంది. 'దేవకి నందన వాసుదేవ' రిలీజ్ తర్వాత దీనిపై దృష్టి పెడతాను .




## అలరించిన 'సినిమాటికా ఎక్స్‌పో' 2వ ఎడిషన్



ప్రపంచ ప్రఖ్యాత యానిమేషన్, విఎఫ్ఎక్స్, గేమింగ్ రంగాలకు సంబంధించిన టెక్నాలజీ, టెక్నీషియన్స్‌ను ఒకటే చోటికి చేర్చి సందర్శకులకు పరిచయం చేసే ఇండియాజాయ్,సినిమాటికా ఎక్స్ పో మరోసారి అలరించింది. గతేడాది ఆవిష్కరించిన అంతర్జాతీయ ప్రదర్శనకు తెలుగు చలనచిత్ర పరిశ్రమ సహా పలువురు ప్రముఖుల నుంచి అనూహ్య స్పందన లభించడంతో ఈ ఏడాది సినిమాటికా ఎక్స్‌పో 2వ ఎడిషన్‌ను నవంబర్ 16, 17 తేదీలలో హెచ్.ఐ.సి.సి నోవోటెల్ ప్రాంగణంలో నిర్వహించారు. తెలంగాణ ఐటి శాఖ సహకారంతో.. సినిమా, టెక్నాలజీ, సృజనాత్మకత వంటి అంశాలపై అవగాహన కల్పించడంతో పాటు ప్రపంచ ప్రఖ్యాత విజువల్ ఎఫెక్ట్స్ టెక్నీషయన్లను, ఫిలింమేకర్లను, సోనీయారీరెడ్ తదితర టెక్నాలజీ కంపెనీలకు చెందిన ప్రతినిధులను ఒకే చోట కలుసుకోవడానికి ఈ ఎక్స్‌పో వేదిక అయింది. మరొక విశేషం ఏంటంటే.. గ్లోబల్ తెలుగు కంటెంట్ క్రియేటర్స్, ఇన్‌ఫ్లుయెన్సర్స్ కమ్యూనిటీ, తెలుగు డిజిటల్ మీడియా ఫెడరేషన్ (తెలుగు డీఎంఎఫ్).. సినిమాటికాతో కలసి, టెక్ దిగ్గజాలు మరియు కంటెంట్ క్రియేటర్ల మధ్య సంబంధాలను బలోపేతం చేయడానికి చొరవ తీసుకుంది. అంతేకాదు, ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు క్రియేటర్‌లు, ఇన్‌ఫ్లుయెన్సర్‌లు ఇండస్ట్రీ ఎదుగుదలతో కీలక పాత్ర పోషిస్తున్నందున వారిని మరింత ప్రోత్సహించడానికి 'క్రియేటర్స్ అండ్ ఇన్‌ఫ్లుయెన్సర్స్ అవార్డ్స్ 2024' ని కూడా ఇదే వేదిక నుంచి ప్రధానం చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా దర్శకులు రాంగోపాల్ వర్మ, సందీప్ రెడ్డి వంగ ,సినిమాటో గ్రాఫర్ సెంథిల్ కుమార్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా డైరెక్టర్ ఆర్జీవి మాట్లాడుతూ నేను మొదలు పెట్టిన ప్పుడు సినిమా వేరు ప్రస్తుతం సినిమా వేరు. సినిమాకి సంబంధించిన విజువల్స్ టెక్నాలజీ ఇవన్నీ కూడా మారుతూ వచ్చాయి. ప్రస్తుతం సందీప్ రెడ్డి వంగ లాంటి దర్శకులు కొత్తదనంతో ఇండస్ట్రీని ఏలుతున్నారు. ఇది ఇంత గ్రాండ్ స్కేల్లో ఆర్గనైజ్ చేస్తున్న టీం కి అభినందనలు తెలియజేస్తున్నాను అన్నారు. దర్శకుడు సందీప్ రెడ్డి వంగ మాట్లాడుతూ నేను ఈ ఈవెంట్‌కి కేవలం ఆర్జీవి కోసమే వచ్చాను. కానీ ఈవెంట్ ఇంత గ్రాండ్ గా ఉంటుంది అనుకోలేదు. ఈ సినిమాటిక ఎక్స్పో 2వ ఎడిషన్ గ్రాండ్ సక్సెస్ అవ్వాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అన్నారు. సినిమాటోగ్రాఫర్ సెంథిల్ కుమార్ మాట్లాడుతూ ఈ సినిమాటిక ఎక్స్పో ప్లాట్ఫారం ఎంతోమందికి ఇన్నోవేటివ్‌అలగా ఒకరికొకరు సాయం చేసుకుంటూ ఫ్యూచర్లో సినిమాని ఇంకా గ్రాండ్‌గా తీసుకెళ్లడానికి ఉపయోగపడుతుందన్నారు.

## 'ఎస్ఐ యుగంధర్' సినిమా లాంచ్



**వెరీ ట్యాలెంటెడ్** ఆది సాయికుమార్ హీరోగా యశ్వంత్ దర్శకత్వంలో శ్రీ పినాక మోషన్ పిక్చర్స్ బ్యానర్ పై ప్రదీప్ జూలూరు నిర్మిస్తున్న క్రైమ్ యాక్షన్ థ్రిల్లర్ ' ఎస్ఐ యుగంధర్'. రాకేందు మౌళి మరో కీలక పాత్రలో నటిస్తున్న ఈ చిత్రంలో మేఘలేఖ హీరోయిన్. ఈ రోజు పూజా కార్యక్రమంతో ఈ చిత్రం గ్రాండ్ గా లాంచ్ అయ్యింది. ముహూర్తపు సన్నివేశానికి హీరో సందీప్ కిషన్ క్లాప్ ఇచ్చారు. సాయి కుమార్ మేకర్స్‌కి స్క్రిప్ట్ అందించారు. ఈ సందర్భంగా మేకర్స్ ఇంటెన్స్ ఫస్ట్ లుక్ పోస్టర్‌ని లాంచ్‌చేశారు. ఆది సాయి కుమార్‌ను పవర్ ఫుల్ పోలీస్ ఆఫీసర్‌గా ప్రజెంట్ చేసిన ఫస్ట్ లుక్ అదిరిపోయింది.

మూవీ లాంచింగ్ ఈవెంట్‌లో సాయి కుమార్ మాట్లాడుతూ.. ముందుగా రామోజీరావు గారికి హ్యాపీ బర్త్ డే. వి మిస్ యు సార్. మీ బ్లెస్సింగ్స్ మా అందరికీ ఎప్పుడు ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. ఆయన బర్త్‌డేరోజున ఈ సినిమాకి ఈటీవీ విన్ వారు అసోసియేట్ అవ్వడం చాలా ఆనందంగా ఉంది. ఈ కథని ఈటీవీ విన్ ఓన్ చేసుకోవడమే ఫస్ట్ సక్సెస్. టైటిల్ చాలా పవర్ ఫుల్ గా ఉంది. చాలా మంచి యంగ్ టీమ్‌తో కలిసి పని చేస్తున్నారు. మంచి సినిమా చేస్తే ఆదరించడానికిఆడియన్స్ ఎప్పుడూ సిద్ధంగా ఉంటారు. 2025 ఆదికి ఒక మంచి కొత్త సంవత్సరం అవ్వాలని మంచి సక్సెస్ రావాలని కోరుకుంటున్నాను. సినిమా చాలా డిఫరెంట్ గా కనిపిస్తోంది. అందరికీ ఆల్ ది వెరీ బెస్ట్. సినిమా చాలా మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నాను అన్నారు.

హీరో ఆది సాయికుమార్ మాట్లాడుతూ, ఒక యంగ్ టీమ్ తో కలిసి పని చేస్తున్నాం. చాలా కొత్తగా ప్రజెంట్ చేస్తారని నమ్మకం ఉంది. కంటెంట్ నమ్మి సినిమాని చేస్తున్నాం. ప్రదీప్ గారు చాలా పాషనేట్ ప్రొడ్యూసర్. ఈటీవీ వారికి థాంక్యూ. ఈ సినిమా కథ నచ్చి వాళ్ళు రైట్స్ తీసుకుని సినిమాని ముందుకు తీసుకొస్తున్నారు. 18 నుంచి షూట్ స్టార్ట్ కాబోతుంది. ఈసారి ఖచ్చితంగా హిట్ కొడుతున్నాం అన్నారు. హీరోయిన్ మేఘలేఖ మాట్లాడుతూ, దర్శక నిర్మాతలకు ధన్యవాదాలు. ఈ అవకాశం ఇచ్చినందుకు వారికి కృతజ్ఞతలు. ఆదితో వర్క్‌చేయడం చాలా ఎక్సైటింగ్‌గా ఉంది. త్వరలోనే థియేటర్స్‌లో కలుద్దాం అన్నారు

డైరెక్టర్ యశ్వంత్ మాట్లాడుతూ, చాలా యూనిక్ థ్రిల్లర్ ఇది. చాలా బాగుంటుంది. ఆది గారికి ఈ కథనచ్చింది వెంటనే మనం చేస్తున్నామని చెప్పారు. ఆయన చాలా సపోర్ట్ చేశారు. నిర్మాతలకి థాంక్యూ సో మచ్. టీంలో అందరికీ థాంక్ యూ సో మచ్ అన్నారు.

రాకేందు మౌళి మాట్లాడుతూ, ఈ సినిమాలో నేను ప్రతి నాయకుడి పాత్రలో నటిస్తున్నాను. నేను కొన్నాళ్లుగా కేవలం రచన పైన దృష్టి పెట్టాను. ఈ కథ నాకు చాలా నచ్చింది. అందుకే ఆ క్యారెక్టర్ చేయడానికి ఒప్పుకున్నాను. ఆది గారితో కలిసి ఫస్ట్ టైం వర్క్ చేయడం చాలా ఆనందంగా ఉంది. డైరెక్టర్ చాలా అద్భుతంగా ఈ కథని చెప్పారు. తప్పకుండా ఈ సినిమా చాలా మంచి విజయం సాధిస్తుంది . ఇలాంటి మంచి కథతో ముందుకు వస్తున్న నిర్మాతలకి కంగ్రాజులేషన్స్. చాలా మంచి థ్రిల్లర్ ఇది. తప్పకుండా మీ అందరికీ నచ్చుతుంది అన్నారు. ఈటీవీ విన్ బిజినెస్ హెడ్ సాయికృష్ణ మాట్లాడుతూ.. ఈ కథ విన్నాము. చాలా యూనిక్ థ్రిల్లర్ అవుతుందని పించింది. అందుకే ఈ సినిమా రైట్స్ తీసుకున్నాము. డైరెక్టర్ స్క్రిప్ట్ ని చాలా అద్భుతంగా రాశారు. ఇదొక యూనిక్ థ్రిల్లర్ అవుతుంది. టీమ్ అందరికీ ఆల్ ది వెరీ బెస్ట్ అన్నారు.నిర్మాత ప్రదీప్ మాట్లాడుతూ,ఇది చాలా డిఫరెంట్ స్టోరీ. ఈ కథ వినగానే మా మైండ్‌లోకి ఆది వచ్చారు.ఈటీవీ వారి సపోర్ట్‌కు థాంక్ యూ అన్నారు.



## 'డ్రింకర్ సాయి' సినిమా టీజర్ లాంచ్

**ధర్మ, ఐశ్వర్య శర్మ** హీరో హీరోయిన్లుగా నటిస్తున్న సినిమా 'డ్రింకర్ సాయి'. బ్రాండ్ ఆఫ్ బ్యాడ్ బాయ్స్ అనేది ఈ చిత్ర ట్యాగ్ లైన్. ఈ చిత్రాన్ని ఎవరెస్ట్ సినిమాస్, స్మార్ట్ స్క్రీన్ ఎంటర్ టైన్‌మెంట్స్ బ్యానర్స్‌పై బసవరాజు శ్రీనివాస్, ఇస్మాయిల్ షేక్, బసవరాజు లహరిధర్ నిర్మిస్తున్నారు. కొన్ని వాస్తవ ఘటనల ఆధారంగా దర్శకుడు కిరణ్ తిరుమలశెట్టి ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. త్వరలోనే ఈ సినిమా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. ఈ రోజు "డ్రింకర్ సాయి" సినిమా టీజర్ ను సామాన్యులే సెలబ్రిటీలుగా రిలీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో.. నిర్మాత ఇస్మాయిల్ షేక్ మాట్లాడుతూ, "డ్రింకర్ సాయి" సినిమా టీజర్ మీ అందరికీ నచ్చిందని భావిస్తున్నాం. త్వరలోనే "డ్రింకర్ సాయి"సినిమాను మీ ముందుకు తీసుకొస్తాం. అన్నారు. నిర్మాత బసవరాజు లహరిధర్ మాట్లాడుతూ, అన్ని కమర్షియల్ ఎలిమెంట్స్ ఉన్న ప్రాపర్ మూవీ "డ్రింకర్ సాయి". ధర్మ పర్‌ఫార్మెన్స్ మీ అందరినీ ఇంప్రెస్ చేస్తుంది అన్నారు. హీరోయిన్ ఐశ్వర్య శర్మ మాట్లాడుతూ ఇలాంటి మంచి మూవీతో తెలుగు ఆడియెన్స్ ముందుకు రావడం సంతోషంగాఉంది. "డ్రింకర్ సాయి" మంచి లవ్ స్టోరీతో మిమ్మల్ని ఆకట్టుకుంటుంది అన్నారు. హీరో ధర్మ మాట్లాడుతూ "డ్రింకర్ సాయి"చూసి మీరు ఇది యూత్‌ను చెడగొట్టే సినిమా అనుకోకండి. మంచి లవ్ స్టోరీ ఉంది, అలాగే మీకు నచ్చే ఎన్నో ఎలిమెంట్స్ కథలో ఉన్నాయి. అన్నారు.దర్శకుడు కిరణ్ తిరుమలశెట్టి మాట్లాడుతూ టీజర్ చూసి నెగిటివ్ ఇంప్రెషన్ కలిగిన వారు థియేటర్‌లో సినిమా చూస్తే మంచి సినిమా చేశాడని దర్శకుడిగా నన్ను ప్రశంసిస్తారు అన్నారు.

# విదేశాలకు మన మునగాకు !



మునగాకులోని పోషక విలువలవల్ల పొందే ఆరోగ్య ప్రయోజనాలను సరళంగా అందరికీ చేర్చాలనుకుంది. ఆ ఆలోచనే గృహిణిగా ఉన్న ఆమెను విదేశాలకు మునగాకు పొడి ఎగుమతి చేసే పారిశ్రామికవేత్తగా మార్చింది.

జితేందర్, సరళ దంపతులు ఢిల్లీ వాతావరణ కాలుష్యానికి దూరంగా ఉండాలని హరియాణా, సోనీపట్ ఏర్పాటు సొంత గ్రామానికి వెళ్లిపోయారు. సేంద్రియ వ్యవసాయం చేయాలనే ఆలోచన వచ్చినప్పుడు ఢిల్లీలో ఇంటి డాబాపై పెంచిన మునగమొక్క గుర్తొచ్చింది. ఈ మొక్క వేగంగా ఎదుగుతుంది. ఈ ఆకుల్లో యాంటీఆక్సిడెంట్స్ సహా పలు పోషక విలువలు, ఔషధగుణాలు ఉండటంతో వీటి నుంచి ఆరోగ్య ప్రయోజనాలెన్నో పొందొచ్చు. దీంతో మునగ పంట వేయాలనుకున్నాం. నాణ్యమైన విత్తనాలు సేకరించి నాటి, జీవామృతం వంటి సేంద్రియ ఎరువులతో నేల సారాన్ని పెంచాం.



మూడున్నర లక్షల లీటర్ల నీటి ట్యాంకు నిర్మించి దాని ద్వారా మొక్కలకు సోలరైజ్డ్ నీటిని అందించాం. మునగచెట్లు పెరిగిన తర్వాత మునగాకును వేరుచేసి పొడిగా మార్చాం. ఎగ్జిబిషన్స్‌లో విక్రయించడం ద్వారా అవగాహన పెంచాం. ఓసారి ఒకాయన మేం తయారుచేస్తున్న మునగాకు పొడిని వెతుక్కుంటూ మావూరికొచ్చారు. కనిపించిన వాళ్లందరినీ 'భార్యాభర్తలిద్దరు మునగాకు పండిస్తున్నార'ని అడిగి మరీ మా చిరునామాను తెలుసుకున్నారు. దాంతో మా సంస్థకు 'హస్బెండ్ వైఫ్ పామ్' పేరు పెట్టాం. ఇప్పుడు మునగాకు పొడిని ప్యాక్ రూపంలో కాకుండా క్యాప్సూల్స్ గానూ ఉత్పత్తి చేస్తున్నాం. దేశంలోనే కాకుండా, ప్రస్తుతం లండన్, అమెరికా, యూరప్ కూ ఎగుమతి చేస్తున్నాం. మహిళలకు ఉపాధి కల్పిస్తూ, ఇతర రైతులతోనూ సేంద్రియవిధానంలో మునగాకును పండించేలా చేసి వారి నుంచీ కొనుగోలు చేస్తున్నాం. త్వరలో 100 ఎకరాలకు విస్తరించనున్నాం అంటోంది సరళ.

# ప్రచారానికీ, పోలికలకూ దూరంగా..



**సంగీత దర్శకురాలు కూడా అయితే... వెంటనే ఆయనతో పోల్చి చూడటం మొదలు పెడతారంతా. కానీ ఈ ప్రచారానికీ, పోలికలకూ దూరంగా తన పని తాను చేసుకుపోతోంది ఖతీజా రెహమాన్,** గాయనిగానే కాకుండా... ఆల్బమ్లు, సినిమాలతో ప్రపంచంలో తనదైన ముద్ర వేస్తోంది. ఆ ప్రయాణం గురించి చెన్నైలోని మా ఇంట్లో అందరం కలిసి భోజనం చేయడం, నాన్నతో కలిసి ఆడుకోవడం... బాల్యంలో అంతా మామూలుగా ఉండేది. నన్ను, తమ్ముడిని, చెల్లిని చాలా గారంగా పెంచారు. అమ్మ సైరా స్వతంత్రభావాలున్న వ్యక్తి, నాన్న పాటలను గమనించేది. నాన్న పేరుప్రఖ్యాతుల గురించి చిన్నప్పుడు అంతగా తెలీదు. ఎదిగేకొద్దీ అర్థమైంది. సంగీతమంటే ఇష్టం చిన్నప్పుడే ఏర్పడింది. స్కూల్ స్థాయిలోనే కోరస్ బృందంలో పాడేదాన్ని. నేను పాటలు ప్రాక్టీస్ చేస్తుంటే నాన్న వినేవారని అమ్మ చెప్పేది. నాకు అవకాశమివ్వాలని నాన్నను అమ్మ అడుగుతూ ఉండేదట. అవకాశం... పదోతరగతిలో మాకు క్వార్టరీ పరీక్షలు జరుగుతున్నాయి. ఓ రోజురాత్రి నాన్న పిలిచి పాడమన్నారు. మూడు భాషల్లో నాతో చిన్న ట్రాక్ పాడించి రికార్డు చేశారు. ఆ మర్నాడు ఇంగ్లీష్ పరీక్షకెళుతుంటే స్టూడియోకు రావాలన్నారు. స్కూల్ తర్వాత వెళదామనుకుంటే 'నాన్న దగ్గర పాడే అవకాశం 'విలువైనది. మిస్ చేయకు' అని చెప్పింది అమ్మ. స్టూడియోకి వెళితే నాన్న ఉన్నారక్కడు. నా పాటను తానే రికార్డ్ చేశారు. అలా రోబో సినిమాలో తమిళం సహా మరో రెండు భాషల్లో పాడా. మొదటిసారి కదా! నాన్న బాగుందనేవరకు టెన్షన్‌గానే ఉన్నా, తనతో కలిసి పనిచేయాలంటే భయం. చిన్న తప్పు జరిగినా కోప్పడతారు.చాలా స్ట్రిక్ట్ వేరే ఎవరితోనైనా రికార్డింగ్ చేయించమని అడిగితే. ఏం కోప్పడములే. వచ్చి పాడమనేవారు. అలా ఆయనతో కలిసి పనిచేసి చాలా నేర్చుకున్నా..



**ఏడేళ్ల తర్వాత...** పై చదువులు, ఎన్జీవోలతో కలిసి పనిచేయడంవల్ల ప్రాక్టీస్‌కు ఏడేళ్లు దూరంగా ఉన్నా. పాడమని అమ్మ అడిగేది. ఓసారి చిన్నపాట పాడి అమ్మకు ఫోన్‌లో పంపిస్తే నాన్నకు వినిపించిందట. 'ఖతీజా గొంతు మారలేదు, సాధన చేస్తే తిరిగి పాడగలద'ని నాన్న చెప్పారట. ఆర్థికంగా నా కాళ్లపై నేను నిలబడాలనుకుంటానని నాన్నకు తెలుసు. సినిమాల్లో పాడకుండా సొంతంగా ఆల్బమ్స్ చెయ్యమని సలహా ఇచ్చారు. లతామంగేష్కర్ పాటలతో ఒక ఆల్బమ్ చేయాలనుకుంటున్నట్లు చెప్పి తన సలహాలు తీసుకున్నా. మూడేళ్ల సాధనతో 'కుహుకుహు' ఆల్బమ్ చేశాం. బాగుందని నాన్న చెప్పినప్పుడు ప్రపంచం మెచ్చినంత సంబరపడ్డా.

**మరవలేను...** నాన్న, యూ2 సంస్థ కంపోజ్ చేసిన 'అహింస'లో నాన్నతో కలిసి పాడాను. ఉర్దూ, తమిళం భాషల్లో నాన్న చేసిన 'ఫరిస్తా' ఆల్బమ్‌లోనూ పాడా. మంచి పేరొచ్చింది. ఇది అంతర్జాతీయ వేదికలపై ప్రదర్శించే అర్హత. ఈ ఆగస్టులో ఏఆర్ రెహమాన్ కూతురు... అంటేనే ప్రత్యేక గుర్తింపు. ఆమె విడుదలైన 'మిన్మిని సినిమాతో తొలిసారిగా సంగీత దర్శకత్వం వహించే అవకాశం లభించింది. ప్రపంచ సదస్సు, టెడెక్స్, ఐయూసీ వంటి వేదికలపై ప్రసంగించే అవకాశం అందుతుంది. పలు ఎన్జీవోలతో కలిసి పనిచేసిన అనుభవం ట్రయిల్ బ్లేజర్, ఎంపవర్ విమెన్ వంటి అవార్డులిచ్చారు. పదిచిత్రాలకు పైగా పాటలు పాడినా...

'పొన్నియిన్ సెల్వం'లోఖి నాన్నతో కలిసి పాడటం మరవలేను. ప్రపంచ సంగీతకళాకారులతో పనిచేయాలని, విదేశీసంగీతాన్ని కలిపి ఆల్బమ్స్ చేయాలనేది నా కల. అమ్మానాన్న మమ్మల్ని స్వేచ్ఛగా పెంచారు. కెరియర్లో మా నిర్ణయాలను గౌరవించారు. చెల్లి షెఫ్ కావడానికి పైచదువులు చదువుతున్నారు. నేను, తమ్ముడు సంగీత రంగంలో ఉన్నాను. కెరియర్లో మేం తీసుకునే నిర్ణయాలకు నాన్న ప్రోత్సహిస్తారు. మావారు రియాస్టీన్ షేక్ మహమ్మద్ సౌండ్ ఇంజినీర్ అందరిలో నాకు తన ప్రోత్సాహంతో ఉంటుంది. ఎక్స్‌పోజింగ్ చేయడంలో ఎవరికైనా స్వేచ్ఛ ఉందని ఎలా చెబుతారో, నా వస్త్రధారణ విషయంలో నాకూ అంతే స్వేచ్ఛ ఉంది. "రెహమాన్ కూతురు వస్త్రధారణ నాకు ఊపిరి ఆడనట్లు ఉంది. ఉన్నత కుటుంబంలో పుట్టి చదువుకున్నవాళ్ళు కూడా తేలికగా బ్రెయిన్వాష్ అవుతారు' అంటూ ఓ రచయిత నన్ను వేదనకు గురిచేసింది. బదులుగా నా దుస్తుల వల్ల ఉక్కిరిబిక్కిరి అయితే క్షమించండి. ముందు మీరు స్వచ్ఛమైన గాలిని పీల్చండి. నిజమైన స్త్రీవాదమంటే ఇతర మహిళలను కించపరచడం కాదు. దానికి అర్థాన్ని గూగుల్‌లో చూడమని సూచించాను.

# ఇక సులువుగా ..



**కజ్జికాయల పేరు ఒక్కటే కానీ..** అందులో స్టఫింగ్‌ను బట్టి.. రకరకాల రుచులను ఆస్వాదిస్తాం. వీటి కోసం ఒక అచ్చు గురించి తెలుస్తుంది. సాంకేతికత పెరిగాక.. వేగంగా, తేలిగ్గా చేసే డంప్లింగ్ మేకర్లను రూపొందించారు. మనకు అనుకూలంగా అనిపించేది కొనుక్కుంటే సరిపోతుంది. ఇవి ప్లాస్టిక్ తయారైనందున తుప్పు పట్టవు. ఈ పరికరం ఉంటే పని సులువైపోతుంది. ఇందులో చిన్న రొట్టెను, దాని మధ్యలో స్టఫింగ్‌ను ఉంచితే.. చక్కటి ఆకృతిలో కజ్జికాయ సిద్ధమవుతుంది. అన్నీ అయ్యాక.. కాగుతున్న నూనెలో వేయించుకోవాలి.

# ఐరన్ తగ్గిందేమో !

**కురులంటే అమ్మాయిలకు ఎంత** ప్రాణమో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. అలాంటిది అవి రాలుతోంటే బాధగా ఉంటుంది? ఊడటం ఆపడానికి షాంపూలు మార్చడం, ఏవేవో నూనెలు, హెయిర్ 20 ప్రయత్నించడం లాంటివి చేస్తుంటాం. అయినా కురులు రాలడం ఆగడం లేదని తిరిగి ఐడతాం. ఎన్నిసార్లు వాడే ప్రొడక్టదే సమస్య కాదు మరి. ఒంట్లో ఐరన్ శాతం తగ్గినా ఈ సమ్య ఎదురవుతుంది. యూకేలోని నేషనల్ హెల్త్ సర్వీస్ చేసిన అధ్యయనం ప్రకారం... జామందికి ఐరన్ లోపం వల్లే ఇలా జరుగుతోందట. ఆక్సిజన్ కురుల కుదుళ్ల సహా శరీరంలోని లన్నింటికీ మోసుకెళ్లే హిమోగ్లోబిన్ ఉత్పత్తి అవ్వాలంటే ఐరన్ తప్పనిసరి. దాన్నుంచి ఆక్సిజన్ "సంతగా అందక పోతే జుట్టు రాలడం, పెరుగుదల మందగించడం సమస్యలు వస్తాయి. కాబట్టి, ఓసారి ఐరన్ శాతం తగ్గిందేమో చెక్ చేసుకోండి. దాన్ని సరిచేసుకుంటే కురులు పెరగడం గమనించవచ్చు నని నిపుణులు చెబుతున్నారు. చేప, మాంసం, లివర్, చికెన్‌లతోపాటు పప్పుధాన్యాలు, టోఫు, పాలకూర, బీన్స్, క్వినోవా, అయితే తృణధాన్యాలు, సిట్రస్ పండ్లు ఎక్కువగా తీసుకోవాలి.అయితే వైద్యుల సలహా మాత్రం తప్పనిసరి.



## చెలి చిట్కా

★ నిమ్మ కాయడిప్పలను ఎండబెట్టి వాటిని గంధంతోపాటు పొగవేసిన నల్లులు చస్తాయి.

★. పేలు అధికముగా వుననవారు కొంచెం గెమాక్సిన్ పౌడర్‌ను రాత్రి తలలో వేసుకొని ఉదయాన్నే తలకుపోసుకుంటే పేలు వస్తాయి (గెమాక్సిన్ ఎక్కువ వేసుకొనరాదు 10 నరగామలు వాడాలి)

★. ఆకుకూరలుగాని కాయగూఏరలుగాని ఉప్పునీటిలో రాత్రంతా వుంచినచో మర్నాటికి తాజాగా ఉంటాయి.


★ మంచి టమాటాలు తడిగుడ్డలో చుట్టివుంచితే ఫ్రెష్‌గా ఉంటాయి.

★.ప గర్భిణీస్త్రీలు ఎప్పుడుకూడా ఎడమవైపు తిరిగి పడుకోవాలి. అలా పడుకొన్నప్పుడు రక్తప్రసరన చక్కగా జరుగుతుంది.


★ గర్భిణీస్త్రీలకు అస్తమానం దాహంవేస్తే పటికబెల్లం తింటే దాహం తీరుతుంది.

# రాళ్లతో చూడ చక్కని బొమ్మలు










ప్రత్యేకమైన రాళ్లతో కొంతమంది కళాకారులు స్టోన్ బ్యాలెన్సింగ్ ఆర్ట్ చూపిస్తే, వాటిని వాడే మరి కొందరు అందాల బొమ్మల్ని తీర్చిదిద్దితే.. స్టోన్ ఆర్ట్‌లో ఇంకాస్త కొత్త కళను చూపలేమా అనుకున్న ఆర్టిస్టులు ఇదిగో ఇలా రాళ్లమీదా త్రీడీ ఆర్ట్ చిత్రాల్ని వేస్తున్నారు. రకరకాల ఆకారాల్లోని నున్నని రాళ్లను తీసుకుని వాటి మీద థీమ్‌కు తగ్గ రంగుల్ని వాడుతూ చూడచక్కని బొమ్మల్ని గీస్తున్నారు. రాళ్లమీద కనిపించే ఈ త్రీడీ బొమ్మల్ని చూస్తుంటే అరె పెద్ద రాయిపైన పిట్టబొమ్మ వేసి చుట్టూ చిన్న చిన్నరాళ్లనీ భలేగా అమర్చారే, రాళ్లు వాడుతూనే అద్భుతమైన దృశ్యాన్ని తయారుచేశారే అన్నట్టుగా కనిపిస్తాయివన్నీ కూడా. నిజానికి ఇక్కడున్న ప్రతి బొమ్మలో ఉన్నది ఒక్కరాయి మాత్రమే మిగిలినవన్నీ ఆ రాయి మీద పెయింట్‌తో వేసి త్రీడీ రాళ్లా బొమ్మలూ..!








# కార్తిక పురాణము





మనం ఏ పురాణాన్ని చదివినా మానవతాదృక్పథము కనబడుతుంది. కార్తీక పురాణములో ఒక కథ ఉంది. కార్తీక మాసంలో ఏ దానము ముఖ్యమో, ఎవరికి దానము ఇవ్వలేనో చెప్పమని జనకుడు. వశిష్ఠ మహర్షిని అడిగాడు. అన్ని దానాలు మంచివేనంటూ దీపదానం అతిముఖ్యమని శివాలయమునగాని, విష్యాలయమునగాని దీపదానం చేటం, దీపాన్ని వెలిగించటం మంచిదని వశిష్ఠ మహర్షి చెప్పి, ఉదాహరణ ఒక కథ చెబుతాడు. పూర్వము పాంచాల దేశమును పాలిస్తున్న రాజుకు సంతానములేక ఎన్నెన్నో యజ్ఞ యాగాదులను చేశాడు. అయినా సంతానము కలుగలేదు. ఆయన విసుగు చెంది గోదావరి తీరాన తపస్సును కూర్చున్నాడు. పిప్పలాదుడను మునిపుంగవుడొచ్చి ఎందుకు తపస్సు చేస్తున్నావని అదిగాడు. సంతానము కొరకు అవి రాజు చెప్పాడు. ఆముని రాజుతో, "ఓయీ! కార్తీక మాసమున శివ సన్నిధిని శివదేవుని ప్రతికొరకు దీపదానము చేస్తే నీ కోరిక తీరుతుంది అని చెప్పాడు. రాజు తన దేశానికి వెళ్ళిన అత్యంత భక్తితో శివాలయమున కార్తీక మాసమంతా దీపారాధన చేసి, దాన ధర్మాలను చేశాడు. కథ. జాగ్రత్తగా కొన్ని ముఖ్య విషయాలు తెలుసు అన్ని దానాలు మంచిమే శివాలయం, వైష్ణవాలయం రెండు పవిత్ర స్థలాలే. భేదం లేదు. యాగాదులు చేసే సంతానం కలుగలేదు. యజ్ఞ యాగాదులు సంతానం కొరకు తపిస్తే సరైన మార్గదర్శి వచ్చాడు. ఏవిషయం లోనైనా తపన తపస్సు ముఖ్యం. అది ఉంటేనే ఉద్దేశం నెరవేరుతుంది దానము చేస్తే శివుడు ప్రతి నొందుతాడు. కోరిన వరాన్ని ఇస్తాడు. చేసే ఆ దానం నిర్లక్ష్యంతో చేయరాదు, భక్తి శ్రద్ధలతో చేయాలి విద్యుచ్ఛక్తి లేని ఆ రోజుల్లో ఊరికి కేంద్రమైన ఆలయం ప్రతి సాయంత్రం దీప కాంతులను దశ దిశల వ్యాపింప చేయాలన్న సక్షభావంతో ఆలయంలో దీపాలను వెలిగించాలి అని చెప్పి ఉంటారని అర్ధమవుతుంది. అంతేకాదు, ఇంట్లో దీపం కూడా వెలిగించుకోలేని పేదరికంలో మ్రగ్గుతువు వారికి ఉపకారం చేస్తే దృష్టితో దీప దానం, ఇతర దానాలు చేస్తే, మీకు మంచి కలుగుతుంది అని ధనవంతులకు వాతవు చెప్పినట్టు తెలుస్తుంది. మనం నీతిని గ్రహించి, నేటి పరిస్థితులు ఇన్ఫేకి ఏమి అవసరమో దాన్ని దానం చేయాలి ఋషుల ఆశయం నెరవేరుతుంది.

- రాచమడుగు శ్రీనివాసులు

# ట్యాబ్లెట్ ఎండని ఆపగలదా?

**ఎండ నుంచి చర్మాన్ని రక్షించుకోవడం కోసం చూస్తాం.** సమస్యల్లా బయటికి వెళ్లిన ప్రతిసారీ తిరిగి రాయాల్సి రావడమే ఈ ఇబ్బంది నుంచి తప్పించుకోవడానికి కొందరు సన్ పిల్సు వాడుతున్నారు. ఇంతకీ ఆనేంటి వేసుకుంటే క్రీమ్ అవసరం దొరుకుతోంది కదా అని నిపుణుల సలహా.

ఇది మనం సాధారణంగా తీసుకునే సమెంట్ల లాటి వీటిలో విటమిన్లు మినరల్స్, యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి యూవీ కిరణాల నుంచి చర్మానికి రక్షణ కలిగిస్తాయి. వీటిల్లోని పాలిపోడియం లూకొటనీస్ ఎండకి చర్మం ఎర్రబడటం, కణాల అసగబడు యాంటీ ఆక్సిడెంట్లు ఫ్రీవర్స్‌తో పోరాడటమే కాదు చర్మకణాల ఆరోగ్యాన్ని సంరక్షిస్తాయి. దీంతో వృద్ధాప్యకాయలు దరి చేరవు. క్యాన్సర్ ముప్పు తగ్గుతుంది. మొత్తానికి కావాల్సిన సంరక్షణ ఇస్తాయన్న మాట వాస్తవమే అయినా సన్ లోషన్ పైగా వీటిని కొన్నిరోజులే వాడాలి. దీర్ఘకాలం తీసుకుంటే కొత్త సమస్యలు ఎదురవుతాయి కాబట్టి వైద్యుల అనుమతితో వారు సూచించిన పరిమాణం లో వేసుకు మేలు, వారైతే రోజులో ఎంతోసేపు ఎండలో ఉంటారు చర్మ రాజు పరిస్థితి. ఇతర అనారోగ్య సమస్య ఉండదు. ఉన్నాయా గుర్తించి, జాగ్రత్తగా చేస్తారు.



# పోహా కట్లెట్

**కావలసిన పదార్థాలు :**

అటుకులు (లావు): ఒక కప్పు, ఆలుగడ్డలు: రెండు, పచ్చిమిర్చి తురుము: ఒక టీస్పూన్, ఉల్లిగడ్డ: ఒకటి, కొత్తిమీర, కరివేపాకు తురుము: కొద్దిగా, నిమ్మరసం: రెండు టీస్పూన్లు, బియ్యపు పిండి: ఒక టేబుల్ స్పూన్, కారం, ధనియాల పొడి: ఒక టీస్పూన్ చొప్పున, ఉప్పు: తగినంత, నూనె: సరిపడా.

**తయారీ విధానం:**

అటుకులను బాగా కడిగి అరకప్పు నీళ్లు పోసి పది నిమిషాలు నానబెట్టాలి. ఆలుగడ్డలను ఉడకబెట్టి మెత్తగా మెదిపి పెట్టుకోవాలి. నీటిని పీల్చుకుని ఉబ్బిన అటుకులను కూడా మెత్తగా మెదపాలి. ఒక గిన్నెలో ఆలుగడ్డ, అటుకుల ముద్ద, తరిగిన ఉల్లిగడ్డ, పచ్చిమిర్చి, కొత్తిమీర, కరివేపాకు, నిమ్మరసం, బియ్యపు పిండి, కారం, ధనియాల పొడి, ఉప్పు వేసి బాగా కలపాలి.



అవసరమైతే కొద్దిగా నీళ్లు చల్లుకోవచ్చు. స్టవ్‌మీద పాన్‌పెట్టి గరిటెడు నూనెవేసి వేడి చేయాలి. మిశ్రమాన్ని కొద్దికొద్దిగా తీసుకుని మందంగా అరచేతితో కట్లెట్లలా ఒత్తుకోవాలి. వాటిని వేడి నూనెలో వేసి, సన్నని మంటపై గోధుమరంగులోకి మారేవరకు రెండు వైపులా తిప్పుతూ కాల్చుకుంటే వేడివేడి పోహా కట్లెట్ సిద్ధం.

# భారత్ మహిళల హాకీ జట్టు జైత్రయాత్ర



3-0తో చైనా ఓటమి

**ఢిల్లీ:** సొంతగడ్డపై భారత మహిళ హాకీ జట్టు తమ జైత్రయాత్రను కొనసాగిస్తోంది. ఆసియా ఛాంపియన్స్ ట్రోఫీ టోర్నమెంట్‌లో వరుసగా నాలుగో విజయం నమోదు చేసింది. పారిస్ ఒలింపిక్స్ రజత పతక విజేత చైనా జట్టుతో బీహార్‌లో జరిగిన నాలుగో రౌండ్ లీగ్ మ్యాచ్‌లో భారత్ జట్టు 3-0 గోల్స్ తేడాతో గెలిచింది. భారతకు తరపున సంగీత కుమారి 32వ నిముషంలోను, కెప్టెన్ సలీమా టెటె 37వ నిముషంలోను, దీపిక 60వ నిముషంలో ఒక్కో గోల్ సాధించారు. మ్యాచ్ మొత్తంలో భారత్ జట్టుకు 5 పెనాల్టీ కార్నర్‌లు లభించాయి. ఇందులో చివరిదైన 5 పెనాల్టీ కార్నర్‌ను దీపిక గోల్‌గా మలిచింది. తమకు లభించిన ఏకైక పెనాల్టీ కార్నర్‌ను చైనా జట్టు వృధా చేసుకుంది. ఈ మ్యాచ్‌లో భారతకు జట్టుకు ఆరంభంలో గట్టి పోటీ లభించింది. తొలి రెండు క్వార్టర్లు ముగిసే సరికి ఒక్క గోల్ కూడా నమోదు కాలేదు. మూడో క్వార్టర్లో భారత్ క్రీడాకారిణులు ఒక్కసారిగా విజృంభించి 5 నిముషాల వ్యవధిలో 2 గోల్స్ సాధించారు. చివరి నిముషంలో దీపిక గోల్‌తో భారత్ విజయం సంపూర్ణమైంది. ఇక ఇతర నాలుగో రౌండ్ లీగ్ మ్యాచ్‌ల్లో జపాన్ 2-1తో మలేషియాపైన, కొరియా 4-0తో థాయ్‌లాండ్‌పై గెలిచాయి. కాగా ఆరు జట్ల మధ్య లీగ్ కమ్ నాకౌట్ పద్ధతిలో ఈ టోర్నీని నిర్వహిస్తున్నారు. డిఫెండింగ్ ఛాంపియన్ భారత్ ఆడిన 4 మ్యాచ్‌ల్లోనూ గెలిచి 12 పాయింట్లతో అగ్రస్థానంలో ఉంది. మూడు మ్యాచ్‌ల్లో నెగ్గిన చైనా జట్టు 9 పాయింట్లతో రెండో స్థానంలో ఉంది. ఈ రెండు జట్లు ఇప్పటికే సెమీ ఫైనల్ బెర్తులు ఖరారయ్యాయి.

# తెలంగాణ గ్రాండ్ మాస్టర్ అర్జున్ సంచలనం



**ఢిల్లీ:** భారత్ నంబర్ వన్, తెలంగాణ గ్రాండ్ మాస్టర్ ఎరిగైసి అర్జున్ సంచలనం సృష్టించాడు. ప్రపంచ నంబర్ వన్, నార్వే దిగ్గజం మాగ్నస్ కార్ల్‌సన్‌పై అర్జున్ విజయం సాధించాడు. ఎనిమిదో రౌండ్ గేమ్‌లో అర్జున్ ఎత్తులకు చిత్తయిన కార్ల్‌సన్ 20 ఎత్తుల్లో ఓటమి పాలయ్యాడు. ఓపెన్ విభాగంలో 10 మంది మేటి గ్రాండ్ మాస్టర్ల మధ్య 18 రౌండ్ల పాటు బ్లిట్జ్ టోర్నీ జరుగుతోంది. తొలి రోజు 9 రౌండ్ గేములు జరిగాయి. 9 రౌండ్ గేమ్‌లు ముగిశాక కార్ల్‌సన్ 6.5 పాయింట్లతో అగ్రస్థానంలో ఉండగా, భారత గ్రాండ్ మాస్టర్లు ప్రజ్ఞానంద 6 పాయింట్లతో 2వ స్థానంలోను, అర్జున్ 5.5 పాయింట్లతో 3వ స్థానంలో ఉన్నారు. తొలి రోజు అర్జున్ నొదిర్‌బెక్, నిహాల్ సరీన్, విదిత్, కార్ల్‌సన్‌లపై 4 గేమ్‌ల్లో గెలిచి, విన్సెంట్, దానిల్ దుబోవ్, నారాయణన్‌తో 3 గేమ్‌లను డ్రా చేసుకుని, సో వెస్లీ, ప్రజ్ఞానందతో 2 గేమ్‌ల్లో ఓడిపోయాడు. ఇదే టోర్నీలోని మహిళల బ్లిట్జ్ విభాగంలో తొలి రోజు 9 రౌండ్ గేములు ముగిశాక భారత్ ప్లేయర్లు దివ్య దేశ్‌ముఖ్, వంతిక అగర్వాల్, కోనేరు హంపి 4.5 పాయింట్లతో సంయుక్తంగా నాలుగో స్థానంలో ఉన్నారు. భారత్‌కే చెందిన ద్రోణవల్లి హారిక 4 పాయింట్లతో 7వ స్థానంలోను, వైశాలి 3.5 పాయింట్లతో 9వ స్థానంలో ఉన్నారు.



# భారీ స్కోరైనా.. తప్పని ఇంగ్లండ్ ఓటమి

## వెస్టిండీస్ ఓపెనర్ల ఊచకోత

**ఢిల్లీ:** ఇంగ్లండ్‌తో నాలుగోటీ20లో వెస్టిండీస్ అద్భుత ప్రదర్శనతో ఆకట్టు కుంది. ఇంగ్లీష్ జట్టు విధించిన భారీ లక్ష్యాన్ని విజయవంతంగా ఛేదించింది. 5 వికెట్ల తేడాతో ఇంగ్లండ్‌ను ఓడించిన వెస్టిండీస్ క్లీన్‌స్వీప్ గండం నుండి బయటపడింది. స్వదేశంలో వెస్టిండీస్ బట్లర్ బృందంతో 5 మ్యాచ్‌ల టీ 20 సిరీస్ ఆడుతోంది. ఇందులో భాగంగా తొలి మూడు మ్యాచ్‌లల్లో గెలిచిన ఇంగ్లండ్ ఇప్పటికే సిరీస్‌ను కైవలసం చేసుకుంది. ఈ క్రమంలో ఇరు జట్ల మధ్య సెయింట్ లూయిస్ వేదికగా ఆదివారం తెల్లవారు జామున నాలుగో టీ20 జరిగింది. డారెన్ సామీ జాతీయ క్రికెట్ స్టేడియంలో టాస్ గెలిచిన వెస్టిండీస్ తొలుత బౌలింగ్‌ను ఎంచుకుంది. ఈ క్రమంలో బ్యాటింగ్‌కు దిగిన ఇంగ్లండ్‌కు ఓపెనర్లు ఫీల్ సాల్ట్, విల్ జాక్స్ అదిరిపోయే ఆరంభం అందించారు. సాల్ట్ 35 బంతుల్లోనే 5 ఫోర్లు, 4 సిక్స్‌లతో 55 పరుగులు చేయగా, జాక్స్ 12 బంతుల్లోనే 1 ఫోర్, 2 సిక్సర్లుతో 25 పరుగులు చేశాడు. మిగిలిన బ్యాటర్లలో కెప్టెన్ జోస్ బట్లర్ 23 బంతుల్లో 38 పరుగులతో రాణించగా, జాకోబ్ బెతెల్ మెరుపు ఇన్నింగ్స్‌తో చెలరేగాడు. మొత్తంగా 32 బంతులు ఎదుర్కొన్న బెతెల్ 4 ఫోర్లు, 5 సిక్సర్ల సాయంతో 62 పరుగులతో అజేయంగా నిలిచాడు. ఆఖర్లో సామ్ కర్రాన్ ధనాధన్ ఇన్నింగ్స్ 13 బంతుల్లో 24 పరుగులు చేసి ఆకట్టుకున్నాడు. ఫలితంగా ఇంగ్లండ్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్లు నష్టానికి 218 పరుగులు చేసింది. వెస్టిండీస్ బౌలర్లలో గుడకేశ్ మోటీ 2 వికెట్లు, అల్జారీ జోసెఫ్, రోస్టన్ ఛేజ్ ఒక్కో వికెట్ దక్కించుకున్నారు. ఇక కొండత లక్ష్యంతో బరిలోకి దిగిన వెస్టిండీస్ ఆది నుండి దుమ్ము లేపింది. ఓపెనర్లు ఎవిన్ లూయిస్, షాయి హోప్ సుడిగాలి ఇన్నింగ్సతో పరుగుల విధ్వంసం సృష్టించారు. ఇంగ్లండ్ బౌలింగ్‌ను ఊచకోత కోస్తూ లూయిస్ సిక్సర్ల వర్షం కురిపించగా, హోప్ బౌండరీలతో పరుగులు రాబట్టాడు. లూయిస్ మొతతనంగా 31 బంతుల్లో 4 ఫోర్లు, 7 సిక్సర్లతో 68 పరుగులు చేయగా, హోప్ 24 బంతుల్లో 7 ఫోర్లు 3 సిక్సర్ల సాయంతో 54 పరుగుల స్కోర్ చేశాడు. వీరి మెరుపు అర్థ శతకాలకు తోడు కెప్టెన్ రోవ్‌మన్ పావెల్ 38 పరుగులు, షెర్ఫానే రూథర్‌ఫర్డ్ 29 పరుగలతో నాటౌట్‌గా విలువైన ఇన్నింగ్స్ ఆడారు. ఫలితంగా 19 ఓర్లలోనే వెస్టిండీస్ టార్గెట్‌ను పూరిన తచేసింది. 5 వికెట్ల నష్టానికి 221 పరుగులు చేసి ఇంగ్లండ్‌పై ఘన విజయం సాధించింది.

# ఒక్క సెంచరీ చేయని స్టార్స్

## మూడు ఫార్మాట్లలోనూ వైఫల్యం

## ఈ జాబితాలో విరాట్ కోహ్లీ




**ఢిల్లీ:** దేశాలన్నీ ప్రస్తుతం టీ20, వన్డే సిరీస్‌లతో బిజీబిజీగా ఉన్నాయి. ఈ సంవత్సరం ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) టీ20 వరల్డ్ కప్ సహా పలు కీలక సిరీస్‌లు జరిగాయి. చాలా మంది ఆటగాళ్లు అద్భుత ప్రదర్శనతో ఆకట్టుకున్నారు. కానీ కొందరు స్టార్ ప్లేయర్లు మాత్రం తీవ్ర నిరాశపరిచారు. మూడు ఫార్మాట్‌లలోనూ ఆకట్టుకోలేకపోయారు. గడచిన 10 నెలల్లో ఇప్పటి వరకూ ఒక్క సెంచరీకూడా నమోదుచేయలేకపోయారు. ఈఏడాది ఒక్క సెంచరీ కూడా లేకుండా ఎక్కువ ఇన్నింగ్స్‌లు ఆడిన ఆటగాళ్లుగా నిరాశపరిచారు. అటువంటి వారిలో విరాట్ కోహ్లీ ఒకడు. టీమిండియా స్టార్ ప్లేయర్ విరాట్ కోహ్లీ ఈ ఏడాది దారుణంగా ఆడుతున్నాడు. ఇప్పటి వరకూ 25ఇన్నింగ్స్‌లు ఆడినప్పటకీ ఒక్కటికూడా సెంచరీ చేయలేకపోయాడు. ప్రస్తుత తరం సెంచరీల రారాజుగా భావించే కోహ్లీ ఈఏడాది పదకొండు నెలలుగడుస్తున్నా ఒక్క శతకం కూడా బాదలేదు. ఇది భారత్‌క్రికెట్ వర్గాలనుసైతం కలవరపాటుకు గురిచేసింది. అంతేకాకుండా పలు మ్యాచ్‌ల్లో రెండంకెల స్కోర్లు కూడా చేయలేక వైఫల్యం చెందాడు. అయితే త్వరలోనే ప్రారంభం కానున్న బోర్డర్ గావస్కర్ ట్రోఫీలో కోహ్లీ బరిలోకి దిగనున్నాడు. ఈ సిరీస్‌లోనైనా అతడు సెంచరీ చేస్తాడని భావిస్తున్నాయి. ఇక పాకిస్థాన్ మాజీ కెప్టెన్, స్టార్ బ్యాటర్ ఈ ఏడాది ఇంత వరకూ ఒక్క సెంచరీ కూడా కొట్టలేకపోయాడు. మూడు ఫార్మాట్‌లలో కలిపి ఏకంగా 29 ఇన్నింగ్స్‌లు ఆడాడు. ఈ ఇన్నింగ్స్‌లో అఅతడు సాధించిన అత్యధిక స్కోరు 75 పరుగులు మాత్రమే. మొత్తంగా ఈ సంవత్సరంలో బాబర్ ఇంత వరకూ 888 పరుగులు చేశాడు. ఈ లిస్టులో మరో పాకిస్థాన్ ఆటగాడు సైమ్ ఆయుబ్ ఉన్నాడు. ఈ సంవత్సరంలో ఒక్క మ్యాచ్‌లోనూ 100 పరుగులు కూడా చేయలేదు. మొత్తం 29 ఇన్నింగ్స్‌లలో 634 పరుగులు చేశాడు. ఇతని అత్యధిక స్కోరు 82 పరుగులుగా ఉంది. అలాగే న్యూజిలాండ్ ప్లేయర్ గ్లెన్ ఫిలిప్స్ కూడా ఈఏడాది ఇంతవరకూ ఇంకా సెంచరీచేయలేదు. ఈ యేడాదిలో 27ఇన్నింగ్స్‌ల్లో 701 పరుగులుచేశాడు. అతడి అత్యధిక స్కోరు 78 పరుగులే కావడం విశేషం. ఇక ఆస్ట్రేలియా కీలక ఆటగాడు మిచెల్ మార్ష్ ఈ ఏడాది 27 ఇన్నింగ్స్‌ల్లో బరిలోకి దిగినప్పటికీ అంతంత మాత్రంగానే ప్రదర్శన చేశాడు. ఒక్క మ్యాచ్‌ల్లోనూ మూడంకెల స్కోర్ నమోదుచేయలేదు. మొత్తం689పరుగులు చేయగా, వీటిల్లో అత్యధిక స్కోరు 80పరుగులే ఉన్నాయి. ఈ స్టార్ ఆటగాళ్లు ఎంతో మంచి ప్రదర్శనతో సెంచరీలు కొడతారని ఆశించిన అభిమానులకు చివరకు నిరాశ తప్పలేదు.




# పురుషుల హాకీ జట్టుకు తొలిసారి జాతీయ టైటిల్

**ఢిల్లీ:** సుదీర్ఘ చరిత్ర కలిగిన జాతీయ సీనియర్ పురుషుల హాకీ ఛాంపియన్‌షిప్‌లో కొత్త ఛాంపియన్ అవతరించింది. చెన్నైలో ముగిసిన ఈ ప్రతిష్టాత్మక ఛాంపియన్‌షిప్‌లో ఒడిశా జట్టు తొలిసారి టైటిల్‌ను సొంతం చేసుకుని చరిత్ర సృష్టించింది. ఏకపక్షంగా సాగిన ఫైనల్లో ఒడిశాజట్టు 5-1 గోల్స్ తేడాతో 3సార్లు ఛాంపియన్ అయినహరియాణా జట్టును బోల్తాకొట్టించి జాతీయఛాంపియన్‌గా నిలిచింది. ఒడిశా తరపున శిలానంద్ లాక్రా 48వ నిముషం, 57వ నిముషం, 60 నిముషాల్లో 3 గోల్స్ సాధించగా, రజత్ ఆకాశ్ టేర్కీ 11వ నిముషంలో, ప్రతాప్ లాక్రా 39వ నిముషంలో ఒక్కో గోల్ చేశారు. హరియాణా జట్టుకు జోగీందర్ సింగ్ 55వ నిముషంలో ఏకైక గోల్‌ను అందించాడు. 96 ఏళ్ల చరిత్ర కలిగిన జాతీయ ఛాంపియన్‌షిప్‌లో ఒడిశా జట్టుకిదే తొలి టైటిల్ కావడం విశేషం.. మూడో స్థానం కోసం జరిగిన మ్యాచ్‌లో ఉత్తరప్రదేశ్ జట్టు 2-1తో మణిపూర్ జట్టును ఓడించింది.

# వాణిజ్యం


# ఈక్విటీ పెట్టుబడుల్లో సెలక్షన్ మస్ట్

**ముంబై, నవంబరు 17:** స్టాక్ మార్కెట్లో పెట్టుబడులు పెట్టడం కాస్త రిస్క్‌తో కూడుకున్న వ్యవహారమే. అయితే సరైన అవగాహనతో, పక్కా వ్యూహంతో పెట్టుబడి పెడితే కచ్చితంగా లాభాలు సంపాదించే అవకాశం ఉంటుంది. స్టాక్ మార్కెట్లో స్మాల్‌క్యాప్, మిడ్‌క్యాప్, లార్జ్ క్యాప్ స్టాక్స్ ఉంటాయి. వీటి గురించి కచ్చితమైన అవగాహన ఉండాలి. అప్పుడే వీటిలో పెట్టుబడులు పెట్టి, మీ ఆర్థిక లక్ష్యాన్ని నెరవేర్చుకోగలరు. డైవర్సిఫికేషన్ స్మాల్ క్యాప్, మిడ్ క్యాప్, లార్జ క్యాప్ స్టాక్‌లను కంపెనీల పరిమాణం, మార్కెట్ కేపిటలైజేషన్ ఆధారంగా వర్గీకరిస్తారు. భారీ పెట్టుబడితో, పెద్ద స్థాయిలో వ్యాపారం చేసే కంపెనీ స్టాక్‌లను లార్జ్ క్యాప్ స్టాక్స్ అంటారు. ఇలాంటి కంపెనీలు ఎలాంటి ఒడుదొడుకులు వచ్చినా, తట్టుకొని నిలబడగలుగుతాయి. పెట్టుబడిదారులకు దీర్ఘకాలంలో మంచి రాబడులను అందిస్తాయి. స్మాల్‌క్యాప్ కంపెనీలకు భారీ పెట్టుబడులు ఉండవు. అలాగే వాటి వ్యాపార పరిధి కూడా తక్కువగానే ఉంటుంది. కనుక మార్కెట్ ఒడుదుడుకులను ఇవి తట్టుకోలేవు. కానీ అన్నీ కలిసి వస్తే, ఇవి పెట్టుబడిదారులకు భారీ లాభాలను ఆర్జించిపెట్టగలవు. మిడ్ క్యాప్ కంపెనీల పరిస్థితి కాస్త భిన్నంగా ఉంటుంది. మిడ్ క్యాప్ కంపెనీలకు భారీ పెట్టుబడుల మద్దతు ఉండదు. కానీ చిన్నపాటి మార్కెట్ అస్థిరతలను ఇవి కొంత వరకు తట్టుకోగలవు. అదే సమయంలో ఇవి మంచి గ్రోత్ పొటెన్షియాలిటీని కలిగి ఉంటాయి. కనుక పెట్టుబడిదారులు తమ పోర్ట్‌ఫోలియోను డైవర్సిఫై చేసుకోవాలి. అంటే తమ పోర్ట్‌ఫోలియోలో తగు నిష్పత్తిలో స్మాల్‌క్యాప్, మిడ్ క్యాప్,లార్జ్ క్యాప్ స్టాక్స్‌ను చేర్చుకోవాలి. అప్పుడే రిస్క్‌తగ్గుతుంది. దీర్ఘకాలంలో మంచి రాబడులు రావడానికి అవకాశం ఏర్పడుతుంది. గ్రోత్ ఆపర్చూనిటీస్ స్మాల్‌క్యాప్ కంపెనీలకు వృద్ధి అవకాశాలు చాలా ఎక్కువగా ఉంటాయి. ముఖ్యంగా కొత్తగా ప్రారంభించిన కంపెనీలు, బిజినెస్‌లు, స్టార్టప్‌లకు మంచి గ్రోత్ పొటెన్షియాలిటీ ఉంటుంది. కనుక పెట్టుబడిదారులకు భారీ లాభాలు వచ్చే అవకాశముంది. అయితే వీటికి మార్కెట్ కేపిటలైజేషన్ తక్కువగా ఉంటుంది. కనుక మార్కెట్ ఒడుదుడుకులను ఇవి తట్టుకోలేకపోవచ్చు. ఇది పెట్టుబడిదారులకు కాస్త రిస్క్ అనే చెప్పవచ్చు. లార్జ్ క్యాప్ కంపెనీల వద్ద భారీ స్థాయిలో మూలధనం ఉంటుంది. కనుక మార్కెట్ ఒడుదొడుకులను తట్టుకుని ఇవి నిలబడగలుగుతాయి. కనుక పెట్టుబడిదారులకు నష్ట భయం తక్కువగా ఉంటుంది. పైగా దీర్ఘకాలంలో మంచి రాబడులు సంపాదించే అవకాశముంటుంది. మిడ్ క్యాప్ కంపెనీ పరిస్థితి కాస్త మధ్యస్థంగా ఉంటుంది. దీనిలో రిస్క్, రివార్డ్ రెండూ సమాన స్థాయిలో ఉంటాయి. కనుక మీ పోర్ట్‌ఫోలియోలో ఈ మూడు కేటగిరీల స్టాక్‌లను తగు నిష్పత్తిలో చేర్చుకోవడం మంచిది. ఎకనామిక్ ట్రెండ్స్ మార్కెట్‌ట్రెండ్స్, సెక్టోరల్ పెర్ఫార్మెన్స్ ఆధారంగా స్మాల్, మిడ్, లార్జ్ క్యాప్ ఫండ్స్ ప్రతిస్పందిస్తూ ఉంటాయి.



# అమ్మకాల్లో ఇ-కామర్స్ జోష్

**న్యూఢిల్లీ, నవంబరు 17:** పండుగ సీజన్ దుమ్మురేపింది. బిలియన్ల అమ్మకాలతో ఇ-కామర్స్ రంగం మరింత దూసుకెళ్లింది. భారతదేశంలో దసరానుంచి దీపావళి వరకు పండుగ సీజన్ అమ్మకాలు రికార్డులు బద్దలుకొట్టాయి. టైర్ 2-3 నగరాల ద్వారా నడిచే భారతదేశ ఇ-కామర్స్ రంగం ఈ సంవత్సరం పండుగ సీజన్‌లో సుమారుగా 14 బిలియన్ల (రూ.1.18లక్షల కోట్ల కంటే ఎక్కువ) స్థూల వాణిజ్య విలువ (జిఎంవి) నమోదు చేసింది. గత సంవత్సరం పండుగ కాలంలో పోలిస్తే, ఈ సంవత్సరం ఫెస్టివల్ సీజన్ 12 శాతం వృద్ధిని సూచిస్తుందని ఒక నివేదిక తెలిపింది. నివేదిక ప్రకారం, శీఘ్ర వాణిజ్యం (చిరు విక్రయాలు), ఎలక్ట్రానిక్స్, ఫ్యాషన్, బ్యూటీ, పర్సనల్ కేర్ (బిపిసి), గృహోపకరణాలు, కిరాణాసామాగ్రితో సహా పలువర్గాలలో స్థిరమైన వినియోగదారు ఖర్చులు ఈ వృద్ధికి దోహదపడ్డాయని తెలిపింది. ప్రీమియంఉత్పత్తులు, తక్కువ సగటు అమ్మకపు ధర (ఎఎస్‌పి) వస్తువులతో అధిక కొనుగోళ్లు, ఈ పండుగ సీజన్‌లో (సెప్టెంబర్ 15 నుండి అక్టోబర్ 31 వరకు) డైనమిక్ వినియోగదారుల మార్కెట్‌ను సూచించింది. పెద్ద ఉపకరణాలు, ప్రీమియం ఎలక్ట్రానిక్స్ వంటి అధిక ఎఎస్‌పి ఉత్పత్తులు మెట్రో ప్రాంతాలలో బలమైన డిమాండ్‌ను కలిగి ఉండగా, ఫ్యాషన్, ఎఎస్‌పిలో సరసమైన వస్తువులు ఇతర ప్రాంతాలలో ఫ్రీక్వెన్సీ వృద్ధిని కొనసాగించాయని నివేదిక పేర్కొంది. 'భారత్‌లో 2024 పండుగ సీజన్ (టైర్ 2+ కస్టమర్లు) ఖర్చు సామర్థ్యానికి మాకు భరోసా ఇస్తుంది. ఈ కస్టమర్‌లు ఇకామర్స్‌పై తమ నమ్మకాన్ని మరింత బలోపేతం చేయడంతో పాటు ఆన్‌లైన్‌లో వాలెట్‌లో ఎక్కువవాటాను తీసుకువచ్చారు. దీంతో రాబోయే కొన్నేళ్లలో ఇకామర్స్ వృద్ధిని కొనసాగించడానికి మేము సిద్ధంగా ఉన్నాము' అని పేర్కొంది. చిన్న నగరాలు ఖర్చులలో అత్యధిక వృద్ధి రేటును ప్రదర్శించాయి. 2024లో 13శాతానికి ఎగబాకాయి. తగ్గింపుల లభ్యత-ఆఫర్లు టైర్2+ కస్టమర్‌లు అధిక ఎఎస్‌పి ఉత్పత్తులను కేటగిరీలలో కొనుగోలు చేయడానికి వీలు కల్పించింది. ఇంకా, ప్రీపెయిడ్ లావాదేవీలలో మార్కెట్ పెరుగుదల ఉంది. ఇది చిన్న పట్టణాలలో షాపింగ్ అనుభవాన్ని మెరుగుపరిచింది. కొత్త దుకాణదారుల సముపార్జనల రేటు మందగించినప్పటికీ ప్రతి దుకాణదారుల వ్యయం 56 శాతం పెరిగింది.



# ఇ -బ్యాంకుల్లో మీ డబ్బులు సేఫ్: ఆర్‌బిఐ


**న్యూఢిల్లీ, నవంబరు 17:** దేశంలో చాలా మంది తమ బ్యాంక్ ఖాతాను తెరవటానికి ముందు వందసార్లు ఆలోచిస్తుంటారు. ఇప్పటికీ గ్రామీణ ప్రాంతాల్లో చాలా మంది తమకు సమీపంలోని ఏదైనా గ్రామీణ బ్యాంక్ లేదా పోస్టాఫీసు వద్ద డబ్బును పొదుపు చేసుకునేందుకు అకౌంట్ ఓపెన్ చేస్తుంటారు. ప్రభుత్వ హామీ ఉన్న బ్యాంకులు ఉన్నప్పటికీ దేశంలో ఇప్పటికీ చాలా మంది మన పెద్దవాళ్లు బ్యాంకులను నమ్మటంలో వెనుకడుగువేస్తుంటారు. దానికి కారణం వారి బాల్యంలో నష్టాలతో కనుమరుగైన అనేక బ్యాంకులేనని వారు చెబుతుంటారు. అయితే ఇప్పుడు ప్రతి ఏటా మాదిరిగానే రిజర్వు బ్యాంక్ దేశంలోని బ్యాంకులకు సంబంధించి ఒక జాబితాను ప్రకటించింది. పతనం అవ్వటానికి ఆస్కారం లేని కొన్ని బలమైన బ్యాంకులకు సంబంధించిన జాబితాను ఈ క్రమంలో ఆర్బీఐ వెల్లడించింది. తాజాగా రిజర్వు బ్యాంక్ డొమెస్టిక్ సిస్టమ్యాటికల్లీ ఇంపార్టెంట్ బ్యాంకుల (డిఎస్ఐబి) జాబితాను విడుదల చేసింది. 2023లోమాదిరిగానే జాబితాను సిద్ధం చేసిందని వెల్లడైంది. సిస్టమ్యాటికల్లీ ఇంపార్టెంట్ బ్యాంకులు ఆర్‌బిఐచే గుర్తించబడిన ఆర్థిక సంస్థలు. వీటి పతనం ఆర్థిక సంక్షోభాన్ని ప్రేరేపించటంతో పాటు మొత్తం ఆర్థిక వ్యవస్థ స్థిరత్వానికి ముప్పు కలిగిస్తాయి. అందువల్లనే వీటిని ఆర్బీఐ చేత (డిఎస్ఐబి)గా గుర్తించబడ్డాయి. దీనిని 2014లో ప్రారంభించిన తర్వాత.. 2015-16లో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఐసీఐసీఐ బ్యాంకులు జాబితాలో చోటు దక్కించుకున్నాయి. దీని తర్వాత 2017లో స్టేట్ బ్యాంక్, ఐసీఐసీఐతో పాటుగా హెచ్‌డిఎఫ్‌సీ బ్యాంక్ డిఎస్ఐబి జాబితాలో చోటు దక్కించుకున్నాయి. తాజా డిఎస్ఐబి రూల్స్ ప్రకారం స్టేట్ బ్యాంక్, హెచ్‌డిఎఫ్‌సీ ఫ్రేమ్‌వర్క్ కింద ఏప్రిల్ 2025 నుంచి మరింత కేపిటల్ మెయిన్టైన్ చేయాల్సి ఉంటుంది. ఫ్రేమ్‌వర్క్ ప్రకారం నియమించబడిన బ్యాంకులు వాటి వ్యవస్థాగత ప్రాముఖ్యతను బట్టి తగిన బకెట్లలో ఉంచబడతాయి. అధిక బకెట్‌కు రుణదాత ఇతర ఫైనాన్స్ మెట్రిక్స్



కాకుండా పెద్ద కేపిటల్ బఫర్‌ను నిర్వహించడం అవసరం. ఈ క్రమంలో స్టేట్ బ్యాంక్ కేపిటల్ అవసరాలు గతంలో ఉన్న 60శాతం నుంచి 20బేసిస్ పాయింట్లు పెంచబడి 80 శాతానికి చేర్చబడిందని ఆర్బీఐ పేర్కొంది. అలాగే హెచ్‌డిఎఫ్‌సీ బ్యాంక్ ప్రస్తుతం క్యాపిటల్ అవసరాలను 20శాతం నుంచి 40శాతానికి పెంచుతుందని ఆర్‌బీఐ తెలిపింది. అలాగే ఐసీఐసీఐ బ్యాంక్ 20 శాతం మూలధన అవసరాన్ని నిర్వహించాల్సి ఉంటుందని సెంట్రల్‌బ్యాంక్ తన నివేదికలో తేటతెల్లంచేసింది. దీని ప్రకారంప్రభుత్వ యాజమాన్యంలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాతో పాటు ప్రైవేటు రంగానికి చెందిన ఐసీఐసీఐ, హెచ్‌డిఎఫ్‌సీ బ్యాంకులు ఖాతాలు తెరవటానికి అత్యంత సురక్షితమైనవిగా పేర్కొనబడ్డాయి.

# కాసులు కురిపిస్తున్న స్టాక్ మార్కెట్లు

**ముంబై, నవంబరు 17:** ప్రస్తుతం స్టాక్‌మార్కెట్‌పైనా శ్రద్ధ చూపుతున్నారు. అయితే ఇటీవల విడుదలైన ఒక నివేదిక ప్రకారం భారతీయ కుటుంబాలు గత పదేళ్లలో స్టాక్ మార్కెట్ ద్వారా ఒక లక్ష కోట్ల డాలర్లు సంపాదించాయి. దేశంలో స్టాక్ మార్కెట్‌కు పెరుగుతున్న ఆదరణకు ఈలెక్కలు ప్రమాణికంగా నిలుస్తున్నాయి. గతంతో పోల్చితే ఇప్పుడు స్టాక్ మార్కెట్‌కు ఆదరణ పెరిగినందున పెట్టుబడులు, రాబడి కూడా పెరిగే అవకాశంఉంది. గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకింగ్ సంస్థ అయిన మోర్గాన్ స్టాన్లీ ఈ నివేదికను వెల్లడించింది. దీని ప్రకారం, భారతీయులు స్టాక్ మార్కెట్ నుంచి లాభాలు ఆర్జిస్తున్నారు. అయితే ఈక్విటీలలో మాత్రం ఇప్పటికీ తక్కువగానే పెట్టుబడి పెడుతున్నారు. ఇది వారి ఆదాయంలో మూడుశాతం మాత్రమే ఉంది. రాబోయే యేడాదిలో ఈ సంఖ్య రెండింతలకు చేరుకుంటుంది. దేశంలో గత పదేళ్లలో జాబితా చేయబడిన అన్ని కంపెనీల మార్కెట్ కేపిటలైజేషన్ మార్చి 2014 నాటికి 1.2 లక్షల కోట్ల డాలర్ల నుంచి 5.4 లక్షల కోట్ల డాలర్లకు చేరుకున్నాయి. ఇది ప్రపంచంలో ఐదో అతిపెద్ద మార్కెట్‌గా మారింది. గ్లోబల్ కేపిటలైజేషన్‌లో దేశం వాటా 2013లో కేవలం 1.6శాతం మాత్రమే ఉండేది. ఇప్పుడు 2024నాటికి 4.3శాతానికి చేరుకుంది. గత దశాబ్దంగా బంగారం 22 శాతం పెరిగిన ఎక్కువ సంపదను తీసుకు వచ్చింది. బంగారం, ఈక్విటీలలో పెట్టుబడులు ప్రస్తుతం ఆశాజనకంగానే ఉన్నాయి. పెట్టుబడిదారులకు రాబడిని అందిస్తున్నాయి.



# ఉత్పాదకత పెంపులో ఎఐ బూస్ట్

**న్యూఢిల్లీ, నవంబరు 17:** ప్రపంచవ్యాప్తంగా భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలకు తోడు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఎఐ) ప్రభావంతో 2025లో టెక్నాలజీ అమలు, వ్యూహాత్మక భాగస్వామ్యాలకు ప్రాధాన్యత పెరుగుతుందని నాస్కామ్ చైర్‌పర్సన్ సింధు గంగాధరన్ అభిప్రాయపడ్డారు. ఎఐతో పెద్ద ఎత్తున కోతలు ఉంటాయన్న అంశంపై ఆదేశిస్తూ.. నైపుణ్యాల పెంపు, ఉత్పాదకత పెంపొందించడంలో ఏఐని సహాయకారిగా చూడాలన్నారు. దీన్ని అసాధారణ సాంకేతికతగా అభివర్ణించారు. దీనివల్ల ఉద్యోగాల నష్టం తగ్గేనంటూ.. ఉత్పాదకతను కోరుకుంటున్నానని, ఎన్నో ప్రయోజనాలను అందిస్తుందని తెలియజేస్తోంది. మారుతున్న అవసరాలకు అనుగుణంగా కొనసాగాలంటే వ్యాపార సంస్థలు అత్యాధునిక టెక్నాలజీని అందిపుచ్చుకోవాలని ఆమె చెప్పారు. ఈ సంస్థ పరిమాణంతో సంబంధం ఉంది. సాంకేతికపరంగా వస్తున్న మార్పుల నేపథ్యంలో బలమైన భాగస్వామ్యాలతోనే పెద్ద సవాళ్లను అధిగమించి, రాణించగలమన్నారు. లాంగ్వేజ్ నమూనాలను అర్థం చేసుకుని, వాటిని ఏ విధంగా వినియోగించుకోగలమో చూడాలని సూచించారు. భారత్‌లో ఏఐ మిషన్ నైపుణ్యాల పెంపునకు ప్రాధాన్యత అవ్వాలన్నారు. ఎస్‌ఏపీ ల్యాబ్స్ ఇండియా చీఫ్‌గానూ పనిచేస్తున్న గంగాధరన్ విటా 2,500-3,000 మేర ఉద్యోగులను పెంచుకుంటున్నట్లు చెప్పారు. బెంగళూరు, గురుగ్రామ్, పుణె, ముంబై, హైదరాబాద్‌లో ఎస్‌ఏపీకి కేంద్రాలున్నాయి. ఇక్కడ అత్యుత్తమ నైపుణ్యాలను గుర్తించడం వారికి కీలకమన్నారు. ఎస్పీకి భారత్ అత్యంత వేగవంతమైన వృద్ధి కేంద్రంగా ఉందని సంస్థ సీఈవో క్రిస్టియన్ క్లీన్ తెలిపారు. భవిష్యత్‌లో అతిపెద్ద కేంద్రాల్లో ఒకటిగా అవతరిస్తుంది. ప్రస్తుతం ఎస్పీకి టాప్10 దేశాల్లో ఒకటిగా ఉంటున్నట్లు చెప్పారు.



Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.